WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

సోమవారం, జూన్ 2, 2025 | సంపుటి - 21 | సంచిక 256 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పోలీసు సేవా పతకాలు ప్రకటించిన

## తెలంగాణ ప్రభుత్వం

- ఈ ఏడాది 625 మందికి మెడల్స్




**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సేవా పతకాల ను ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ

TV3 CHANNEL

## పెరిగిన కొవిడ్ కేసులు

- దేశంలో వారంలోనే 1200 శాతం
- జనాలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి, మాస్కులు ధరించాలి: వైద్యులు

2



# కొండెక్కిన కోడి

డిమాండ్ ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో ఈ ధరలు మరింతగా పెరిగాయని సమాచారం. దీంతో సండే చికెన్ తెద్దామని మార్కెట్‌కు వెళ్లిన వినియోగదారులు షాకవుతున్నారు. కోవిడ్–19 కేసులు మళ్లీ పెరుగుతుండటంతో, ప్రోటీన్ అవసరాల కోసం చికెన్, గుడ్లకు డిమాండ్ గణనీయంగా పెరిగినట్టు తెలుస్తోంది. శరీర రోగనిరోధక శక్తిని మెరుగుపర్చుకునే ప్రయత్నంలో ప్రజలు చికెన్‌ను మరింతగా ప్రాధాన్యంగా తీసుకుంటున్నారు. ఈ డిమాండ్‌ను అడ్డుగా పెట్టుకుని కొంతమంది వ్యాపారులు ధరలను పెంచుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. బ్రాయిలర్ కోళ్ల పెంపకానికి అయ్యే ఖర్చులు, దాణా వ్యయాలు, రవాణా ఖర్చులు కూడా ఈ ధరల పెరుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆదివారం రోజున, పలు చికెన్ షాపుల ముందు భారీ క్యూలు కనిపించాయి. కాగా రేట్లు పెరగడంతో ఆదివారం మెనూలో చికెన్‌ను భాగం చేసుకునే మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ధరల నియంత్రణ చర్యలు తీసుకోవాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. అయినా, కొందరు ధరలపై దృష్టి పెట్టకుండా, అవసరాన్ని బట్టి కొనుగోలు చేస్తూనే ఉన్నారు.

### 2026లో వచ్చేది
# బీజేపీ ప్రభుత్వమే

**కోల్‌కతా, (నినాదం):** ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ సవరణ చట్టాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం ద్వారా ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులను అగౌరవపరుస్తున్నారని తప్పుపట్టారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మహిళలంతా ముఖ్యమంత్రికి, టీఎంసీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని మమతాబెనర్జీ ఇటీవల ఆరోపించారు. కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో బీజేపీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి అమిత్‌షా ఆదివారం నాడు మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలని అన్నారు. బంగ్లాదేశీయుల కోసం దేశ సరిహద్దులను మమతా బెనర్జీ తెరిచిపెట్టారని ఆరోపించారు. చొరబాటుదారులను రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారని, వారిని అడ్డుకోవడం ఆమె వల్ల కాదని, ఒక్క బీజేపీ ప్రభుత్వం మాత్రమే ఆపని చేయగలదని చెప్పారు. సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ ఆపరేషన్, కంచె కోసం భూములు కేటాయించమని అడిగినా ఆమె కేటాయించలేదని మండిపడ్డారు. అందువల్లే చొరబాట్లు కొనసాగుతున్నాయని ఆరోపించారు. 'అధికారం కోసం, ఓటు బ్యాంకు పెంచుకునేందుకు ఇవన్నీ చేస్తున్నారు. మీ తర్వాత మీ మేనల్లుడు సీఎం కావచ్చు. కానీ ఇదెంతమాత్రం కొనసాగనీయరాదు' అని అమిత్‌షా అన్నారు. బెంగాల్‌లో ఏళ్ల తరబడి కమ్యూనిస్ట్ పాలన నడిచిందని, ఆ తర్వాత 'మా, మాటీ, మానుష్' నినాదంతో మమతాబెనర్జీ అధికారంలోకి వచ్చారన్నారు. అయితే ఆమె నాయకత్వంలో బంగ్లా చొరబాట్లు, మహిళలపై నేరాలు, నేరపూరిత ఘటనలు, బాంబు పేలుళ్ల ఘటనలు పెరిగాయని అమిత్‌షా ఆరోపించారు. మమతా బెనర్జీ పగ్గాలు చేపట్టాక వందలాది మంది బీజేపీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, దీదీని సాగనంపే సమయం వచ్చిందని అన్నారు. పశ్చిమ బెంగాల్ 2026 ఎన్నికల్లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## అవినీతి ఆస్తి పంపకం కోసమే గొడవలు

**హైదరాబాద్, (నినాదం):** గులాబీ పార్టీలో ముసలంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. 2014–2023 మధ్య కేసీఆర్నే తృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ అవినీతికి పాల్పడిందని, కాళేశ్వరం ప్రాజెక్ట్ లో రూ. లక్ష కోట్ల అవినీతి చేశారని పేర్కొన్నారు. ఈ అవినీతి సొమ్మును పంచుకోవడంలోనే ఇప్పుడు కేసీఆర్ కుటుంబంలో కేటీఆర్, కవిత, హరీష్ రావు మధ్య గొడవలు జరుగుతున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇది పార్టీలోని అంతర్గత సంక్షోభానికి నిదర్శనమని ఆరోపించారు. కవిత రాసిన లేఖతో బీఆర్ఎస్‌లో సంక్షోభంపై వస్తున్న వార్తలపై ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ విజన్ ఉన్న నాయకుడు అని తెలిపిన కిషన్ రెడ్డి.. ఆయన వల్లే దేశంలో అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు.

### పార్టీ బలోపేతంపై
# కాంగ్రెస్ ఫోకస్

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పార్టీని సెట్‌రైట్‌చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఆమె వరుసగా సమావేశాలు నిర్వహించడంతో పాటు మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరితో ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు. ఈనేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో వరంగల్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఆయా పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జిలతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా మీనాక్షి నటరాజన్ మంత్రి కొండా సురేఖతో పర్సనల్‌గా వన్‌టు వన్‌సమావేశాన్ని నిర్వహించారు. గడిచిన కొద్దిరోజులుగా వరంగల్‌జిల్లాలో ఆ వరంగల్‌పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలకు జిల్లాలో ని మంత్రుల మధ్య కొంత సమన్వయం లేదని ఫిర్యాదుల పర్వం కొనసాగుతున్నది. కొండా సురేఖ వ్యవహారశైలిపై కొంతమంది ఎమ్మెల్యేలుగా నేరుగా పీసీసీకి, అధిష్టానాకి ఫిర్యాదులు చేశారు. ఈనేపథ్యంలో అందినటువంటి ఫిర్యాదులు అన్నింటిపై కూడా కొండా సురేఖతో మీనాక్షి మా ట్లాడినట్లు తెలిసింది. ముఖ్యంగా మంత్రి కొండా సురేఖ వ్యవహార శైలిపై.. ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ఆరా తీసినట్లు సమాచారం. అంతర్గత అంశాలు, పార్టీ నిర్మాణంపై దిశ నిర్దేశం.. ఇదిలా ఉంటే.. ఇక అంతర్గత అంశాలు, పార్టీ నిర్మాణం వెనుకపడ్డటువంటి నియోజకవర్గాలకు సంబంధించిన అంశాలన్నింటి పై కూడా ఇంచార్జి దిశ నిర్దేశం చేస్తున్నారు. ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అయిన నేపథ్యంలో ఇప్పటి వరకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ మధ్య సమన్వయం లేమి దానిపై కూడా ఆ నాయకులతో అభిప్రాయాలు సేకరిస్తున్నారు. అలాగే మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు తో సమావేశమయ్యారు. ఈ భేటీల సందర్భంగా అనేక అంశాలతోపాటు పార్టీకి సంబంధించినటువంటి అంతర్గత అంశా లపై కూడా ఆరా తీస్తున్న పరిస్థితి. మొదటి రోజు జరిగినటువంటి సమావేశంలో ఒకరిద్దరు మంత్రులు ఆ శాఖల్లో పనితీరుకు సంబంధించిన ఇంచార్జి ఆరా తీశారు. ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు కూడా నేతలతో మీనాక్షి భేటీ అయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి ఎమ్మెల్యేలు, నేతలు అపాయింట్‌తీసుకున్న క్రమంలో మీనాక్షి అందరితో సమావేశం అవుతున్నారు. ఎమ్మెల్సీలు విజయశాంతి, అద్దంకి దయాకర్, కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డిలతో మీనాక్షి ప్రత్యేకంగా మాట్లాడారు.

# తెలంగాణ ఆతిథ్యానికి రుణపడి ఉంటా

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో ఆతిథ్యానికి రుణపడి ఉంటానని మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ పేర్కొన్నారు. హైదరాబాద్ వేదికగా జరిగిన మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని హైదరాబాద్ హైటెక్స్ వేదికగా శనివారం జరిగిన పోటీల్లో థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 72వ మిస్ వరల్డ్ గెలిచిన ఈ థాయ్ సుందరి మాట్లాడుతూ.. తెలంగాణలో సోషల్ సర్వీస్ చేయనున్నట్లు పేర్కొంది. మిస్ వరల్డ్ కిరీటం అందుకునే సమయంలో భావోద్వేగానికి గురయ్యానని.. అదే సమయంలో షాక్‌కు గురయ్యానని చెప్పింది. పోటీల్లో తాను మాత్రమే విజేతను కానని.. పోటీదారులంతా తన దృష్టిలో విజేతలేనని చెప్పింది. ఇక్కడ మొదలైన తన ప్రయాణం చాలా అద్భుతమని.. ఈ జర్నీలో చాలా విషయాలు నేర్చుకున్నానని చెప్పింది. తెలంగాణ ప్రజలు గౌరవ ఆతిథ్యం ఇచ్చారని.. వారిని మరిచిపోలేనని చెప్పింది. తెలంగాణ టూరిజాన్ని ప్రమోటం చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పింది. మిస్ వరల్డ్ కావాలన్న తన కల నెరవేరిందని చెప్పింది. హైదరాబాద్ అంటే తనకు ఇష్టమని, తెలంగాణ ఆతిథ్యం బాగుందని చెప్పింది. చౌమహల్లా ప్యాలెస్, పిల్లలమర్రి చాలా బాగున్నాయని.. ఓపల్ ఫర్ హర్ ప్రాజెక్టు కోసం మరింత కృషి చేస్తానని చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా భారీయ చిత్రాలు, నటీనటుల గురించి సైతం థాయ్ సుందరి మాట్లాడింది.

భారత్ నుంచి మిస్ వరల్డ్‌గా విజయాన్ని అందుకున్న వారిలో ఎవరంటే ఇష్టం అని మీడియా ప్రశ్నించగా.. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టమేనని చెప్పింది. తనకు ఇష్టమైన మానుషి చిల్లర్‌ను ఫైనల్‌లో కలిశానని.. అలాగే, తనకు ప్రియాంక చోప్రా సైతం ఇష్టమేనని చెప్పింది. ఆమె నుంచే తాను స్ఫూర్తి పొందానని.. తనకు వీలున్న సమయంలో సినిమాలు చూస్తానని తెలిపింది. పలు బాలీవుడ్ సినిమాలు చూస్తానని.. తనకు అలియాభట్ తెలుసునని చెప్పింది. అలియా నటించిన గంగూబాయి కథియావాడి నాకెంతో నచ్చిందని.. అది మూవీ ప్రేక్షకులను ఆలోచింపచేసేలా ఉందని చెప్పింది. అయితే, బాహుబలి మూవీ గురించి విన్నానని.. ఆ మూవీ చూడలేదని పేర్కొంది. పోటీలు పూర్తయ్యాక ఆ మూవీని చూడాలని నాకు నేనే ఒట్టు వేసుకున్నానని.. మళ్లీ ఇక్కడికి వచ్చే నాటికి తప్పకుండా ఆ మూవీపై రివ్యూ ఇస్తానని చెప్పింది. అవకాశం వస్తే బాలీవుడ్ సినిమాలో నటిస్తానని.. అదే నాకు ఓ మంచి అవకాశం అవుతుందని చెప్పుకొచ్చింది. మిస్ వరల్డ్ కిరీటం గెలువడం తన జీవితంలో అద్భుతమైన రోజని.. వ్యక్తిగతంగానే కాకుండా థాయ్‌లాండ్ ప్రజలకు మైలురాయిగా అభివర్ణించింది. ఈ విషయంలో తాను గర్వపడుతున్నానని.. మిస్ వరల్డ్ వేదికపై తమ దేశానికి గుర్తింపు లభించిందని పేర్కొంది.

# నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా స్లాట్ బుకింగ్ సేవలు

**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తోపాటు కృత్రిమ మేధ (ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులు వైన సమర్ధవంతమైన సేవలను అందించబోతు న్నామ ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబం ధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటిం చారు.రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మ కంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలుచేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగి లిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తు న్నట్లు తెలిపారు. ఆదివారం నాడు స్టాంప్స్ & రిజిస్ట్రే షన్ అధికారులతో మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శ కంగా అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానం వల్ల తాము అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. మొదటి దశలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు , రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మే 12 నుంచి ఇప్పటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయని, స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, మనోభీష్టం మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని అమలుచేస్తుందన్నారు. అంతిమంగా ప్రజలకు సంతృప్తికర సేవలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ –ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ – మేధ 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని మంత్రి వెల్లడించారు. ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయని అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుందన్నారు. గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ ఎఐ చాట్‌బాట్ – మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చన్నారు. అక్రమాలకు చెక్ పెట్టేలా లే అవుట్‌లలో డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటు బిల్డర్ లేదా డవలపర్ దగ్గర వివరాలు ఉండేలా డవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను త్వరలో తీసుకువస్తామని లిపారు. ఈ మ్యాడుల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయి. స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో పని భారం అధికంగా ఉన్న పఠాన్ చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వన పర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయంత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చునని

ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు బుక్ అవుతా యన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రే షన్లకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్లాట్ బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్–ఈ సంతకం పవేశపెడ◌ుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలు చేస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు.

### తెలంగాణ నీటి హక్కులను
# కాలరాస్తున్న చంద్రబాబు

ముషీరాబాద్: తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీనియర్ జర్నలిస్ట్ పరాంకుశం వేణుగోపాల స్వామి అన్నారు. తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం – వర్తమాన పరిస్థితులు అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎర్రోజు శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ నీటి హక్కులను కాలరాసే విధంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నారు. ఏపీకి హక్కు లేకున్నా బనకచర్ల ప్రాజెక్టు పేరుతో గోదావరి జలాలను దోపిడి చేసే కుట్ర చేస్తున్నారు. తెలంగాణకు న్యాయంగా రావాల్సిన నీటిని వినియోగించుకోవానికి ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వహిస్తూ ప్రాజెక్టులను పడావు పెడుతున్నదని, కాళేశ్వరం ప్రాజెక్టు కింద 140 టీఎంసీలను వినియోగించుకునే ప్రాజెక్టుల్లో నీళ్లు నింపడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద రైతాంగానికి తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఏపీ జల దోపిడీని అడ్డుకోవాలని, మన సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాల కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టును వినియోగంలోకి తేవాలని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ పరాంకుశం వేణుగోపాల స్వామి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రయోజనాలకు భంగం వాటిల్లే ప్రభుత్వ చర్యలు ఏ రూపంలో ఉన్నా అడ్డుకోవాలన్నారు. నీటిపారుదల రంగంలో ఏపీ కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ప్రాంతేతరుల పేర్లు పెట్టడంపై వికాస సమితి ఇప్పటికే నిరసన తెలిపింది అని గుర్తు చేశారు. మాజీ వీసీ ప్రొఫెసర్ సీతారామారావు మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వంపై అన్ని వర్గాల్లో అసంతృప్తి ఉన్నది. వ్యవసాయం, పరిశ్రమలు ఇలా ప్రతి రంగం లో సమస్యలు మొదలయ్యాయని ఆరోపించారు. ఏ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో ఇప్పుడు దానికి భిన్నంగా పరిపాలన సాగుతున్నది. ప్రభుత్వం తెలంగాణ చిహ్నాలు మార్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం కన్వీనర్ పులి రాజు, కన్వీనర్ మియాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుపై ఉక్కుపాదం..
### తెలుగు స్క్రైబ్ గౌతమ్ అర్ధరాత్రి అరెస్ట్

హైదరాబాద్: రాష్ట్రంలో అక్రమ అరెస్టులు కొనసాగుతున్నాయి. ప్రశ్నించే గొంతులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. అక్రమ కేసులు పెడుతూ నిర్బంధిస్తున్నది. తాజాగా ప్రముఖ సామాజిక మాధ్యమం తెలుగు స్క్రైబ్ రిపోర్టర్ గౌతమ్‌ను పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేశారు. ప్రభుత్వ అక్రమాలను ప్రతినిత్యం ప్రశ్నిస్తున్నందునే తెలుగు స్క్రైబ్‌ను టార్గెట్ చేసి గౌతమ్‌ను దౌర్జన్యంగా అరెస్టు చేశారని ఆయన కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి వేళ అరెస్టు చేయాల్సినంత తప్పు ఆయనేమీ చేయలేదనీ, తమకు వ్యతిరేకంగా వార్తలు రాసేవారిని భయపెట్టడానికే సీఎం రేవంత్ రెడ్డి పోలీసులను వాడుకుంటున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ సి.కళ్యాణ్ రావు ఆరోపించారు. గౌతమ్ విడుదలకు న్యాయపరంగా తమ ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు.

### డల్లాస్‌లో కేటీఆర్‌కు
## సిరిసిల్ల వాసులు ఘన స్వాగతం

సిరిసిల్ల : అమెరికాలోని డల్లాస్‌లో జూన్ 2న (సోమవారం) జరగనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారు. ఈ మేరకు ఆదివారం డల్లాస్‌లో సిరిసిల్ల వాసులు "సిరిసిల్ల టు సిలికాన్" పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీతో కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. దాదాపు 100 మందికి పైగా సిరిసిల్లకు చెందిన ఎన్నారైలు పాల్గొని సందడి చేశారు. తమ అభిమాన నాయకుడు కేటీఆర్ చిత్రపటాలతో ఏర్పాటుచేసిన కటౌట్లతో భారీ స్వాగతం పలికారు. ఇక్కడ అఖిల్ పటేల్ కల్లూరి, ఉమ్మారెడ్డి ఫణీందర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సంతోష్ రావు, పుట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# మావోయిస్టులు చర్చలు అంటుంటే కేంద్రం చంపి తీరుతా అంటోంది

ముఖ్యంగా గత కొంతకాలంగా పాలకులు అనుసరిస్తున్న విధానాలతో దేశం ఒక విచిత్రమైన సంక్షోభం లోకి పడిపోతోంది అన్నారు విరసం నాయకులు పాణి. ఈ పరిస్థితి లో ప్రజలు ప్రజా సంఘాలు హక్కుల సంఘాలు శాంతి చర్చలు జరగాలని కోరుతుంటే ప్రభుత్వం అణచివేతనే నమ్ముకుంటున్నది అన్నారు. అదేమిటిఅని ప్రశ్నిస్తున్న వారిని నిర్మూలిస్తా అంటున్న కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలిని ప్రతిఒక్కరు ఖండించాలని సభలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. ఒకవైపు విప్లవ పార్టీ చర్చలకు సిద్ధమని కాల్పులు విరమణ పాటిస్తామని ప్రకటించినా ప్రభుత్వం మాత్రం తుపాకీతోనే పరిష్కరిస్తామని అనడం అమానవీయం అన్నారు. ఇది మావోయిస్టుల సమస్య కాదు ఆదివాసీలది. ప్రజలది . ప్రజల కోసం ఆదివాసుల క్షేమం కోసం శాంతి చర్చలు జరగాలని సమాజం కోరుతున్నది. సమాజ భవిష్యత్తు కోసం శాంతి చర్చలు జరగాలి శాంతి నెలకొనాలి అని ఎవరు ఎన్ని చెప్పినా కేంద్రం వినేస్థితి లో లేదూ అన్నారు పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక నాయకుడు ఎన్ రవి అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న హింస కొనసాగరాదని సమాజం ఖచ్చితం దీన్ని వ్యతిరేకించాలి అని ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి తెలిపారు. అటవీ ప్రాంతాల్లో సంపద కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం ఆదివాసులకు అండగా నిలబడుతున్న కేవలం ఆదివాసులకే కాదు సమస్యల్లో ఉన్న ప్రతి ఒక్కరి తరపున పోరాడుతున్న మావోయిస్టులను నిర్మూలించడం తన లక్ష్యం గా కేంద్రం ప్రకటించడం రాజ్యాంగ స్ఫూర్తి ని కాలరాయడమే అన్నారు వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్. పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక నాయకుడు ఎన్. రవి మాట్లాడుతూ. .. గుండె కోట్ బూటకపు ఎన్ కౌంటర్ లో మృతుల శవాలను బంధువులకు అప్పగించడానికి అంగీకరించకపోవడమే కాదు కర్మ కాండ జరుపుకోడానికి కూడా ఆంక్షలు పెట్టడం ఎంత దుర్మార్గమో అర్థం చేసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. భారత్ బచావో కన్వీనర్ ఎమ్ ఎఫ్ గోపినాథ్ మాట్లాడుతూ ఈ ప్రపంచం తిరుగుబాటుదారులకు రుణపడి ఉంది ఆ అన్నారు. బ్రెజిల్ మూలవాసులను ఊచకోత కోసినందుకు బ్రెజిల్ప్రభుత్వంఈమధ్యనేవారికిక్షమాపణచెప్పుకుంది. మనదేశంలోఅలాంటివిఊహించేఅవకాశంలేదుఅన్నారు. అయితేగతంలోకేంద్రప్రభుత్వం అనేక సందర్భాల్లో జాతిపోరాటాలు చేస్తున్న విప్లవకారులతో చర్చలు జరిపిన చరిత్ర ఉన్నది అన్నారు. మావోయిస్టుపార్టీ తో చర్చలు జరుపడానికి మాత్రం కేంద్ర ప భుత్వం సిద్ధంగా లేదు ...కారణం చాలా స్పష్టంగా అందరికీ తెల్సు . కార్పొరేట్లు విప్లవకారుల్ని చంపేయాలి అనే కండిషన్ పెట్టడంతో ప్రభుత్వం దాన్ని అమలుచెయడానికి ఈ హత్యకాండజరిపుతోందని విమర్శించారు. ఇదే విషయం రాహుల్ గాంధీ మాట్లాడితే నాకు అర్థం అవుతోంది మీరు చెప్పేది మోడీ షా లకు అర్థం కాదు చేసుకోరు ఎలా అని ప్రశ్నించారు అని డాక్టర్ గోపినాథ్ వివరించారు. మధ్య భారతం లో ఆదివాసీలపై కేంద్రం చేస్తున్న యుద్ధం కేవలం ఖనిజ సంపద కోసమే అని చెపూ హత్యల ద్వారా కోరిక తీర్చుకోవాలి అనే కేంద్ర ప్రభుత్వ పాచిక పారదు అన్నారు. ఘంటా చక్రపాణి :ప్రభుత్వం మావోయిస్టుల మధ్య శాంతి చర్చలు జరగాలి అని పౌరసమాజం నుంచీ ఓ ఆకాంక్ష బలంగా వ్యక్తం అవుతోందని ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి తెలిపారు. ఎప్పుడైనా చర్చలు ఇద్దరు సమ ఉజ్జీల మధ్య జరిగితే అర్థవంతం గా ఉంటాయని చక్రపాణి అభిప్రాయపడ్డారు. గతంలో ఇనిషియేటివ్ కమిటీ చేసిన ప్రయత్నం ఫలప్రదం కావడానికి కారణం ప్రజల్లో ఉన్న ఉద్యమ సానుభూతి బలమే అన్నారు. ఆ పరిస్థితి ఇప్పుడు లేదని పాలక పార్టీలు అనుకోవడం వల్లే చర్చల బదులు కాల్పులు సాగిస్తోంది అంటూ శాంతి కోసం అన్ని శక్తులు కలసి నడవాల్సిన అవసరం ఉన్నది అని గుర్తు చేశారు. ఎన్. వేణుగోపాల్: 2004 చర్చలపై ఎవరి ఆలోచలు వారు చెప్తున్నారు కానీ ఫలితం మాత్రం ప్రజలు అనుభవించారు అని వీక్షణం సంపాదకులు ఎన్ వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు. చర్చల కారణంగా ఆరున్నర నెలల పాటు ఎదురు కాల్పుల పేరుతో విప్లవ కారుల హత్యలు జరగలేదన్నారు. అయితే ఆ తర్వాత ప్రభుత్వం తన నిజ స్వరూపం చాటుకుంది అని మర్చిపోరాదు అని హెచ్చరించారు. ఇప్పుడు అడవుల ఆక్రమణ కోసం ఆదివాసిలపై ప్రభుత్వం యుద్ధం ప్రకటించిన సందర్భంగా ఆదివాసుల హననం ఆపడం కోసం చర్చలు అవసరం అని మావోయిస్టులే ప్రతిపాదన ముందుకు తెచ్చిన విషయం గుర్తుంచుకోవాలి అన్నారు. అందుకే సమాజం లో అన్ని శక్తుల నుంచీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉన్నది అని వివరించారు. హతియా ఢిల్లీ యూనివర్సిటి :తెలంగాణ కేంద్రంగా శాంతి చర్చల ప్రతిపాదన రాగానే తెలంగాణ ప్రభుత్వం స్పందించింది కానీ చత్తిస్ ఘడ్ ప్రభుత్వం తో పాటు కేంద్ర ప్రభుత్వం జతకలసి చర్చల ప్రతిపాదన కొట్టిపారేసిన ఒక వైపు నుంచీ శాంతి చర్చల ప్రతిపాదన వచ్చినప్పుడు అవతలి వారు మన్నించడం ప్రజాస్వామ్యం అని కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామికం గా వ్యవహారిస్తోంది అని తీవ్రంగా విమర్శించారు. విరసం పాణి :మే 2 మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రకటన ప్రతి పాదన వచ్చినప్పుడు దేశంలో పెద్ద సంచలనం కలిగింది అన్నారు విరసం నాయకులు పాణి. కాల్పుల విరమణ శాంతి చర్చలు ప్రజల ఆకాంక్షల ప్రతిఫలనమన్నారు. శాంతి అంటే స్మశానశాంతి కాదని కేంద్రం గుర్తించాలి అన్నారు. శాంతి చర్చలు కాల్పుల విరమణ ప్రతిపాదనలు ఆమోదించడం లో వర్గ ప్రయోజనాలు ఇమిడి ఉంటాయని అందుకే కేంద్ర ప్రభుత్వం చర్చలు ..హత్యకాండ కొనసాగిస్తోంది అన్నారు పాణి.

## పోలీసు సేవా పతకాలు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

చేశారు. మొత్తం పోలీస్ శాఖలో వివిధ విభాగాల్లో పనిచేసిన మొత్తం 625 మందికి పథకాలు లభించాయి. అందులో గ్రేహౌండ్స్‌కు చెందిన 9 మందికి శౌర్య పతకం దక్కింది. 16 మంది మహోన్నత సేవా పతకం, 92 మంది ఉత్తమ సేవా పతకానికి అర్హులయ్యారు. అలాగే 47 మందికి కఠిన సేవా పతకం, 461 మంది సేవా పతకానికి ఎంపిక అయ్యారు. అదేవిధంగా అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా, నలుగురికి ఉన్నత సేవా, 17 మందికి సేవా పతకాలు లభించాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో ఒకరికి ఉత్తమ సేవా, ఐదుగురికి సేవా పతకాలు వరించాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఒకరికి మహోన్నత సేవా, ముగ్గురికి ఉత్తమ సేవా, 15 మందికి సేవా పతకాలను వచ్చాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ శాఖలో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా, 14 మందికి సేవా పతకాలు లభించాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ప్రతి ఏడాది అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులకు సేవా పతకాలు ప్రధానం చేస్తున్న విషయం తెలిసిందే.

### నిత్యవసర వస్తువుల పంపిణీ
# ప్రారంభించిన మంత్రి

ఈ 15 రోజుల్లో అవకాశం ఉన్న సమయాల్లో రేషన్ తీసుకునే వెసులుబాటును ప్రజలకు కల్పించామని తెలిపారు. అలాగే 65 యేళ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు వారి వారి ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. అర్హులైన వారికి ప్రభుత్వం బియ్యాన్ని పూర్తిగా ఉచితంగా అందజేయనుంది. ఈ నెలలోని తొలి 15 రోజుల్లో శెలవు దినాల్లో సైతం అంటే.. ఆదివారం కూడా రేషన్ షాపుల్లో నిత్యవసర వస్తువులను పంపిణీ చేయనున్నారు. అలాగే లబ్దిదారులు.. ఎక్కడ రేషన్ కార్డు ఉంటే అక్కడికే వెళ్లి నిత్యవసర వస్తువులను తీసుకోనవసరం లేదు. సమీపంలోని రేషన్ షాపుల్లో సైతం వాటిని తీసుకునే సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇక గత ప్రభుత్వ హయాంలో ఇంటింటికి రేషన్ పేరుతో కోట్ల రూపాయిల అవినీతి జరిగిందని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో రేషన్ షాపుల ద్వారానే నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించింది. అంతేకాకుండా.. ప్రజలు సైతం ఇదే విధానాన్ని అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. దీంతో ప్రభుత్వం ఈ విధానం వైపు మొగ్గు చూపింది. ఈ విధానాన్ని జూన్ 1వ తేదీ నుంచి చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక ఈ రేషన్ వద్దనుకునే లబ్ధిదారులకు నగదు ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసిన విషయం విదితమే. రాష్ట్రవ్యాప్తంగా 29,760 రేషన్ డిపోల ద్వారా ఈ పంపిణీ జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

# పెరిగిన కొవిడ్ కేసులు

న్యూఢిల్లీ, (నినాదం): దేశంలో కొవిడ్ కేసులు క్రమంగా పుంజుకున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం శనివారం ఉదయం నాటికి దేశంలో 3,395 యాక్టివ్ కోవిడ్ కేసులు నమోదయ్యాయి. గత వారంతో పోలిస్తే ఇవి దాదాపు 1,200 శాతం పెరగడం విశేషం. మే 22న 257 యాక్టివ్ కేసులు ఉండగా, మే 26 నాటికి అవి 1,010కి చేరాయి. కానీ ఇవి శనివారం అమాంతం పెరగడం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కొవిడ్ కేసులు అత్యధికంగా ఉన్నాయి. శుక్రవారం 189 కొత్త కేసులు నమోదు కాగా, ప్రస్తుతం 1,336 యాక్టివ్ కేసులు ఉన్నాయి. మహారాష్ట్రలో 467, ఢిల్లీలో 375, గుజరాత్‌లో 265, కర్ణాటకలో 234, పశ్చిమ బెంగాల్‌లో 205, తమిళనాడులో 185, ఉత్తరప్రదేశ్‌లో 117 కేసులు ఉన్నాయి. రాజస్థాన్ (60), పుదుచ్చేరి (41), హర్యానా (26), ఆంధ్రప్రదేశ్ (17), మధ్యప్రదేశ్ (16) కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం ఇప్పటివరకు మొత్తం దేశంలో 26 మరణాలు నమోదయ్యాయి. కేసుల పెరుగుదలకు కారణం ఏంటి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రకారం, పశ్చిమ, దక్షిణ భారతదేశంలో నమూనాల జన్యు విశ్లేషణలో కొత్త వేరియంట్లైన ఒమిక్రాన్ ఉప వేరియంట్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ వేరియంట్లు 2022లో భారతదేశంలో పెద్ద కరోనా వేవ్‌కు కారణమైన ఒమిక్రాన్ రకానికి చెందినవి. ఈ కొత్త వేరియంట్లలో LF.7, XFG, JN.1, NB.1.8.1 ఉన్నాయని చీఫ్ డాక్టర్ రాజీవ్ బెహ్ల్ తెలిపారు. వీటిలో మొదటి మూడు వేరియంట్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దక్షిణ భారతదేశం నుంచి మొదలై, పశ్చిమ భారతదేశం ద్వారా ఇప్పుడు ఉత్తర భారతదేశంలో కూడా కేసులు క్రమంగా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కేసులన్నీ ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ ద్వారా పర్యవేక్షించబడుతున్నాయి. డాక్టర్ బెహ్ల్ ప్రకారం, ప్రస్తుతం కరోనా సోకినవారిలో లక్షణాలు స్వల్పంగా ఉన్నాయన్నారు. కొత్త వేరియంట్లు వచ్చినప్పుడు అవి సహజంగా లేదా వ్యాక్సిన్ ద్వారా వచ్చిన రోగనిరోధక శక్తిని దాటుతాయని, అయినప్పటికీ, ప్రస్తుతం ఆందోళన అవసరం లేదని డాక్టర్ బెహ్ల్ అంటున్నారు. కానీ క్రమంగా పెరుగుతున్న కేసుల తీరు చూస్తే మాత్రం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇలాంటి క్రమంలో ప్రజలు జనాలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించాలని వైద్యులు సూచించారు.

## రష్యాపై ఉక్రెయిన్ మెరుపు దాడి

తూర్పు సైబీరియా బోర్డర్‌లోని సైనిక స్థావరాలను టార్గెట్‌గా చేసుకున్న ఉక్రెయిన్.. సుదీర్ఘ దూరం ప్రయాణించగలిగే సామర్థ్యం ఉన్న డ్రోన్లను ప్రయోగించింది. రష్యాపై ఉక్రెయిన్ ఈ స్థాయిలో దాడులకు తెగబడటం ఇదే తొలిసారి. ఉక్రెయిన్ అటాక్‌ను రష్యాలోని ఇర్కుట్స్ గవర్నర్ కూడా ధ్రువీకరించారు. తమ మిలటరీ యూనిట్ ధ్వంసమైందని ఆయన వెల్లడించారు. ఉక్రెయిన్‌కు చెందిన రిమోట్ పైలట్ ఎయిర్‌క్రాఫ్ట్ వల్ల ఈ విధ్వంసం జరిగిందని తెలిపారు. ఒలెన్యా, బెలయాతో పాటు మరో 4 మిలటరీ ఎయిర్‌బేస్‌ల మీద అటాక్స్ జరిగాయని ఇర్కుట్స్ గవర్నర్ పేర్కొన్నారు. ఉక్రెయిన్ దాడిలో 40కి పైగా రష్యన్ యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయని కీవ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. టీయూ–95, టీయూ–22ఎం3 బాంబర్లతో పాటు ఏ–50 యుద్ధ విమానాలు కూడా ధ్వంసమయ్యాయని వినిపిస్తోంది. రెండు దేశాల మధ్య యుద్ధం మొదలైన అనంతరం ఇంత భారీ రేంజ్‌లో ఉక్రెయిన్ దాడులకు దిగడం ఇదే ఫస్ట్ టైమ్. ఈ అటాక్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, తాజా ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఉక్రెయిన్‌ను చర్చలకు ఆహ్వానించింది రష్యా. ఇరు దేశాల నేతలు టర్కీలోని ఇస్తాంబుల్‌లో సోమవారం సమావేశం కావాలని కోరింది. ఈ ప్రతిపాదనలకు ఉక్రెయిన్ ఓకే చెప్పింది. మంత్రి రుస్టెమ్ ఉమెరోవ్ బృందం ఈ చర్చలకు హాజరవుతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు.

## ఆపరేషన్ కగార్‌ను విరమించాలి

నుంచైనా వస్తే దాన్ని తాము ఖండిస్తామని చెప్పుకొచ్చారు. గతంలో ఆర్థిక అసమానతలతో నక్సలిజం పుట్టిందని.. ఆ కాలంలో గ్రామాల్లో జరిగిన అఘాయిత్యాలు నక్సలిజం ద్వారా కొంతవరకైనా తగ్గాయని... కానీ క్రమేణ తప్పుదారి పడుతూ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యక్తిగత కక్షలు తీర్చుకునే ప్రయత్నాలకు వేదికగా మారిందని తెలిపారు మహేష్ కుమార్ గౌడ్. ఇదే సమయంలో, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు శాంతియుత పరిష్కార మార్గాలను పరిశీలించకుండా, శాంతి భద్రత సమస్యను సాకుగా చూపి మోదీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతోందని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. ఈ ఆపరేషన్ ద్వారా అటవీ ప్రాంతాల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. మోదీ ప్రభుత్వంలో మతం, కులం పేరిట రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు జరుగుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. 2014లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, మత సెంటిమెంట్‌ను సాకుగా చూపి బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో లౌకికవాద శక్తులు ఏకమవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో కమ్యూనిజం భావాలు ఉన్నవారు బలపడాలని కోరారు. దేశం మొత్తం ప్రజాస్వామ్య భావాలు ఉన్న వ్యక్తులు కలిసికట్టుగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. కేంద్రంలోని ఫాసిస్టు పాలనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

WWW.ninadam.co.in
# నినాదం
తెలుగు దినపత్రిక
సోమవారం, జూన్ 2, 2025
సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 256 | వెల - 7
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పోలీసు సేవా పతకాలు ప్రకటించిన
## తెలంగాణ ప్రభుత్వం
- ఈ ఏడాది 625 మందికి మెడల్స్




**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సేవా పతకాల ను ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ

2

TV3 CHANNEL
## పెరిగిన కొవిడ్ కేసులు
- దేశంలో వారంలోనే 1200 శాతం
- జనాలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి, మాస్కులు ధరించాలి: వైద్యులు

## పార్టీ బలోపేతంపై కాంగ్రెస్ ఫోకస్



*ఆదివారం హైదరాబాద్‌లోని ఓల్డ్‌ఎమ్మెల్యే క్వార్టర్స్ లో వరంగల్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఆయా పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జిలతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సమావేశం* ▸▸వివరాలు 2లో

నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా
## స్లాట్ బుకింగ్ సేవలు
- "స్లాట్" తో పెరిగిన రిజిస్ట్రేషన్లు
- రిజిస్ట్రేషన్ సేవల్లో ఎఐతో వాట్సప్ చాట్‌బాట్ మేధా
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వివరాలు 2లో..




తెలంగాణ ఆతిథ్యానికి
## రుణపడి ఉంటా
మిస్ వరల్డ్ చువాంగ్‌శ్రీ..!

ఈ విజయం తనకు ఎంతో సంతోషం కలిగించిందని చెప్పింది. బ్యూటీ విత్ పర్పస్‌ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొంది.

వివరాలు 2లో..

## రష్యాపై ఉక్రెయిన్ దాడి
ఏకంగా 40 యుద్ధ విమానాలు ధ్వంసం!



**ఉక్రెయిన్ , రష్యా :** మీద ఊహించని రేంజ్‌లో దాడులకు తెగబడింది ఉక్రెయిన్. ఆ దేశంలోని వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని పెద్ద ఎత్తున డ్రోన్లతో అటాక్ చేసింది.

2

ఆపరేషన్ కగార్‌ను
# విరమించాలి
## చర్చలు జరపకుండా మారణహోమం ఎందుకు ?



- మోదీ ప్రభుత్వం.. ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతోంది
- కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను తాము ముక్తకంఠంతో ఖండిస్తున్నాం
- మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా చలించని ప్రధానమంత్రి
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, (నినాదం):** మోదీ హయాంలో ప్రస్తుతం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఫాసిస్టు శైలిలో పాలన సాగుతోందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను తాము ముక్తకంఠంతో ఖండిస్తున్నామని... ఇది శాంతి, రాజ్యాంగం పట్ల విధ్వంసకర చర్యగా భావిస్తున్నామని అన్నారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా చలించని ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొట్టికాయలు వేస్తే మాత్రం ఉగ్రవాదులతో చర్చలకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. ఆదివారం గాంధీభవన్ లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పాకిస్థాన్‌తో కాల్పుల విరమణకు ముందుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం, మన దేశ పౌరులైన మావోయిస్టులతో చర్చలు జరపకుండా మారణహోమం ఎందుకు చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాలని.. ఇదే ప్రజాస్వామ్యానికి మౌలిక సూత్రమని హితవు పలికారు. కాంగ్రెస్ అహింస పునాదులపై నిర్మితమైందని చెప్పారు. హింస ఎవరి ▸▸వివరాలు 2లో

అవినీతి ఆస్తి పంపకం కోసమే
## గొడవలు
గులాబీ పార్టీలో ముసలంపై
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



**హైదరాబాద్, (నినాదం):** గులాబీ పార్టీలో ముసలంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు.




మావోయిస్టులు చర్చలు అంటుంటే
## కేంద్రం చంపి తీరుతా అంటోంది
- సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్
- ఈ ప్రపంచం తిరుగుబాటుదారులకు రుణపడి ఉంది : ఎమ్ ఎఫ్ గోపినాథ్





**హైదరాబాద్, (నినాదం):** మావోయిస్టులు చర్చలు అంటుంటే చంపి తీరుతా అని కేంద్ర ప్రభుత్వం మాట్లాడటం ఆశ్చర్యం కలిగిస్తోంది అన్నారు ప్రొఫెసర్ జి. హరగోపాల్ .పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్ ప్రారంభోపన్యాసం చేశారు. గుండెకోట్ అటవీ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్లో మృతి చెందిన వారి సంస్మరణలో భాగంగా ఈ సదస్సు ఏర్పాటు చేశారు. సభలో ప్రొఫెసర్ హరగోపాల్ తో పాటు వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్, భారత్ బచావో నాయకులు డాక్టర్ ఎమ్‌ఎఫ్ గోపినాథ్ , విరసం నాయ కుడు పాణి, సి ఎల్ సి నాయకుడు లక్ష్మణ్లతో పాటు ఆత్రం భుజంగరావు, బుర్రం అభినవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని గుండెకోట్ ఎన్కౌంటర్లో చనిపోయి న మావోయిస్టు పార్టీ కేంద్రకమిటి కార్యదర్శి నంబాళ్ల కేశవరావుతో సహా ఇతరులు అందరికీ నివాళులు అర్పించారు. ఇవాళ చరిత్ర వేగంగా మారిపోతు న్నది. ప్రజాస్వామ్యంప్రమాదంలోపడింది అని సభలో వక్తలుఅభిప్రాయపడ్డారు. ▸▸వివరాలు 2లో

## 2026లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే
కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ▸▸వివరాలు 2లో

నిత్యవసర వస్తువుల పంపిణీ
## ప్రారంభించిన మంత్రి నాదెండ్ల

**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించింది. అందులో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో రేషన్ పంపిణీని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లా డుతూ.. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామన్నారు. ఉదయం 8-12, సాయంత్రం 4-8 గంటల వరకు రేషన్ షాపులు పని చేస్తాయని చెప్పారు. ▸▸వివరాలు 2లో





## తెలంగాణ ప్రజల త్యాగాలు ఎనలేనివి

జూన్ 2 తెలంగాణ నేల,గాలి నీరు , ప్రజలు గర్వించదగిన రోజు ఒళ్ళు పులకరించే రోజు. మన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం . అర్ధ శతాబ్దం పాటు ప్రజలు కలలు కని సాకారం చేసుకున్న శుభదినం . మనం ఒక్కసారి వెనక్కి చూసుకొని, తెలంగాణ ప్రజల త్యాగాలను, ఆ ఉద్యమావేశాన్ని, మన స్వరాష్ట్ర స్వప్నాన్ని గుర్తు చేసుకోవాలి. ఇది ఒక రాష్ట్రం పుట్టుక కాదు, ఇది ప్రజల ఊపిరితో జీవం పోసిన ఉద్యమ ఫలితం. భవిష్యత్ తరాల కొరకు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా సమర్పించిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం వేసిన అమరుల త్యాగ ఫలం, ఉద్వేగభరిత క్షణాలు గుర్తుకు వస్తే రోమాలు లేచి నిలబడతాయి. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి శాశ్వతం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొనడమంటే ఏ జన్మ సుకృతమో అట్టి అదృష్టం నాకు ,నాతో పాల్గొన్న అనేక మంది విద్యార్థులు ఉపాధ్యాయులు ,మేధావులు ఊరూరా వెలసిన జేఏసీ నేతలు కార్యకర్తలకు ఈ సందర్భంగా అభినందనలు ,తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, రైతులు అందరూ పోరాడారు. వారి రక్తంతో చిగురించిన ఈ గడ్డపై నేడు మనం అభివృద్ధి రాగాలు ఆలపిస్తున్నాం. కానీ ఇది ముగింపు కాదు... ఇది మరొక ప్రస్థానానికి ఆరంభం. ఈ రోజు మన తెలంగాణ ప్రగతిలో ముందడుగు వేసింది.పాలన వ్యవస్థ లో పారదర్శకత పెరిగింది. పాలనా యంత్రాంగం ప్రజలకు మరింత చేరువైంది. పదేళ్లలో, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మి , షాదీముబారక్, రైతు బంధు రైతు రుణమాఫీ,వంటి పథకాల ద్వారా మానవ జీవితాలకు ఊపిరినిచ్చాము. ఊళ్లు విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్నాయి, విద్యా లయలు మన ఊరు మన బడి స్ఫూర్తితో అమ్మ ఆదర్శ పాఠశాలలుగా మార్పు చెంది భావి పౌరులను తయారు చేయుటకు పునాదులు వేస్తున్నారు. వైద్య విధానాలలో మార్పు, గత సంవత్సర కాలంలో యాబది వేల కు పైగా ఉద్యోగ నియామకాలు ,యువ వికాసం లాంటి అనేక కార్యక్రమాలు ముందుకు సాగుతున్న తెలంగాణ. కానీ ఇది చాలదు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన పాలన మరింత ప్రజోప యోగంగా ఉండాలి. సౌలభ్యాలు అందరికీ అందాలి. అభివృద్ధి ఫలాలు నలుమూలలా పంచాలి. ఆర్థిక సమానత్వం సాధించాలి.కుల,మత ,లింగ భేదం లేని సామాజిక తెలంగాణ కావాలి.ఇప్పుడు – ఈ స్వరాష్ట్రాన్ని "స్వర్ణ తెలంగాణ"గా మార్చే సమయంలో భాధ్యత మనదే. మన ముందున్న ప్రధాన లక్ష్యాలు ఇవే: సాగు భూములకు శాశ్వత నీరందించాలి. భూముల విషయంలో పారదర్శకత తో సర్వే నిర్వహించాలి.ప్రభుత్వాలు మారినప్పుడల్లా రైతులు ఆందోళనకు గురికావద్దు. అలాగా కుంట శాశ్వత హద్దులు నిర్ణయించి కాగితాలు అందించాలి .పంటలకు మద్దతు ధర అందించాలి. కల్తీ ఎరువులను నియంత్రించాలి. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పడాలి. ఖర్చుకు మించిన ఆదాయం రైతుకు వచ్చినే నిజమైన రైతుభాగ్యం. రైతే రాజు అనే కాలం రావడం ద్వారా ఉన్నత చదువు చదివిన వారు కూడా వ్యవసాయం వైపు చూసినా భవిష్యత్ కాలం రావాలి. యువకుల కొరకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలి. నూతన పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా యువతకి ఉద్యోగాలు కల్పించాలి.స్వయం ఉపాధి ,కుటీర పరిశ్రమల స్థాపనకు సహకరించి ఉత్పత్తులకు మార్కెట్ చేసేలా ప్రోత్సాహం అందించాలి. విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఇంటర్న్‌షిప్, ఫెలోషిప్ అవకాశాలు పరిశోధన కేంద్రాలు నెలకొల్పి పరిశోధకులకు ప్రోత్సాహకాలు అందించాలి అభివృద్ధి అనేది పట్టణాలలో మాత్రమే కాదు, ప్రతి గ్రామంలో ఇంటర్నెట్, హెల్త్‌కేర్, మంచి పాఠశాలలు ఉండాలి. ఏఐ(కృత్రిమ మేధ)పై ఆధునికీకరణ అవసరం. కేవలం నిర్మాణాలు కాదు మానవ నాణ్యత అవసరం. నాణ్యత లేని నిర్మాణాలతో డబ్బు వృధా కావడమే కాక రాబోయే తరానికి మన చిత్తశుద్ధి చూసి నవ్వుకునే పరిస్థితి రాకూడదు. వలసలు తగ్గాలంటే గ్రామమే అభివృద్ధి కేంద్రంగా మారాలి. పర్యావరణ పరిరక్షణ మన భవిష్యత్ జీవనాధారం కనుక పరిరక్షణ సహకారాలు, కానీ కాగితం మీద కాదు – భూమిపై పెరిగే చెట్లతో నిండాలి. గాలి, నీటి నాణ్యతపై నిఘా పెరగాలి. ప్లాస్టిక్ నిషేధం అమలు చేయాలి. ప్రభుత్వానికి ప్రజల పట్ల విధేయత పాలకులు జవాబుదారులుగా ఉండాలి.ప్రజలంతా సమానమనే భావన తో పనిచేయాలి చట్టం అందరికీ ఒకేలా అమలుపరచబడే యాలి. ప్రజా ధనాన్ని ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు తెలియాలి. అవినీతి రహిత పాలన అందించాలి. ప్రజలను ఉచిత పథకాలతో సోమరులుగా తయారు చేయరాదు. మన తెలంగాణ టెక్నాలజీ లో నే కాక సంస్కృతి, భాష, చరిత్ర కూడా మనకు గర్వకారణమే. మన సాహిత్యాన్ని, కళలను ప్రోత్సహించే సంస్థలు జిల్లా స్థాయిలో ఉండాలి. ప్రతి పాఠశాలలో తెలంగాణ చరిత్ర బోధించాలి. తెలంగాణ భవిష్యత్ మన చేతుల్లోనే ,చేతల్లోనే ఉంది. మన తరం ఉద్యమించి తెచ్చుకున్న రాష్ట్రాన్ని మనం ఉద్యమిస్తూ గర్వించే రాష్ట్రంగా ప్రగతి సాధించేలా కృషిచేయాలి. భవిష్యత్ తెలంగాణ అంటే...ప్రతీ పేద పిల్లవాడు డాక్టర్ ,ఇంజినీర్,పరిశోధకుడు కావచ్చునన్న నమ్మకం కలగాలి.వైద్యం ఖరీదు గా మారింది. ఈ పరిస్థితి మారాలి. తెలంగాణ లోని ప్రతి ఒక్కరికీ సమాన ఉచిత వైద్యం అందించాలి. ప్రతి యువకుడి సమాజ నిర్మాణంలో భాగమయ్యే సౌలభ్యం, ప్రతి నాయకుడు ప్రజల సేవగానే రాజకీయాన్ని చూసే దృష్టి కలిగిఉంటే తెలంగాణ దేశం లోనే కాదు ప్రపంచం లోనే ప్రథమ స్థానంలో నిలుస్తుంది. ఈ ఆవిర్భావ దినోత్సవం రోజున, మనం ఒక్కొక్కరం మనసులో ఒక్క మాట ప్రతిధ్వనించాలి —

జై తెలంగాణ! జై భారత్..

**దుప్పటి మొగిలి, కవి ,ఉపాధ్యాయులు**
**భూపాలపల్లి, 8466827118**

## కేసీఆర్ పాలన సాఫల్యాలు వైఫల్యాలు

తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా 2014 జూన్ 2వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. ఆ నేపథ్యాన్ని ఒక్కసారి మననం చేసుకుందాం. నిజాం నిరంకుశ పాలన నుండి 1948లో హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమైనా, 1953లో మద్రాసు నుండి ఆంధ్రరాష్ట్రం విడివడినా, ఉమ్మడి రాష్ట్రంలోని సమస్త వనరులు తరలించ బడతాయన్న తెలంగాణ ప్రాంతీయుల అభిప్రాయాలను కాలరాచిన ఫలితంగా, 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుండి స్వార్థ రాజకీయ పాలకుల కారణంగా తెలంగాణకు అడుగడుగునా అన్ని రంగాలలో తీరని అన్యాయమే జరిగింది. ఫలితంగా 1852లో నాన్ ముల్కీ గోబ్యాక్, 1969లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచాయి. రాష్ట్రపతి ఉత్తర్వులు, పెద్ద మనుషుల ఒప్పందాలు, ఆంధ్ర ప్రాంతీయులను ఉద్యోగాలలో వెనక్కు పంపే జీఓ 38, తెలంగాణ ఎన్జీవో పోరాట ఫలితమైన జీవో 610 అమలు కానే లేదు. ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే అన్నింటికీ పరిష్కార మార్గమని ప్రత్యామ్నాయం లేదని భావిస్తున్న తరుణంలో, కేసీఆర్ నేతృత్వంలో తెరాస ఉద్యమ పార్టీగా ఆవిర్భవించింది. బాలారిష్టాలు, ఆటుపోట్లకు వెరవక, ఎన్ని అడ్డంకులెదురైనా కేసీఆర్ మాటల్లో "గమ్యాన్ని ముద్దాడే వరకు విశ్రమించని ఉద్యమాన్ని" కేసీఆర్ భుజ స్కంధాలపై మోసారు. సకల జనుల సమ్మె వరకు అనేకానేక ఘట్టాలకు తెర లేపారు. మరణ శాసనం రాసుకునే వరకు వెళ్ళి, జీవితాన్ని ఫణంగా పెట్టి ఆమరణ దీక్షకు పూనుకుని, ఢిల్లీ పెద్దలను కదిలించి, వారిపై ఒత్తిడిని పెంచారు. చివరకు రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష నెరవేర్చుటకు కారణ భూతులైనారు. కేసీఆర్ భాష, యాస, వివిధ అంశాలపై ఆయనకు గల సాధికారతలు ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టేలా చేశాయి. ఉద్యమ కాలంలో విశ్రాంత సమయాలను సద్వినియోగ పరుచుకుని, వివిధ రంగాలలో నిష్ణాతులతో కేసీఆర్ అపారమైన అవగాహన పొందారు. వీటిని జోడించి బంగారు తెలంగాణ బాటలో ప్రభుత్వాన్ని నడిపేందుకు కంకణధారియైనారు. ఆమరణ దీక్షా సమయంలో వివిధ సందర్భాలలో రాజీనామాలు చేయించి, ఉప ఎన్నికలను ఆహ్వానించడంలో, ఎందరు అభిప్రాయ బేధాలతో పార్టీని వీడినా వెరవక, ముందుకు సాగిన కేసీఆర్ మొండి వైఖరి, ఏదైనా సాధించగలరనే ప్రబల విశ్వాసం ప్రజలలో కలిగించింది. అందుకే నీళ్ళు, నిధులు, నియామకాలతో సహా కేసీఆర్ నేతృత్వంలో అన్నీ సాధ్యమనే భావన తెలంగాణ వాసుల్లో కలిగింది. అన్ని సమస్యల నుంచి విముక్తి ప్రదాతగా కేసీఆర్ ను ప్రజలు భావించి ఎన్నికలలో తిరుగులేని మద్దతు పలికారు. ఎవరి సాయం అక్కర లేకుండానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంతగా ప్రజలు ఆయనకు మద్దతిచ్చారు. అధికారం "హస్తానికి గతమై తెరాసకు హస్తగతమయ్యాక", ప్రభుత్వాధినేతగా దీర్ఘకాలిక, స్వల్పకాలిక, సామాజిక, వైయక్తిక ప్రాయోజిత కార్యక్రమాలకు అంకుర్పణ చేశారు. తెలంగాణ సెంటిమెంట్ పూర్తి స్థాయిలో అనుకూలించదని తెలిసి, రెండవసారి ఎన్నికల్లో అభివృద్ధి మంత్రం ప్రధానంగా పఠించి, ఆశించిన దానికన్నా, అధిక స్థానాలను కైవసం చేసుకుని, తనకు, తన పార్టీకి రాష్ట్రంలో తిరుగు లేదని నిరూపించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలూ చేపట్టారు. నాణానికి బొమ్మా, బొరుసూ ఉన్నట్లే పాలనకు మరోకోణం కూడా చూడాల్సి ఉంది. ఉద్యమ పార్టీ రాజకీయ పార్టీగా రూపాంతరం చెందగా, అన్ని పార్టీల బాటలోనే తాత్కాలిక అవసరాలు, ప్రయోజనాల కోసం ఉద్యమానికి సంబంధం లేని వారిని పార్టీలో చేర్చుకోవడాలు, అధికారాలు కట్టబెట్టడాలు, తెరాస ఆవిర్భావం నుండి అంకిత భావంతో పనిచేసిన, జెండాలు మోసిన వారికి మింగుడు పడని అంశంగా మారింది. సమర్థత కొలమానం కాకపోగా, కొన్ని నిర్ణయాలు అపాత్రదానాలైనాయి. నీళ్ళు, నిధులు మాట ఎలా ఉన్నా నియామకాల విషయంలో ఆశావహులు చకోరపక్షుల్లా ఎదిరి చూశారు. ఉద్యమ కారులపై కేసులు ఇంకా ఎత్తి వేయబడనే లేదు. ఉద్యమకాల ఆసాంతం రోడుపైకి వచ్చి, పోరాటాలు సాగించిన ప్రైవేటు విద్యాసంస్థలు గడ్డు కాలాన్ని అనుభవిస్తున్నాయి. కేంద్రంతో సమానంగా రాష్ట్ర ఉద్యోగుల వేతనాలు, ఉద్యోగుల పట్ల ఉదాసీన వైఖరి, స్థానిక సంస్థలకు అధికారాల బదలాయింపు, రాజకీయ జోక్యం లేని ధార్మిక పరిషత్ ఏర్పాటు, సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలు, పేదలకు ఇళ్ళు, భూపంపిణీలు, కేజీ టు పీజీ ఉచిత విద్య తదితర ఇంకా కొన్ని అంశాలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదు. సెంటిమెంట్ కను మరుగై వేళ.. అభివృద్ధియే కొలమానంగా గత ఎన్నికలకు వెళ్ళి, తిరుగే లేని ఘన విజయం సాధించిన క్రమంలో, కేసీఆర్ పాలన పట్ల ప్రజలకు విశ్వాసం ఇంకా సడల లేదని స్పష్టం అయింది. అయితే ఇటీవలి కాలంలో ప్రతి పక్షాల నేతల నోళ్లు మూయించడం పైనే ఎక్కువ దృష్టి నిలిపారు. స్వంత పార్టీ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న పాపాన పోలేదు. ప్రజా సంబంధాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఇష్టా రాజ్యంగా అన్నీ తానై వ్యవహరించారు. ఎన్నికలలో టిక్కెట్ల కేటాయింపులో మితిమీరిన విశ్వాసాన్ని ప్రకటించారు. ఉమ్మడి పాలనకు ఇప్పటికి తేడా లేదనే కొందరి భావనలకు బలం చేకూరేలా చేశారు. పలు వర్గాల ప్రజల అసంతృప్తులను, అసహనాలను, అసమ్మతులను దూరం చేసేందుకు, ప్రజల మద్దతు చేజారి పోకుండా ఉండేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు. ఫలితం అధికారాన్ని అలవోకగా కాంగ్రెస్ పార్టీకి అప్పగించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# పలు ప్రత్యేకతల సమాహారం దుగ్గిరాల జీవనయానం

## సేవా నిరతికి ప్రతిరూపం దుగ్గిరాల జీవితం



తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలియ జేయడం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘటితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది.1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినపుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శించి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం. స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 – జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు. కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయనమ్మల సంరక్షణలో పెరిగారు. కూచిపూడిలోను, గుంటూరులోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే 'జాతీయ నాట్య మండలి' స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు. నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంత కాలం పని చేశారు. 1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల, నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాలలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుడు రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "The Mirror of Gesture," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ – హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్' వారిచే ప్రచురించ బడడం విశేషం. 1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది.1921 లో గుంటూరులో ఒక సభలో "ఆంధ్ర రత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. 1921 లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అలిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయవాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇముడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు. తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు – తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్ర కథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి. 'సాధన' అనే ఇంగ్లీషు పత్రిక, 'రామదండు అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యా ద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలిసి పని చేయటం కన్నా రామ భక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు. తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామలింగే శ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు. గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కాకుండానే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు. తనకు అన్నింటికీ ఆ రాముడే దిక్కు. అన్నీ రామలీలలే అని చెప్పుకున్నారు దుగ్గిరాల. 28 మే, 1928న గృహప్రవేశం చేసి చుట్టూ వున్న పేదలకు అన్నదానం చేశారు. తన జీవితం అయిపోయిందని ఆయనకు అర్థమై, జూన్ 10న వైద్యుడు చూసి పరవాలేదని చెప్పినా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నమ్మలేదు. ఆ రాత్రి తన మంచం పక్కన ఒక చాప పరచి వుంచమని కోరారు. రాత్రి పదిగంటల వేళ బాగా దగ్గుతూ, తనను మంచంమీద నుండి చాపమీదికి మార్చమన్నారు. అలా చాపమీద పరుండి తన ఇష్ట దైవమైన రాముని స్మరిస్తూ రాత్రి 10.45 సమయంలో ప్రాణం వదిలారు దుగ్గిరాల. ఆంధ్రరత్న బ్రతికింది కేవలం నాలుగు పదుల లోపే అయినా, విలువలతో కూడిన నిస్వార్థ సేవా నిరతికి ప్రతిరూపమైన దుగ్గిరాల జీవితం ఎందరికో ఆదర్శం. జూన్ 10, 1928 లో గోపాలకృష్ణయ్య మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# యువతకు ఏది దిక్సూచి

ప్రపంచ దేశాలలో అత్యధికంగా యువసంపద ఉన్న దేశంగా ఇండియా ఇప్పటికే రికార్డు సృష్టించింది. ఇతర దేశాలతో పోలిస్తే మన దేశ జనాభాలో యువతీ యువకుల సంఖ్య చాలా ఎక్కువ. ఇంతటి యువశక్తితో దేశం ప్రతిపథంలో ముందుకు దూసుకెళ్లాలి. అనితర సాధ్యాలను సుసాధ్యాలు చేయాలి. కానీ అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. దేశంలోని అనేక రాష్ట్రాలలో ఎంతో మంది యువతీ యువకులు ఉన్నత విద్యను పూర్తి చేసి ఉపాధి కోసం ఉద్యోగాల కోసం కంట్లో వత్తిలేసుకొని ఎదురుచూస్తున్నారు. పాలకులు స్పందించి ప్రభుత్వ ఉద్యోగాల కోసం సంబంధించిన నోటిఫికేషన్లు జారీ చేయకుండా జాప్యం చేస్తున్నారు.

ఎంతో కష్టపడి తల్లిదండ్రుల కష్టసుఖాలను ఆకలింపు చేసుకుంటూ భవిష్యత్తును ఎంతో అందంగా ఊహించుకుంటున్న యువత నిరాశతో దిక్కుతోచని స్థితిలో ఆగమవుతున్నది. ఎన్నో ఆశల నడుమ కొడుకులు, కూతుళ్లు కొలువులు చేస్తారని ఆనందపడే తల్లిదండ్రులకు అది ఒక పగటి కలలాగే మిగిలిపోతున్నాయి. ఎంఎస్సీలు, బీఈడీలు ఎంఈడి లు ,ఫార్మసీలు ఇలా చెప్పుకుంటూ పోతే ఉన్నత విద్యా,వృత్తివిద్యా అని తేడా లేకుండా విద్యను పూర్తి చేసిన ఎన్నో లక్షల మంది నిరుద్యోగ యువకులు ఉపాధి లేక దారి తప్పుతున్నారు. యువతీ యువకులు ఎన్నో కష్టనష్టాలకు ఒర్చి ఊరికి, కన్న వాళ్లకు దూరంగా ఉంటూ యూనివర్సిటీలలో ప్రభుత్వ, ప్రైవేటు వసతి గృహాల లో అరకొర వసతుల మధ్య కష్టపడి చదువుకున్న నేడు ఫలితం కానరాకుండా ఉంది. ఉన్నత విద్యను అభ్యసించిన అందులో సారం లేకా నైపుణ్యాలు పెంచే విద్యా విధానం లేక నానా అవస్థలు పడుతున్న యువత కళ్ళల్లో కన్నీటి చెలిమెలు కనిపిస్తున్నాయి. పెళ్లి వయసు దూరమైన అవసరాలు ఆపదలను సృష్టిస్తున్న కన్నవారి కలలను సహకారం చేయడానికి ఏళ్లకు ఏళ్లు పోటీపడుతూ ప్రభుత్వ కొలువులకై సాధన చేస్తున్నారు. అయినా కొలువుల జాడ లేకుండా ఉంది. ప్రభుత్వ కొలువులు లేకపోయినా స్వయం ఉపాధిక కూడా దారులు కానరాకుండా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రభుత్వయేతర పరిశ్రమల్లో వివిధ రకాల సంస్థల్లో స్థానికంగా ఉన్న విద్యావంతులైన యువతకు అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయాలి. ఎంతో మేధస్సు, విజ్ఞానం ఉండి కూడా నిర్వీర్యం అవుతున్న యువతకు చేయూతనిచ్చే పథకాలు కార్యక్రమాలపై ఒక నిర్దిష్టమైన కార్యచరణతో కూడిన ప్రణాళికను రూపొందించాలి. యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేసేలా చర్యలు చేపట్టాలి. స్వయం ఉపాధి అవకాశాల కల్పనగా సమగ్రమైన ఆలోచనలు చేసి వ్యాపార వాణిజ్య పెట్టుబడులకై ప్రత్యేకమైన నిధిని ఏర్పాటు చేసి రుణ సదుపాయాలు కల్పించాలి. కాలంతో పాటు ప్రతి ఒక్కరికి అవసరాలు పెరుగుతూనే ఉంటాయి. అవసరాలు పెరిగిన కొద్ది మనిషి ఆలోచనలో కూడా మార్పులు వస్తాయి. అదేవిధంగా ఉపాధి కరువై కొంతమంది ఆలోచనలు దారితప్పి ఎన్నో అఘాయిత్యాలకు,వికృతి చేష్టలకు పాల్పడుతున్నారు. సమాజంలో అవహేళనలు, కుటుంబంలో విమర్శలు, సన్నిహితుల మధ్య విభేదాలు ఇలా ఎన్నో మానసిక సంఘర్షణల నడుమ నేటి యువత కొనసాగుతున్నారు. కుటుంబాల ఆర్థిక పరిస్థితిని అదుపు చేయలేక , ఆదుకోలేక గొప్ప చదువులు, ఆలోచనలు ఉండి కూలి పని చేసేందుకు ఆత్మగౌరవం చంపుకోలేక తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతూ మత్తు, మాధక ద్రవ్యాలకు పలు రకాల వ్యసనాలకు బానిసలు అవుతూ జీవితాల పట్ల విరక్తి చెంది ఆత్మనున్యత భావాలకు లోనై ఆత్మహత్యలకు, హత్యలకు దోపిడీలకు పాల్పడుతున్నారు. గొప్ప ఆలోచనలు ఉండి సమాజంపై అవగాహన కలిగి ఉండి కూడా సంఘ విద్రోహ శక్తులకు అవసరాలగా మారే అవకాశాలు లేకపోలేదు. కావున యువత ఉపాధికి ఊతం ఇచ్చేలా పథకాలు రూపొందించాలి. ఒక వేళ రూపొందించిన పథకాల్లో అన్ని వర్గాలకు అవకాశం కల్పించే దిశగా కసరత్తు చేయాలి. నియమనిబంధనలను చూపి నిరుపేద యువతను అవకాశాలకు, ఉపాధికి దూరం చేయకుండా చూడాలి.


**వంశీకృష్ణ గౌడ్ బండి... 9550837962**

## ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకు ఎస్ బి ఐ

'భారతీయ స్టేట్ బ్యాంకు లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత దేశం లోనే అతిపెద్ద బ్యాంకు. బ్రాం చీల సంఖ్య, పనిచేయు సిబ్బంది ప్రకారం ఇది ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకు. 1806లో కోల్‌కతలో స్థాపించ బడిన ఈ బ్యాంకు భారత ఉపఖండం లోనే అతి పురాతనమైన బ్యాంకులలో ఒకటి. ఈ బ్యాంకు దేశీయ, అంతర్జా తీయ, ప్రవాస భారతీయ సేవలను అందిస్తుంది. 1955లో భారత ప్రభుత్వము ఈ బ్యాంకును జాతీయం చేసి తన అధీనం లోకి తీసుకుంది. ఇటీవల కాలంలో స్టేట్ బ్యాంకు రెండు ప్రధాన చర్యలను చేపట్టింది. పనిచేయు సిబ్బంది సంఖ్యను కుదించడం, రెండవది కంప్యూటరీకరణ. స్టేట్ బ్యాంకు 21 జూన్, 1806న కలకత్తా బ్యాంకు స్థాపన గావించగా, 21 జనవరి, 1809న బ్యాంక్ ఆఫ్ బెంగాల్ గా మార్పు చేశారు. 15 ఏప్రిల్, 1840న బ్యాంక్ ఆఫ్ బాంబే స్థాపన, 11 జూలై, 1843న బ్యాంక్ ఆఫ్ మద్రాస్ స్థాపన గావించారు. 27 జనవరి, 1921న మూడు బ్యాంకులను కలిపి ఇంపీరి యల్ బ్యాంకుగా మార్పు గావించారు. గోరేవాలా కమిటీ సిఫార్సు మేరకు ఇంపీరియల్ బ్యాంక్ 1955లో జాతీయం చేయబడింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా పేరు మార్చబడింది. 11 జూలై, 1955న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపన (జాతీయం చేయబడిన తొలి బ్యాంకు), 1959లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ బ్యాంకుల చట్టం జారీ కాగా 8 పూర్వపు రాష్ట్ర అనుబంధ బ్యాంకులను వాటి శాఖలను తన అధీనంలోకి తెచ్చుకుంది. 1980 కేరళలో బ్యాంక్ ఆఫ్ కొచ్చిన్ ఆర్థిక ఇబ్బందిలో ఉన్నప్పుడు దానిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేశారు. 29 జూన్, 2007న స్టేట్ బాంకులో ఉన్న మొత్తం రిజర్వ్ బ్యాంకు షేర్ హోల్డింగ్ ను స్వాధీనం చేసుకుంది. భారతీయ స్టేట్ బ్యాంకుకు గతంలో 7 అనుబంధ బ్యాంకులు ఉండేవి. అవన్నీ సాధారణంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ అనే పేరుతో ప్రారం భమై చివరన ఆయా బ్యాంకుల ప్రధాన స్థావరం ఉన్న నగరాల పేర్లతో అంతమౌతుంది. ఇవి 1959లో జాతీయం చేయడానికి ముందు ఆయా సంస్థాన రాజ్యాలకు చెందినవి. మొదటి పంచవర్ష ప్రణాళికలో గ్రామీణాభివృద్ధి లక్ష్యాన్ని సాధించుటకు ప్రభుత్వం ఈ బ్యాంకులన్నింటినీ కల్పి స్టేట్ బ్యాంక్ గా మార్పు చేసింది. ఈ బ్యాంకులన్నింటికీ కల్పి ఒకే లోగో ఉంటుంది. స్టేట్ బ్యాంక్ ను ఇవన్నీ మాతృ సంస్థగా పరిగణిస్తాయి. 2008 లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర, 2009 లో స్టేట్ బ్యాంక్ ఇండోర్ మాతృసంస్థ లో విలీనం అయ్యాయి. మిగిలిన 5 అనుబంధ బ్యాంకులు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనూర్ & జైపూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా, స్టేట్ బ్యాంకు ఆఫ్ సౌరాష్ట్ర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెంకోర్ 2016 లో విలీనం అయ్యాయి. విదేశాలలో ...ఆస్ట్రేలియా, ఇజ్రాయెల్, ఆస్ట్రేలియా, బహరీన్, బంగ్లాదేశ్, బెల్జియం, కెనడా, దుబాయ్, ఫ్రాన్స్, జర్మనీ, హాంగ్‌కాంగ్, ఇజ్రాయెల్, జపాన్, చైనా, మాల్దీవులు, సింగపూర్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, ఓమన్, బహమాస్, ఇంగ్లాండు, అమెరికా లాంటి దేశాలలో ఎస్ బి ఐ సేవలు అందిస్తున్నది. విలీనం తర్వాత ఎస్ బి ఐ సంస్థ క్రింద ఇప్పుడు 23000 కంటే ఎక్కువ శాఖలను, 2,70,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులను కలిగి ఉంది. ఎస్‌బీఐ డిపాజిట్ కూడా 26 లక్షల కోట్లకు పెరిగింది. ముంబై ప్రధాన కార్యాలయం ద్వారా స్టేట్ బ్యాంకు 36 రాష్ట్రాలు/ కేంద్రం పాలిత ప్రాంతాలలో 29236 శాఖలను కలిగి ఉంది. 63వేల ఎ టి ఎం ల సౌకర్యంతో 316,021.20 కోట్ల ఆదాయాన్ని కలిగి ఉంది. ప్రత్యక్షంగా నే గాక ఆన్ లైన్ ద్వారా సమర్థ వంతంగా సేవలను అందిస్తోంది. విలీనం ప్రపంచంలోనే అతిపెద్ద ఆస్తి పరిమాణం కలిగిన బ్యాంక్‌గా అవతరించడంలో సహాయ పడింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# పాండిత్యానికి ప్రతి రూపం విద్వన్మణి రాజన్న శాస్త్రి



నిరంతర పఠన మందే మనసును లగ్నం చేసి, సిద్ధి పొందిన సాహితీ తాపసి కొరిడె రాజన్న శాస్త్రి. కావ్య వ్యాఖ్యల్లో మల్లినాథసూరి వలె, శాస్త్ర వ్యాఖ్యలలో అభినవ గుప్తుని వలె, శ్లేష రచనలో శ్రీహర్షుని వలె, కమనీయ కవితలో కాళిదాసు వలె వచన రచనలో దండి వలె, ప్రసంగాలలో కవి సామ్రాట్ వలె భాసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాజన్న శాస్త్రి. వేద వేదాంగ శాస్త్ర ఆగమ సకల కళలకు కాణాచి అయిన ధర్మపురి క్షేత్రంలో 1933 జూన్ 2న జన్మించిన శాస్త్రి, ఇంటి వద్ద వేద సంస్కృత అధ్యయనాలు చేసి, మహారాష్ట్ర, గుజరాత్, ఇతర ప్రాంతాలలో లబ్ద ప్రతిష్టులైన తాడూరి బాలకృష్ణ శాస్త్రి వద్ద కావ్య పాఠాలు, పాలెపు వేంకటరాయ శాస్త్రి చెంత, అద్వైత పూర్వ మీమాంసాదులను అభ్యసించారు. సంస్కృతాంధ్రాలలో ప్రైవేటుగా పరీక్షలు రాసి ఉపాధ్యాయ, అధ్యాపక స్థాయి నుండి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య స్థాయికి, స్వయం కృషితో చేరుకున్నారు. మనోహర కవితాధారలను స్రవించడమే కాకుండా, అమర భాషలు శ్లేషలో రెండర్థాలతో "బలి పుష్ప విలసితం"అనే పేరుతో కాకి, రాజకీయ నేతక్షుద్రవ్యంలో సమానులే అనే భావం ప్రకటితమయ్యేలా, ఆయన ద్వర్థి లఘు రచన సమస్త భారతావనిలో అభిమానపాత్రతకు కారణమైంది. అలాగే , "గణనాయక స్తవం" పేరుతో రచన... పైకి గణపతి ప్రార్ధన, తరచి చూడ, లోన నాయకుల ప్రస్తావన ఇమిడించుకుంది. "మధుపవి గీతి" లో తేనెను త్రాగుతున్న తుమ్మెదను వర్ణిస్తూ త్రాగుబోతు దుశ్చర్యలను శ్లేషార్థంతో విరచించారు. హరిహర స్తుతి మరో శ్లేష కావ్యం. చలన చిత్రాలు కళ, విజ్ఞానం అందించాల్సిన సాధనాలుగా ఉండాలని, కానీ అది హింస, అశ్లీలతతో కూడి ఉంటున్నాయని ఆవేదన భరిత సామాజిక బాధ్యతలు వ్యక్తీకరించారు. అలంకార శాస్త్ర గ్రంథం పరిష్కారమే కాకుండా, అల్లసాని పెద్దనామాత్యుని "మను చరిత్ర" లోని ధ్వని సిద్ధాంత అనువర్తనాన్ని పరిశోధన గ్రంథ రూపంలో వెలువరించి, ప్రతిభను చాటి చెప్పి, డాక్టరేట్ పొందారు. చిన్నయసూరి బాల వ్యాకరణానికి వ్యాఖ్యానం రాశారు. మరో రచన తారావళి గ్రంథం పండితామోదం పొంది, దివంగత ప్రధాని పీ.వీ.నరసింహా రావు ద్వారా సన్మానితుల చేసింది. దివాకర్ల సాహితి ట్రస్టు నుండి పురస్కార గ్రహీతలు అయినారు. స్వర్ణ భారతి పురస్కారం లభించింది. హైదరాబాద్ సంస్కృత భాషా ప్రచార సమితికి "వైస్ ఛాన్సలర్" గా పనిచేసి సంస్కృత భాషామ తల్లికి నీరాజనాలు అందించే కృషి జరిపారు. దివాకర్ల పండిత మండలిలో "భువన విజయం' భారతా వరణం, శ్రీనాథ కనకాభిషేకాది రూపకాలలో విభిన్న పాత్రలు ధరించి జీవం పోశారు. తాము పుట్టువు నొంది, పెరిగిన ధర్మపురి క్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహుని సుప్రభాత శ్లోకాలు, నిత్య ఉషోదయ ప్రతిధ్వనులుగా, కొనసాగుతూ వస్తున్నాయి. భర్తృహరి శతక త్రయంకు సంబంధించి చతుర్థ శతకం పేరున, 1987 లో "ఓరియంటల్ కాన్ఫరెన్స్" లో నూతన ఆవిష్కరణలు గావించి, విశేషాలను వివరించారు. "వసుమతీ వసుధాకరం" పేరుతో రాసిన సంస్కృత నాటకం, నాలుగు దశాబ్దాల నాటి సంస్కరణలపై వెలుగొంది ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రసారమై, సంస్కృత భారతిలో ప్రచురితమైంది. "వింశతి శతా బ్దీయ సంస్కృత కావ్యామృతం" లో భారత. దేశ వాసులకు సుపరిచితులైన, 20 మంది మహాకవుల సరసన స్థానాన్ని పొందారు. షోడశ్రీ అనే 16 మంది భారతీయ సంస్కృత కవుల పరిచయంలో, రాజన్న శాస్త్రి కవిత్వం ముద్రితంగా నిలిచింది. "నిబంధ రత్న సముచ్చయము", సరస్వత సుషమం, సూర్యోదయం, సాగరికా, సంవిద్, అమృతలతా, సంస్కృత శోధనా, సంస్కృత భారతి, మధురవాణి లాంటి అనేక పత్రికలలో వచ్చిన తమ రచనలను సంకలనం గావించారు. 3,500 శ్లోకాలతో కూడిన "ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం" క్రీస్తు శకం 930 నాటి, ప్రాచీన తాళపత్ర గ్రంథాల్ని, స్థానికులు పండితులు కశోజ్జల సదాశివ శాస్త్రికి సహకరించి, పరిష్కరించి, దేవస్థానానికి ప్రచురణార్థం అందజేశారు. లక్ష్మీ నరసింహ సుప్రభాతం, ప్రపత్తి, కాళేశ్వర స్తుతి, హరిహర స్తుతి లాంటి దేవత స్తుతులతో తమ కవిత మాధుర్యాన్ని రంగరించారు. తమ పాండిత్య ప్రతిభతో యావత్ దేశానికి బహుముఖీన సాహిత్య సేవలందించి, తెలంగాణ పూర్వ పండిత సంప్రదాయ వారసునిగా, ప్రతినిధిగా నిలిచిన కొరిడె రాజన్న శాస్త్రి, 2013 మార్చి 11న పాంచభౌతిక శరీరాన్ని త్యజించి, పర బ్రహ్మలీనులైనారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

IN THE COURT OF HON'BLE PRINCIPLE I ADDL SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DIST AT NEREDMET
I.A.NO. OF 2025
IN
O.S.No. 221 of 2025
Between:-
1. Sri Teegala Kiron Kumar Parthasarathy S/o.Partha Sarathy Prasad Teegala,54 Yrs, Private Service and R/o. 308, D.Block Vazhra Nirman Pushpak, Behind Karur Vysya Bank, Nizampet, Medchal-Malkajgiri District, TG.
2. Sri Praveen Kumar Teegala, S/o.Partha Sarathy Prasad Teegala, 52 Yrs Occu:Private Service and R/o.Plot No.37, Metro Land Mark, Country Club, Medchal, M-M District, TG.
... Plaintiffs
And
1. The Thahasildhar, Kapra Circle, ECIL X Roads, Kapra Mandal, Medchal-Malkajgiri District, TG.
2. All Concerned. ... Defendants
Cond-p...2
NOTICE
Please take notice that above named Petitioners have filed above suit for Declaration to declare the plaintiffs as legal heirs of late Partha Sarathy Prasad Teegala S/o. T.Pichaiah which stands posted on 12/06/2025 at 10.30 AM for appearance of Respondents / Defendants before the Hon'ble Court either in person or through a Counsel on the said date and time failing which, the matter will be decided exparte in their absence.
(By order of Court)
M/s. Ponnam DevaRaju Goud
B.A, LL.B., ADVOCATES,
Raja Gruha, 1-1-31/II Plot No.45-B, Saket Township, Phase-II Extension, West Lane Villas, Kapra Town & Mandal, Hyderabad, M-M District,TG-500 062, Ph.No. 9989143579, 9441739523

# సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి

- **నివాళులర్పించిన పలు పత్రికల ఎడిటర్లు జర్నలిస్టులు**
- **కష్టాల్లో కూడ కలం వదలలేదు, కుటుంబం దయనీయ స్థితిలో ఉంది ప్రభుత్వం ఆదుకోవాలి**
- **టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్1(నినాదం న్యూస్):** సీనియర్ జర్నలిస్టు, పాత్రికేయం దినపత్రిక ఎడిటర్ పెంటూకర్ శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దాదాపు పాతికేళ్ళుగా జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో పని చేసిన శ్రీనివాస్ గత కొంతకాలంగా సొంత పత్రికను నడుపుతున్నారు. శ్రీనివాస్ వయసు 54 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్లు. శ్రీనివాస్ కు మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంతాపం తెలియజేస్తూ నివాళులర్పించారు. ఆదివారం మల్కాజిగిరిలోని గౌతం నగర్ గల ఆయన నివాసం వద్ద శ్రీనివాస్ భౌతిక కాయంపై పుష్ప గుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య శ్రీనివాస్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. జర్నలిస్టుగా ఎంతో నైపుణ్యంతో చురుగ్గా పనిచేస్తున్న శ్రీనివాస్ ఆరు నెలల క్రితం హఠాత్తుగా స్పృహ కోల్పోయి పడిపోయారు. రక్తహీ నత కరణంగా శ్రీనివాస్ అనారోగ్యం క్షణించిందని, వైద్య చికిత్సలు చేయించి నప్పటికీ ఆయన ఆరోగ్యం మెరుగు పడలేదని, నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత రాత్రి చనిపోయారని కుటుంబసభ్యులు చెప్పారు. జర్నలిజమే ఊపిరిగా అదే వృత్తిని నమ్ముకుని దాదాపు పాతిళ్లుగా వివిధ పత్రికల్లో పని చేసి, ప్రస్తుతం తన సొంత పత్రిక 'పాత్రికేయం దిన పత్రికను నడుపుతున్నా రు. శ్రీనివాస్ అనారోగ్యానికి గురై చనిపోవడం బాధాకరమని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు. పాతికేళ్ళుగా కలాన్ని నమ్ముకొని జర్నలిస్టుగానే కొనసాగిన శ్రీనివాస్ జీవితంల అనేక కష్టాలమయం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తన వృత్తిని, సొంత పత్రికను నిరంతరంగా కొనసాగిస్తూ సమాజానికి సేవలందించారని మామిడి సోమయ్య తెలిపారు. శ్రీనివాస్ అకాల మరణం చాలా బాధాకరని పేర్కొంటూ, ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మామిడి సోమయ్యతో పాటు జర్నలిస్టులు పద్మారావు,యువశక్తి కృష్ణారెడ్డి, న్యూస్ భూమ్ మూర్తి, తెలుగు భావుట సత్యం, జగదీశ్వర్ రెడ్డి తదితరులు శ్రీనివాస్ భౌతిక కాయానికి నివాళులర్పించారు.

**శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి..**

పాతికేళ్ళుగా జర్నలిస్టుగా పని చేసి అనారోగ్యంతో చనిపోయిన శ్రీనివాస్ కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయమని, అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరారు. చాలాకాలం వివిధ పత్రికల్లో పని చేసి సొంత పత్రికను నడుపుతున్న శ్రీనివాస్ ఇన్నేళ్ళు ఏమీ సంపాదించుకోలేదని, పైగా పత్రిక నిర్వహణ కోసం తన సొంతింటిని అమ్ముకుని అద్దె ఇంట్లో ఉంటున్నారని తెలిపారు. సమాజం కోసం జర్నలిస్టుగా అంకిత భావంతో పని చేసిన శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు.

Protium
ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫీస్ ఆఫ్ ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా సెక్షన్ 13(4) & అనుబంధం- IV ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) (SARFAESI యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా వ్యవహరించబడును)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : అక్టోబర్ 14, 2024తో** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: భాగ్య లక్ష్మి కిరాణం మరియు జనరల్ స్టోర్, యజమాని : ధీరావత్ సుశీల మరియు సహ-రుణగ్రహీతలు : 1) ధీరావత్ సుశీల, 2) రెడ్యా నాయక్ ధీరావత్, 3) లక్ష్మీనర్సింహా స్వామి కిరాణం జనరల్ స్టోర్స్** వారికి చెందిన **రుణ ఖాతా నెం.GS012EEL1933194** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేదీ : 08 అక్టోబర్, 2024 నాటికి రూ.22,22,375.14 (రూపాయలు ఇరవై రెండు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల డెబ్బై ఐదు మరియు పైసలు పద్నాలుగు మాత్రమే)**ను తదుపరి వడ్డీ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున గౌ॥ అదనపు సీనియర్ సివిల్ జడ్జి-కం- 2వ అదనపు చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, కుషాయిగూడ వారు కేసు నెం.58/2025 ప్రకారం మెస్సర్స్ అనిత ప్రభును అడ్వకేట్ కమీషనర్‌గా నియమించి సదరు చట్టంలోని సెక్షన్ 14 క్రింద వారికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ లొకేషన్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవలసిందిగా తేదీ : 15.03.2025తో ఉత్తర్వు జారీ చేశారు. కావున సదరు ఉత్తర్వును అమలు చేస్తూ క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి/ తనఖా ఆస్తిని మెస్సర్స్ అనిత ప్రభు తేదీ : 29.05.2025న భౌతికంగా స్వాధీనము చేసుకొని మరియు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూర్డ్ ఆస్తి/ తనఖా ఆస్తిని తేది : 29.05.2025న భౌతికంగా స్వాధీన పరిచినారు. తదుపరి ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ వారు రావల్సిన బకాయి వసూలు కొరకు బహిరంగ వేలము ద్వారా అమ్ముటకు ప్రాసెస్ చేసినారు. ఆస్తిపై ఎటువంటి రుణములు లేవని మరియు క్లియర్ టైటిల్ కలదని మరియు ఎటువంటి కోర్టు/ ట్రిబ్యునల్ ద్వారా జారీ చేసిన స్టే/ ఇంజక్షన్ ఆర్డర్ లేవని సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ వారు దిన పత్రికలలో ఈ ప్రకటన జారీ చేసి అవసరమైనప్పుడు చర్య తీసుకొనుచు సదరు ఆస్తిపై ఆసక్తి గల వారిని పాల్గొనవలసిందిగా ప్రజానీకమునకు కోరడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది : 08 అక్టోబర్, 2024 నాటికి రూ.22,22,375.14 (రూపాయలు ఇరవై రెండు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల డెబ్బై ఐదు మరియు పైసలు పద్నాలుగు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ:
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పకీర్‌టెక్యా గ్రామం & గ్రామపంచాయతి వద్ద ఘన్‌పూర్, గ్రామకంతంలో ఇం.నం. 3-76 (పిటిఐఎన్ నం./ అసెస్‌మెంట్ నం. 321004300373) ఆవరణములో 170 చ.అ.లు లేదా 142.12 చ.మి.ల. విస్తీర్ణంలో 1350 చ.అ.ల. ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్ కలిగిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఇం.నం.3-47తో బి. సునీత **దక్షిణం:** రేణుక గృహము, **తూర్పు:** ఇం.నం.3-69/ఎ తో డి. అనిల్ కుమార్, **పడమర:** 25' వెడల్పు రోడ్డు.

**స్వాధీనత తేది: 29 మే, 2025** సం/- అధీకృత అధికారి
స్వాధీనత ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

# డీఈఓ కార్యాలయంలో అమలు కాని స.హ చట్టం

- **ఆర్‌టీఐ దరఖాస్తులకు రికార్డులు పెట్టని వైనం**
- **స.హ చట్టంపై అవగాహన లేని అధికారులు**
- **దరఖాస్తులు ఫుల్.. పరిష్కారం నిల్**
- **కార్యాలయంలో కొరవడిన డీఈఓ పర్యవేక్షణ**






**వనపర్తి ప్రతినిధి, జూన్ 1 (నినాదం న్యూస్) :** వనపర్తి డీఇఓ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005 అమలు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న పనులు, నిధులు విడుదల, ఖర్చుల వివరాలు, ఉద్యోగస్తుల విధులు, జీతభత్యాలు తదితర విషయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలన్న ఉద్దేశంతో సమాచార హక్కు చట్టం-2005 ను తీసుకొచ్చింది. ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న పనుల వివరాలను ప్రజలు సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 6(1) క్రింద దరఖాస్తు చేసి సమాచారం అడిగినప్పుడు సమాచార అధికారి నెల రోజుల్లో దరఖాస్తుదారినికి సమాచారం ఇవ్వాలి. కానీ సమాచారం ఇస్తే కార్యాలయంలో జరుగుతున్న అవినీతి ఎక్కడ బయటపడుతుందోనని కొందరు అధికారులు దరఖాస్తులకు సమాచారం ఇవ్వకుండా నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. నెల రోజుల్లో సమాచారం రాకుంటే అదే కార్యాలయ అప్పిలేట్ అధికారికి సెక్షన్ 9(1) క్రింద దరఖాస్తు చేసుకోవాలి. ఆ కార్యాలయం నుండి రెండు నెలలైనా సమాచారం రాకుంటే మూడు నెలల తర్వాత రాష్ట్ర సమాచార కమిషన్ హైదరాబాదు కు 19(3) క్రింద సమాచారం ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకొని అడిగిన సమాచారాన్ని ఉచితంగా ఇప్పించాలని, దీంతో పాటు నష్టపరిహారం కూడా ఇప్పించాలని ఫిర్యాదు చేయవచ్చు. కానీ సమాచారం ఇవ్వని అధికారులపై రాష్ట్ర సమాచార కమిషన్ కు ఫిర్యాదు చేస్తే చర్యలు తప్పవని తెలిసి కూడా అధికారులు స.హ చట్టాన్ని పట్టించుకోవడం లేదు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలయ్యేందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యాలయ అధికారులచే ప్రజా సమాచార అధికారి, సహాయ సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, హోదా, సెల్ నెంబర్లు తో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేశారు. కొన్ని కార్యాలయాల్లో బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, కొన్ని కార్యాలయాల్లో బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు మారినప్పుడు కొత్త అధికారుల పేర్లు ఆ బోర్డులో చేర్చకుండా చట్టాన్ని నీరుగారుస్తున్నారు.

**డీఈఓ కార్యాలయంలో అమలు కానీ స.హ చట్టం**

వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం అమలు కావడం లేదు. ఈ కార్యాలయంలో సమాచార అధికారులను ఏర్పాటు చేసి స.హ చట్టం బోర్డును కార్యాలయం బయట ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం జనవరి నుండి మే నెల వరకు ఈ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం కింద 41 దరఖాస్తులు వచ్చాయి. అందులో 5 దరఖాస్తులకు మాత్రమే దరఖాస్తుదారులు అడిగిన సమాచారాన్ని పంపించారు. మిగతా దరఖాస్తులకు సమాచారం ఇవ్వకుండా కార్యాలయంలో పెండింగులో పెట్టుకున్నారు. వనపర్తి జిల్లా నూతనంగా ఏర్పడిన తర్వాత డీఇఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుండి 2024 డిసెంబర్ వరకు స.హ చట్టం క్రింద డీఇఓ కార్యాలయానికి వచ్చే దరఖాస్తుల కోసం రికార్డులు ఏర్పాటు చేయలేదు. ఈ కార్యాలయానికి ఆర్టీఐ కింద వచ్చే దరఖాస్తులను రికార్డులో రాసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న వ్యక్తి పేరు, అడ్రసు, ఫోన్ నెంబరు రాసుకొని నెలరోజుల లోపల అడిగిన సమాచారాన్ని దరఖాస్తుదారునికి పంపించాలి. అప్పుడు కూడా దరఖాస్తుదారునికి పంపించే జిరాక్సులు, తేదీ, తదితర వివరాలు రికార్డులో రాయాల్సి ఉంటుంది. కానీ స.హ చట్టం కింద వచ్చిన దరఖాస్తుల కోసం రికార్డుల నిర్వహణ చేయకుండా సమాచార అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఈ కార్యాలయం నుండి సమాచారం ఇవ్వకుంటే రాష్ట్ర సమాచార కమిషన్ కు ఫిర్యాదు చేసి ఉంటే అక్కడి నుండి ఈ కార్యాలయ అధికారులకు ఏమైనా నోటీసులు వచ్చాయా.. అనే వివరాలు కూడా లేకుండా పోయాయి.

**చట్టంపై అవగాహన లేని అధికారులు**

ఈ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం అమలు పరిచేందుకు పౌర సమాచార అధికారిగా కవిత, సహాయ సమాచార అధికారి శ్రీనివాస్, అప్పిలేట్ అధికారిగా అబ్దుల్ ఘని లను నియమించారు. ఈ అధికారులు సమాచార హక్కు చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి. దరఖాస్తుదారుడు సమాచారం కోసం దరఖాస్తు చేస్తే ఎన్ని రోజుల్లో ఇవ్వాలి, ఒకవేళ పని ఒత్తిడిలో సమాచారం ఇవ్వకుంటే దరఖాస్తుదారుడు అప్పీల్ చేసుకున్న సమయంలోనైనా సమాచారం వెతికి ఇవ్వాలి. అడిగిన సమాచారాన్ని ఇవ్వకుంటే రాష్ట్ర సమాచార కమిషన్ తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలి. సహ చట్టం సెక్షన్లు, కాల పరిమితి, శిక్షలు, జరిమానాలు, ఏ సమాచారం ఇవ్వాలి, ఏ సమాచారం ఇవ్వకూడదో సమాచార అధికారులు అవగాహన కలిగి ఉండాలి. సమాచార అధికారులుగా ఉన్న వ్యక్తులకు శిక్షణ ఇచ్చి స.హ చట్టంలో ఎటువంటి సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు అయితే అవినీతి, అక్రమాలు చేసేందుకు ఆస్కారం లేకుండా ఉంటుంది. చేసిన పనుల్లో జవాబుదారీతనం, పారదర్శకత ఉంటుంది. చట్టంపై అవగాహన లేకపోవడంతో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. డీఈఓ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం కింద ఎన్నో దరఖాస్తులు వస్తున్న పరిష్కారం మాత్రం కావడం లేదు. ఈ కార్యాలయంలో ఆర్టీఐ దరఖాస్తులు తీసుకోవడమే తప్పా..తిరిగి సమాచారం ఇవ్వడంతో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ కార్యాలయంలో జరుగుతున్న పనులు, అధికారుల విధులు, నిర్వహిస్తున్న తీరు, స.హ చట్టం కింద వస్తున్న దరఖాస్తులు, పరిష్కార మార్గాలు, అధికారుల సమయపాలన తదితర విషయాలపై డీఈఓ పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో డీఈఓ గా పనిచేస్తున్న అబ్దుల్ ఘని వనపర్తి డీఇఓ గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రెగ్యులర్ డీఈఓ లేకపోవడంతో ఈ కార్యాలయ అధికారుల వ్యవహార శైలి మారడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

**స.హ చట్టం అమలుపై కలెక్టర్ స్పందించాలి**

వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం అమలు తీరుపై జిల్లా కలెక్టర్ స్పందించాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స.హ చట్టం బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, బోర్డులు ఏర్పాటు చేసిన అధికారుల పేర్లు రాయకపోవడం, బదిలీ అయిన అధికారుల స్థానంలో కొత్త వారి పేర్లు రాయకపోవడం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకుంటే అడిగిన సమాచారాన్ని అధికారులు ఇవ్వకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. దరఖాస్తు చేసుకొని నెల రోజులు గడిచిన, అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసిన, రాష్ట్ర సమాచార కమిషన్ కు ఫిర్యాదు చేసిన జిల్లా స్థాయి అధికారులు స్పందించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కలెక్టర్ స్పందించి వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిగేటట్టు చూడాలని పలువురు కోరుతున్నారు

RASI REFRACTORIES
రాశి రిఫ్రాక్టరీస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ & కార్పొరేట్ ఆఫీస్: ఇం.నెం. 15-1-145/9, కోదండరాంనగర్, శారద టాకీస్ దగ్గర, సరూర్‌నగర్, హైదరాబాద్-500060. ఇ-మెయిల్: marketing@raasi.in, CIN: L26920TG1981PLC003339
31 మార్చి, 2025 నాటికి సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల (స్టాండ్‌ఎలోన్) సంగ్రహం (రూ. లక్షలలో)

| క్ర.సం. | వివరములు | స్టాండ్‌ఎలోన్ | | | | |
|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సర ముగింపు | |
| | | 31-03-2025 | 31-12-2024 | 31-03-2024 | 31-03-2025 | 31-03-2024 |
| | | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ అయినవి |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 1,246.49 | 282.87 | 1,335.24 | 3,672.88 | 4,039.64 |
| 2 | నికర లాభము/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్ను మరియు మినహాయించబడిన ఐటములకు ముందు) | 221.50 | (228.43) | (8.18) | 3.99 | 23.40 |
| 3 | నికర లాభము/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు ముందు (మినహాయించబడిన ఐటముల తరువాత) | 221.50 | (228.43) | (8.18) | 3.99 | 23.40 |
| 4 | నికర లాభము/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్ను తరువాత (మినహాయించబడిన ఐటముల తరువాత) | 227.02 | (228.43) | (1.94) | 8.91 | 29.63 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | 227.02 | (228.43) | (1.94) | 8.91 | 29.63 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్కటి రూ. 10/-ముఖవిలువ) | 47.13 | 47.13 | 47.13 | 47.13 | 47.13 |
| 7 | ఒక వాటాకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-) (కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన ఆపరేషన్స్ కొరకు) | | | | | |
| | బేసిక్ & డైల్యూటెడ్ | 4.82 | (4.85) | (0.04) | 0.19 | 0.63 |

గమనికలు:
పైన తెలిపిన వివరణాత్మక ఆర్థిక ఫలితాల నమూనాను సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్ వద్ద దాఖలు చేయడమైనది. ఈ ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com లో లభించును.


బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
సం/-
కొండా వెంకన్న
ప్రదేశము: హైదరాబాద్ డైరెక్టర్
తేది: 30.05.2025 DIN: 07957786



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ప్రజల ఆశలు ఆకాంక్షలు అమలుకు నోచుకోలేదు. గత పదకొండు ఏండ్ల కాలంగా కొంత మంది పాలకులకు ప్రయోజనం తప్ప ప్రజలకు ఒరిగింది ఏమి లేదని ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం కాప్రా కమలానగర్ సిపిఎం కార్యాలయంలో కోల జనార్దన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ సంఘాల నాయకులు, సామాజిక, ప్రజాసంఘాల నాయకులు, పాల్గొన్నారు.

**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్1(నినాదం న్యూస్)**

# వేములవాడలో కొనసాగుతోన్న కోడెల మృత్యు ఘోష : స్పందించిన కలెక్టర్



**వరంగల్, జూన్ 1 (నినాదం న్యూస్) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో కోడెల మృతుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఆదివారం తాజాగా మరో అయిదే కోడెలు మృతి చెందాయి. గత మూడు రోజుల్లో 18కి పైగా కోడెలు మృతి చెందడంపై స్థానికంగా కలకలం రేగుతోంది. ఈ వ్యవహారంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ సందీప్ స్పందించారు. కోడెల సంరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆలయంలో మొత్తం 1250 కోడెలు ఉండగా.. వాటిలో 300ను రైతులకు పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు ఈ కోడెల మృతిపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతోన్నాయి. మృతి చెందిన కోడెలను గుట్టు చప్పుడు కాకుండా తీసుకు వెళ్లి.. మూలవాగులో ఖననం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదీకాక.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గోశాలలోని కోడెలకు మరణిస్తున్నాయని వారు విమర్శిస్తున్నారు. ఇక వాటిలో చాలా కోడెలకు ట్యాగ్‌లు సైతం లేవని వారు వివరించారు. దీంతో గోశాలలో ప్రస్తుతం ఎన్ని కోడెలు ఉన్నాయి.. మరెన్ని మరణించాయనే విషయాన్ని సైతం అధికారులు స్పష్టంగా చెప్పడం లేదని సందేహం వ్యక్తం చేశారు. వేములవాడలో కొలువు తీరిన రాజరాజేశ్వర స్వామి వారికి ప్రతి నెల దాదాపు 100కి పైగా కోడెలను భక్తులు మొక్కులుగా చెల్లించుకుంటారని స్థానికులు గుర్తు చేస్తున్నారు. అలా వచ్చిన కోడెలను గోశాలలోని దాదాపు 11 షెడ్లలో ఉంచుతారని చెప్పారు. కానీ ఇటీవల కాలంలో గోశాలలో వరుసగా కోడెలు మృతి చెందుతున్నాయని చెప్పారు. పశు వైద్యులు సైతం అందుబాటులో లేకపోవడంతో ఈ తరహా ఘటనలు చోటుచేసుకొంటున్నాయనే వాదన వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో గోశాలలోని కోడెలను స్వచ్ఛందంగా రైతులకు అందజేయాలని దేవస్థానం అధికారులు నిర్ణయించారు. మరోవైపు రాజన్న దేవస్థానంలోని గోశాలలో కోడెల మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. కోడెలను సంరక్షించేందుకు చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గోశాలలను ఆధునీకరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు.

# సెక్స్ వర్కర్లకు కనీస మానవ హక్కులు వర్తిస్తాయా !

## 02 జూన్ "అంతర్జాత సెక్స్ వర్కర్స్ దినం" సందర్భంగా

సక్స్ వర్కర్స్ లేదా వ్యభిచార వృత్తి చేసే అభాగ్య మహిళలను నీచంగా, అత్యంత చులకనగా చూస్తున్నది నేటి పౌర సమాజం. సెక్స్ వర్కర్లకు కనీస గౌరవం, మర్యాద, భద్రత, మానవ హక్కులు లేని సమాజంలో మనం ఉన్నాం. రెండు పూటల రెండు ముద్దలు తినడానికి పడుపు వృత్తి ఊబిలోకి లాగేయపడతారు మహిళలు. వేశ్య వాటికలు విటులకు మాత్రమే శారీరక సుఖాలను అందించే కేంద్రాలు. పువ్వును నలిపేస్తూ రాక్షస ఆనందాన్ని పొందే మహానుభావులు ఉన్న సమాజంలో వ్యభిచారం కొనసాగుతూనే ఉంటుంది. తమను తాము పోషించుకోవడానికి వేరే మార్గాలు లేకపోవటంతో పడుపు వృత్తి ఊబిలో చిక్కిన వారే అధికంగా ఉన్నారు. విడాకులు తీసుకున్న మహిళలు, సమాజ ఆదరణ కోల్పోయిన వారు, కుటుంబాల నుంచి వెలి వేయబడిన మహిళలు, బలవంతంగా ఈ వృత్తిలోకి లాగబడిన మహిళలు లేదా కౌమార యువతులు వ్యభిచారమే ఒక వృత్తిగా ఒళ్లును అమ్ముకొని, అయిష్టంగా, మరో మార్గం లేక కొనసాగుతున్నారు. సెక్స్ వర్కర్ల వృత్తి వల్ల హెచ్ఐవి-ఎయిడ్స్‌తో పాటు ఇతర సుఖ వ్యాధులు విస్తరిస్తున్నాయి.

**సెక్స్ వర్కర్స్ హక్కుల పోరాటానికి 50 ఏండ్లు:**

ప్రపంచ చరిత్రలో సెక్స్ వర్కర్స్ హక్కుల పోరాటానికి 50 ఏండ్లు నిండాయి. 02 జూన్ 1975న ఫ్రాన్స్‌లోని లయాన్ ప్రాంత సెయింట్-నిజియర్ చర్చ్ వద్ద సెక్స్ వర్కర్లు ఏకమై తమ భద్రత, గౌరవం, మర్యాద, శ్రామిక హక్కులు, కనీస మానవ హక్కుల కోసం 8-రోజుల పాటు ఆందోళన చేపట్టడం కారణంగా వేశ్యల సమస్యల పట్ల ప్రపంచ దేశాలు ఆలోచించడం ప్రారంభించాయి. ఈ సంఘటనను గుర్తుగా ప్రతి ఏట 02 జూన్‌న "అంతర్జాతీయ సెక్స్ వర్కర్స్ దినం(ఇంటర్నేషనల్ సెక్స్ వర్కర్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. సెక్స్ వర్కర్లు కూడా సామాన్య మనుషులే అని, అయిష్టంగా బతకడం కోసం అంటూ పడుపు వృత్తిలోకి దిగాల్సి వచ్చిందని, వారికి కూడా మానవ హక్కులు ఉంటాయని గమనించాలి. వేశ్యల పట్ల నీచమైన భావనలు, ఆ వృత్తి పట్ల అసహ్యకర ఆలోచనలను కలిగి ఉన్న పౌర సమాజం, ఆ వృత్తిలో నలుగుతున్న మహిళల పట్ల కనీస గౌరవం చూపించడం, వారికి అవగాహన కల్పించడం, వారి ఆరోగ్యానికి రక్షణ గొడుగులు పట్టడం, వారి పిల్లలకు కనీస అవసరాలు తీర్చడం జరగాలి.

**భారత్‌లో భారీ లౌంగిక వాణిజ్య పరిశ్రమ:**

భారత దేశంలో షరతులతో కూడిన పరిమిత స్థాయి వ్యభిచారం చట్టబద్ధమైనదే అయినప్పటికీ వేశ్యా గృహాల కోరడం, వాటిని స్వంతం చేసుకోవడం, నిర్వహించడం, హోటల్‌లో వ్యభిచారం, పిల్లల వ్యభిచారం, పింపింగ్, పాండరింగ్, క్రాలింగ్ లాంటివని మాత్రం చట్టవిరుద్ధం. 2016 వివరాల ప్రకారం భారత్‌లో దాదాపు 6,57,829 మంది వేశ్యలు ఉన్నారని, వీరిలో 35 శాతం వరకు 18 ఏండ్ల లోపు యువతులు ఉండవచ్చని అంచనా. ఇతర అనధికారిక అంచనాల ప్రకారం మరో 3 మిలియన్ల మంది సెక్స్ వర్కర్లు ఉన్నారని తెలుస్తున్నది. 1997 నుంచి 2004 మధ్యలో వేశ్యల సంఖ్య 50 శాతం పెరిగినట్లు తెలుస్తున్నది. ప్రపంచంలోనే అతి పెద్ద వాణిజ్య లైంగిక పరిశ్రమగా పరగణించబడుతూ బహుళ బిలియన్ డాలర్ల విలువైనదిగా గుర్తించబడుతున్నది. ఇది సెక్స్ టూరిజంలో కూడా అమితంగా ఆకర్షిస్తున్నది. వ్యభిచార వృత్తిని ప్రభుత్వాలు క్రమంగా తగ్గించడానికి కృషి జరగాలని, పడుపు వృత్తి ఎన్నటికీ సమాజ గౌరవాన్ని పొందలేదని, కనీసం వారి తర్వాత తరం అయినా సన్మార్గంలో నడవడానికి తగు చేయూతను అందించాలని కోరుకుందాం, సెక్స్ వర్కర్లు లేని సమాజాన్ని నిర్మిద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037**

# రాజుకున్న తెలంగాణ తల్లి విగ్రహ వివాదం : పాలకుర్తిలో ఉద్రిక్తత

**పాలకుర్తి, జూన్ 1 (నినాదం న్యూస్) :**రెండు రోజులుగా పాలకుర్తిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ తల్లి విగ్రహ గద్దె నిర్మాణ వివాదం రాజుకుంది. బీఆర్ఎస్ కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఆధిపత్య పోరు సాగింది. కాంగ్రెస్ నాయకులు పోలీసుల అండతో గూండాయిజం చేస్తూ రాత్రికి రాత్రే గద్దె నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ప్రతిగా బీఆర్ఎస్ శ్రేణులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉషా దయాకర్‌రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ర్యాలీగా పోలీస్‌స్టేషన్‌కు వస్తుండగా వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. తోపులాట జరిగింది. పార్టీ శ్రేణులు ప్రతిఘటించారు. ఈ క్రమంలో ఉషా దయాకర్‌రావు కొంత అస్వస్థతకు గురైంది. అయినా పోలీసులు అడ్డుకోవడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆవేశంతో రగిలిపోయారు. పోలీసు జులుం నశించాలి..పోలీసులు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ గుండాయిజం నశించాలి అంటూ నినాదాలు చేశారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల్లా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డాయి. పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ఉషా దయాకర్‌రావు నిలదీయడంతో చివరకు పోలీసులు బీఆర్ఎస్ శ్రేణులను విడిచి పెట్టడంతో స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్ ఎదుట నినాదాలు చేశారు. పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఉషా దయాకర్‌రావు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హనుమండ్ల ఝాన్సీరెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఘనంగా లచ్చిరాం నాయక్ వర్ధంతి



మహేశ్వరం, జూన్1 (నినాదం న్యూస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శుభ పారడైజ్ కాలనీలో గిరిజన నాయకుడు సభావత్ లచ్చిరాం నాయక్ వర్ధంతి వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు వినోద్ కుమార్, రాజేష్ నాయక్ అన్నారు. ఆదివారం వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని రాజేశ్వరి రాము నాయక్ ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... లచ్చిరాం నాయక్ పరిపూర్ణ నాయకుడని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేదని ఆయన ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డారన్నారు. నాయక్ సేవలు మరువలేనివని, నాయక్ పాలనలో సురక్షితం కోసం ప్రజలు భావించారన్నారు. ఆయన ఆశయాల సేవలను గిరిజన సోదరులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోపాల్ నాయక్, పాండు నాయక్, చంద్రకళ జగదీష్, శ్రీను నాయక్ జ్యోతి, అడ్వైజరీ కమిటీ మెంబర్ ముని లాల్ నాయక్, పవన్ కుమార్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన బొగ్గుల వెంకటరామిరెడ్డికి సన్మానం

- ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే రామదాసు నాయక్



వైరా, జూన్ 1 (నినాదం న్యూస్): వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్స్ & వర్క్ ఇన్స్పెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ బొగ్గుల వెంకటరామిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. అభినందన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు,గృహ నిర్మాణ సంస్థ యూనియన్ రాష్ట్ర నాయకులు ఉద్యోగులు. రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి పాల్గొని. పదవి విరమణ పొందిన బొగ్గుల వెంకటరామిరెడ్డి పద్మావతి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రాష్ట్ర యూనియన్ నాయకులు మాట్లాడుతూ. గృహ నిర్మాణ సంస్థ లో బొగ్గుల వెంకటరామిరెడ్డి వర్క్ ఇన్స్పెక్టర్ గా అసిస్టెంట్ ఇంజనీర్ గా 41 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి గృహ నిర్మాణ శాఖ యూనియన్ కు పేదలకు సేవలు అందించటం అభినందనీయమని అన్నారు.దాంతోపాటు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గువ్వా రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరావు, పొంగులేటి క్యాంప్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయులూరి వెంకటేశ్వర రెడ్డి,పంచాయతీరాజ్ శాఖ ఎస్సీ వెంకట్ రెడ్డి, కంది రవీందర్ రెడ్డి, ఆర్ డ బ్ల్యూ ఎస్సీ శేఖర్ రెడ్డి, యూనియన్ నాయకులు కే వెంకన్న, లింగయ్య గౌడ్, భాస్కర్ రెడ్డి, ఏపీ యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ కుమార్, రోశయ్య, పోతురాజు శ్రీను చౌదరి ఆలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్ర రాజశేఖర్, కట్ల రంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి,లైన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ మురళి కృష్ణ, లగడపాటి ప్రభాకర్, కట్టా కృష్ణార్జున రావు, గృహ నిర్మాణ సంస్థ యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యోగ పదవి విరమణ సహజం



అల్వాల్, జూన్ 1( నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో కుషాయిగూడ డిపో లో ఉద్యోగ పదవీ విరమణ మహోత్సవం నిర్మించారు. డిపో మేనేజర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ డిపోలో ఎన్నో సంవత్సరాలుగా ఏళ్లుగా ఏడీసీలు డ్రైవర్లు కండక్టర్ సీనియర్ డ్రైవింగ్ విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ అయినటువంటి విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ అవుతున్న సందర్భంగావారికి ఘనంగాసత్కరించివీడ్కోలు పలికారు. సమస్త సేవాపురంలో సుదీర్ఘకాలంలో మీరు పోషించిన పాత్ర అభినందనీయం సామాన్య ప్రజలకుకూడాసేవచేయడం భాగ్యం మీకు దక్కింది అన్నారు. జీవితం ఉద్యోగ విరమణ తర్వాత మీరు ప్రారంభించబోయే నూతన అధ్యయనంలో కూడా ఆనందంగామధురానుభూతులుగా ఆస్వాదించాలి సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సంస్థ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.పి. రాజమహేందర్ రెడ్డి మాట్లాడుతూ జీవితం అనేది ఓ ప్రయాణం, ఉద్యోగం అనేది ఆ ప్రయాణంలో ఒక దశఇప్పుడు మీరు విశ్రాంతి వైపు అడుగులు వేస్తున్నప్పటికీ,మీ సేవల స్ఫూర్తి మాత్రం ఇంకా ప్రయాణిస్తుందిమన హృదయాల్లో, మన స్మృతుల్లో.శ్రమ అది కర్మ. కర్తవ్యబద్ధత - అది ధర్మ.ఈ రెండింటినీ మీరు జీవితమంతా పాటించారన్నారు. పిఆర్ఎం రెడ్డిని గజమాలతో సత్కరించి ప్రభాకర్ కండక్టర్ పరశురాములు డ్రైవర్ సురేందర్ డ్రైవర్ వెంకటేష్ కండక్టర్ మచ్చ బాబు గౌడ్ కండక్టర్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు శాలువాలతో పూలమాలతో సత్కరించడం జరిగింది.ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు పిఆర్ఎన్ రెడ్డి ఏడీసీ సివిరెడ్డి ఎడిసి హనుమంతరావు ఎడిసి మల్లికార్జున్ ఎంసీ సత్యనారాయణ డ్రైవర్ రాంప్రసాద్ డ్రైవర్ సరస్వతి కండక్టర్ పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మహేష్ కుమార్ , రిటైర్డ్ ఉద్యోగులు కండక్టర్లు డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు పోటు ప్రసాద్ స్మారక స్తూపావిష్కరణ



ఖమ్మం,జూన్ 01(నినాదం న్యూస్): అమరజీవి భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ స్మారక -స్తూపావిష్కరణ సోమవారం 10 గంటలకు నిర్వహించనున్నట్లు సిపిఐ ఖానాపురం హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ నేడొక ప్రకటనలో తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు కమ్యూనిస్టులో పనిచేసి పలు ఉద్యమాలకు నాయకత్వం వహించిన పోటు ప్రసాద్ స్మారక స్తూపాన్ని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ శాసన సభ్యుడు పువ్వాడ నాగేశ్వరరావు ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి -సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, నగర కార్యదర్శి ఎస్కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లైమెంట్, మహ్మద్ సలాం, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ తదితరులు పాల్గొంటారని గాంధీ తెలిపారు.

**హవేలీ మహాసభ :**

ఖానాపురం హవేలీ ఏరియా సిపిఐ మహాసభ ఈనెల రెండున సోమవారం ఉదయం 11 గంటలకు పాత -మమత మెడికల్ కళాశాల రోడ్డులోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో జరుగుతుందని ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# ఆటలతోనే మానసికోల్లాసం

- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, జూన్01(నినాదం న్యూస్): ఆటలు ఆడడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పెంపొందుతాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రులు స్వర్గీయ వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ఖమ్మం వర్తక సంఘం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన నేషనల్ ఛాంపియన్ షిప్ -2025 కరాటే పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కరాటేను కూడా క్రీడలలో భాగంగానే చూడాల్సి ఉంటుందని,ఇందులో బాగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎంతో మంది కీర్తి గడించిన వారున్నారన్నారు.చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని,శ్రద్ధ చూపాలని, ఇందులో కూడా చక్కని భవిష్యత్తు ఉందని విద్యార్థులకు ఉద్బోధ చేశారు.ఖమ్మంకు చెందిన పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన షూటింగ్ లో విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.మేఘన, సానియా మీర్జా,నిఖత్ జరీనా వంటి ప్రముఖ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని బాలికలు ఆయా క్రీడల్లో రాణించాలని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.కరాటే నేర్చుకోవడం చాలా మంచిదని స్వీయరక్షణకు ఇది దోహదపడుతుందని చెప్పారు.కరాటేలో సుదీర్ఘ అనుభవం గడించిన, వివిధ పోటీలలో విశేష ప్రతిభ చూపి ఎన్నో మెడల్స్ సాధించిన జల్లెల శ్రీనివాసరావు సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే-డూ అకాడమీ ఇండియా పేరుతో,మా తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏటా హైదరాబాద్, వరంగల్,ఖమ్మం నగరాలలో పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బాలబాలికల కరాటే పోటీలను కొద్దిసేపు తిలకించి వారిని మరింత ఉత్సాహపరిచారు,ప్రోత్సహించారు,పోటీలలో ప్రతిభ చూపిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి కే.మురళీమోహన్,సినీ హీరో రణధీర్,సినీ నిర్మాత తాజ్, ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకుడు తోట వీరభద్రం,పోలీస్ ఇన్స్పెక్టర్ స్వామి తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

## నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- వేడుకలలో రాజీవ్ యువ వికాసం యూనిట్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ
- అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వేడుకల నిర్వహణపై వివరాలు వెల్లడించిన కలెక్టర్



ఖమ్మం, జూన్01(నినాదం న్యూస్): జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాయంత్రం 4-00 గంటలకు జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్వహించు వేడుకలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2న సాయంత్రం నాలుగు గంటలకు జిల్లాలోని ప్రతి నియోజక వర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుగుతాయని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో రాణి ఫంక్షన్ హాల్, వైరా నియోజకవర్గంలో మధిర రోడ్డులోని కమ్మవారి కళ్యాణ మండపం, మధిర నియోజకవర్గ పరిధిలో రిక్రియేషన్ క్లబ్, ఖమ్మం నియోజకవర్గంలో శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం, పాలేరు నియోజకవర్గం పరిధిలో టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ నందు వేడుకలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించి వేడుకల నందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే తన సందేశాన్ని అందిస్తారని, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మంజూరు చేసిన స్వయం ఉపాధి యూనిట్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని అన్నారు.అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో సాయంత్రం నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ప్రజలు, ప్రజాప్రతి నిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సభ్యులంతా సమిష్టిగా కలిసి అపార్ట్మెంట్ అభివృద్ధికి పాటుపడాలి

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్): మందాడి మాగ్నస్ అపార్ట్మెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు ఎల్లవేళాల అపార్ట్మెంట్ వాసులందరికి అందుబాటులో ఉంటూ, సమస్యలపై ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి అపార్ట్మెంట్ అభివృద్ధికి పాటుపడాలని, ఒక ఆదర్శవంతమైన అపార్ట్మెంట్ గా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనిపిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సూచించారు. ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మందాడి మాగ్నస్ అపార్ట్మెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన అపార్ట్మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో కలిసారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి, అభినదించారు. అనంతరం ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ మందాడి మాగ్నస్ అపార్ట్మెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మందాడి మాగ్నస్ అపార్ట్మెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు అపార్ట్మెంట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. మందాడి మాగ్నస్ అపార్ట్మెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అపార్ట్మెంట్ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అలాగ అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందాడి మ్యాగ్నస్ అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, వెంకట్, నాగరాజు, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా.. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం





చేవెళ్ల, జూన్ 01(నినాదం న్యూస్): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రాంగణంలో శనివారము రాత్రి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం సందర్భంగా శ్రీవారి కళ్యాణం చేపట్టారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు ప్రాంగణంలో శ్రీవారికి నేత్ర పూర్వంగా ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అర్చకులు, ధర్మకర్తలు శ్రీమాన్ నడాదూర్ వెంకటరాఘవన్ మరియు శ్రీమాన్ వెంకటనాథాచార్యులు (కీ?శే? నడాదూర్ కృష్ణమాచార్యులుగారి కుమారులు) కార్యనిర్వాహకులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే.. నిరుపేదల కలలు సాకారం





- శాసనసభ్యులు కాలే యాదయ్య

చేవెళ్ల జూన్ 01 (నినాదం న్యూస్): ఇందిరామ రాజ్యంలో పేద ప్రజల కలలు సాకారం అవుతాయని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజల వద్దకు పాలన అందించాలనే దృఢ సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్లకు చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి, భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోని ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల కలలు సాకారం అవుతాయని అన్నారు.అనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నవపేట్ మండలంలోని గంగ్యాడా, మొయినాబాద్ మండలంలోని మోడిపల్లి, వీరన్న పేట్ హిమాయత్ నగర్, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల కలలు సహకారం అవుతాయని, ప్రజల వద్దకు పాలన అందించాలని దృఢ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తూ, అనేక సంక్షేమ పథకాలను అమలు అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యా గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పాండు యాదవ్, ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు మధుసూదన్ గుప్తా, వెంకటేశం గుప్తా, లావణ్య శంకర్, జహంగీర్, పడాల ప్రభాకర్, రామచంద్రయ్య గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నరేందర్, పడాల జనార్దన్, శ్రీనివాస్ రెడ్డి, వినోద్, సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- హవేలీ మండల కమిటీ సభ్యులు గాలి అంజయ్య పిలుపు



ఖమ్మం, జూన్01(నినాదం న్యూస్): ఖానాపురం హవేలి: జూన్ 28 29 తేదీలలో సిపిఎం ఖానాపురం హవేలి కమిటీ రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని సిపిఎం ఖానాపురం హవేలీ మండలం కమిటీ సభ్యులు గాలి అంజయ్య పిలుపునిచ్చారు. ఆదివారం 13వ డివిజన్ శాఖ సమావేశం కోరిన్ని వెంకటి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గాలి అంజయ్య ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు సిద్ధాంత అవగాహన, పార్టీ నిర్మాణాన్ని పటిష్ట పరచుకోవడం కోసం ప్రతి సంవత్సరం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లుగానే ఈ నెలలో మండల స్థాయి, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖానాపురం హవేలి మండలం కమిటీ ఆధ్వర్యంలో జూన్ 28, 29 తారీఖులలో ఈ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయని ఈ తరగతులకు పార్టీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో పార్టీ సిద్ధాంతం, పార్టీ నిర్మాణం, పార్టీ కార్యక్రమం, తో పాటు రాజకీయ తీర్మానం, మతం మతోన్మాదం అనే అంశాలను బోధించడం జరుగుతుందని తెలిపారు. కార్యకర్తలు ప్రజల్లో ఎలా పని చేయాలి, స్థానిక సమస్యలను ఎలా గుర్తించాలి, గుర్తించిన సమస్యలపై ప్రజలను కదిలించి లోపోరాటాల రూపకల్పనకు ఈ తరగతులు ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ సభ్యులు వై నారాయణరావు, వై భారతి, కోరిన్ని వెంకటి, మన్నెం హనుమంతరావు, జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## దివంగత బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తా..

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, జూన్ 1 (నినాదం న్యూస్): సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రామంతపూర్ డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కమ్యూనిటీ హాల్ లో మ్యాటిక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో దివంగత నేత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి స్మారక ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు కు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మానవుడు ఆరోగ్యంగా ఉంటేనే అన్ని సాధించగలడు , ప్రతి మనిషి మంచి ఆహారం తీసుకొని వాకింగ్ ఎక్సర్సైజ్ చేసి ఆరోగ్యానికి కాపాడుకోవాలని, ప్రతి ఒక్కరూ ఈ ఫ్రీ మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్న, పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు ,బాబు యాదవ్ , బోసాని పవన్ కుమార్ చాంద్ పాషా, నరేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పామాయిల్ కూలీలకు రాష్ట్ర మంత్రి తుమ్మల తీపికబురు..

- పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్‌కు 50% రాయితీ...
- హార్టికల్చర్ ద్వారా దరఖాస్తు చేయాలన్న మంత్రి...



దమ్మపేట, జూన్ 1(నినాదం న్యూస్): పామాయిల్ కూలీలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు తీపి కబురు అందించారు. దమ్మపేట మండలానికి చెందిన పామాయిల్ కూలీలు ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పామాయిల్ గెలలు కోసేందుకు అవసరమైన ఫైబర్ హార్వెస్టర్ గడల కోసం విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర మంత్రి తుమ్మల హార్టికల్చర్ శాఖ ద్వారా దరఖాస్తు చేస్తే 50 శాతం రాయితీపై గడలు పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో పామాయిల్ కూలీలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బంగారు మైసమ్మ తల్లి జాతర

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో హాజరైన భక్తులు
- భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు



**కోదాడ (అనంతగిరి),జూన్ 1(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం గోల్ తండా గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన బంగారు మైసమ్మ తల్లి జాతరను ఆదివారం గ్రామస్తుల ఘనంగా నిర్వహించారు.ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే నీ జాతరకు ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా భక్తులు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా... ఆలయ పూజారి బానోతు రవి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చాలా ప్రాముఖ్యత గల దేవాలయం అని, కోరిన కోరికలను తీరుస్తుందని, జాతరకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి భక్తులు హాజరవుతున్న తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-22 ఏళ్ల తర్వాత కలుసుకొని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు**



**హుజూర్ నగర్, గరిడేపల్లి జూన్ 01(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం గడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించారు.22 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం తమకు విద్యాబుద్దులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు,రాకేష్, ఉపేందర్,జి.విజయ్,రమాదేవి, ఉమ,ఇతర విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**మల్హర్ మే (నినాదం న్యూస్):** మల్హర్ మండల కేంద్రం మల్లారం గ్రామంలో ఆదివారం రాత్రి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగన్నపేట మురళి తనయుడు లింగన్నపేట చైతన్య కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి సంబరాలు చేశారు ఇందులో మిత్రులు పాల్గొన్నారు అదేవిధంగా మురళీ మాట్లాడుతూ అకాల వర్షం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

### ఎన్ని ప్రభుత్వాలు మారినా

## పేదలకు అందని సంక్షేమ ఫలాలు

- ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు
- హుస్నాబాద్ ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు చంచల ఎల్లన్న






**హుస్నాబాద్ జూన్ 1 (నినాదం న్యూస్):** ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదంటూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేరుతో పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిరుపేదలకు న్యాయం జరగడం లేదంటూ హుస్నాబాద్ ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు చంచల ఎల్లన్న ఆరోపించారు. హుస్నాబాద్ మండలంలో మొత్తం 160 ఇండ్లు మంజూరు కాగా ఇందులో చాలావరకు వ్యవసాయ భూమి, ట్రాక్టర్, హార్వెస్టర్, కలిగిన అధిక ఆదాయ కుటుంబాలకే కేటాయించినట్లు తెలిపారు. అసలైన అర్హత కలిగిన పేదల్లోని నిరుపేదలకు ఏ మాత్రం వ్యవసాయ భూమిలేని రోజువారి కూలీలకు ఈ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంలో అధికార యంత్రాంగం విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా సంపన్న కుటుంబాలకు ఇల్లు ఇవ్వకుండా పేదలకు ఇచ్చేలా చూడాలని అధికారులకు పలుమార్లు విన్నవించామని అన్నారు. ఈ విధానం మారకుంటే స్వల్ప కాలంలోనే ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడి దాని ఫలితాన్ని అధికార పార్టీ అనుభవిస్తుందని ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు ఎల్లన్న హెచ్చరించారు.పోతారం (ఎస్)గ్రామంలో పోలు ఐలవ్వ అనే మహిళకు ఇల్లు జాగా ఉంది పేదలను అత్యంత నిరుపేద ఈమెకు ఇల్లు మంజూరు చేయకుండా పక్కన పెట్టారు.

## సంక్షేమ పథకాలు పేదవారికా? లేక పార్టీ కార్యకర్తలకా ?

- లబ్ధిదారుల ఎంపిక పునః సమీక్షించాలి
- బిజెపి నాయకుడు పృథ్వీరాజ్ గౌడ్



**భీమదేవరపల్లి జూన్ 1 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో తేడా లేదు అని అన్నారు.అధికార యంత్రాంగం నిజమైన అర్హులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలను ఇస్తున్నామని ఇది ప్రజా ప్రభుత్వం అని చెబుతు మండలంలోని 24 గ్రామాల్లో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరంగానే లబ్ధిదారుల ఎంపిక కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేపట్టడం అర్హులైన పేదలకు మొండిచేయి చూపి పేదలను పేదలుగానే వదిలేయడం ఎంతవరకు సమంజసం అవుతుంది అని దీనిపై దృష్టిసారించి లబ్ధిదారుల ఎంపికపై పునః సమీక్ష చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ డిమాండ్ చెయ్యడం జరిగింది.

# టీఎస్ యుటిఎఫ్ నిర్ణయం సంతోషకరం : ఎంఈఓ మేనక






**మంగపేట, జూన్ 01 ( నినాదం న్యూస్ ) :** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే భాధ్యతను టీఎస్ యుటిఎఫ్ తీసుకోవడం చాలా సంతోషకరమని మండల విద్యా శాఖ అధికారిణి పొదెం మేనక అన్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదును పెంచి, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగపేట మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం ప్రచార జాతా నిర్వహించారు. మంగపేట జడ్పీ పాఠశాల వద్ద మండల విద్యా శాఖ అధికారిణి పొదెం మేనక జెండా ఊపి ప్రచార జాతా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారిణి పొదెం మేనక మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే భాధ్యతను టీఎస్ యుటిఎఫ్ తీసుకోవడం చాలా సంతోషకరమని, ఈ కార్యక్రమాన్ని చేపట్టిన టీఎస్ యుటిఎఫ్ కార్యకర్తలను, నాయకులను అభినందించారు. ఈ ప్రచార కార్యక్రంలో పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజహితం కోసం ప్రభుత్వ బడిలో నమోదు పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచితంగా నాణ్యమైన విద్య అందుతుందని, మానవతా విలువలతో కూడిన విద్య దొరుకుతుందని అన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల మౌళిక సదుపాయాలతోపాటు, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు ఐ.ఎఫ్.టి ప్యానెల్స్ ను అన్ని పాఠశాలలకు సమకూర్చారని, ఉన్నత విద్యార్హతలు గల ఉపాధ్యాయులు ఉన్నారని, వారి సేవలు వినియోగించుకోవాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన ఊరిబడిలో మన పిల్లలను చేర్పించి మన బడిని మనమే కాపాడుకోవాలని కోరారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ప్రచార జాతా మంగపేట, కమలాపురం, బోర్ నర్సాపురం, చెరుపల్లి, తిమ్మంపేట, మల్లూరు, కొత్త మల్లూరు, చుంచుపల్లి, వాడగూడెం, రమణక్కపేట మీదుగా రాజుపేట వరకు నిర్వహించారు.టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.సమ్మయ్య, జిల్లా కోశాధికారి ములకాల వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి కొండ చెంచయ్య, కమలాపురం జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్ మంగపేట మండల అధ్యక్షులు జి.పురుషోత్తం, నాయకులు జి.శ్రీనివాస్, నరేష్, రమేష్, జోష్టనేశ్వర్, ప్రేమ్ కుమార్, కే.సారయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, రామనాథం, వేణు, విజయకుమారి, మంగవేణి, సతీష్ కుమార్, అస్మా బేగం, సునీత పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలి



**నర్సంపేట, జూన్ 1(నినాదం న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. ఖానాపురం మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ మండల అధ్యక్షులు రాదారపు అశోక్ అధ్యక్షతన సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాతూస్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటీసి ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కూడా సిద్ధంగా ఉండాలని రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.ప్రతి వార్డులలో అభ్యర్థులను ఎంపిక చేసి అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ముఖ్య నాయకులకు రాణా దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ ,జల్లి మధు గ, జిల్లా కౌన్సిల్ మెంబర్, మండల ఉపాధ్యక్షులు మండవ నరేష్, గోలి అరవింద్ రెడ్డి, కోడియాల యాకస్వామి, కోశాధికారి మండవ కనకదుర్గ గారు, కార్యదర్శులు అటికే సునీత- కుమారస్వామి, గోంది కిరణ్ ,బానోతు అనిల్ ,షేక్ ఖలీల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగా పరిరక్షణ వేదిక(ముస్లింల) మరిపెడ కమిటీ ఎన్నిక



**దోర్నకల్/మరిపెడ జూన్ 01 (నినాదం న్యూస్):** మున్సిపాలిటీ కేంద్రంలో హౌసింగ్ బోర్డ్ సీతారాంపురం రెహమానియ మస్జిద్ ఆవరణ లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి, హాజీ జహంగీర్ ఆధ్వర్యంలో ఆ వేదిక మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కమిటీ శనివారం ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు సయ్యద్ సర్వర్, మహమ్మద్ ఫైజ్ ఖాన్ సమక్షంలో మండల అధ్యక్షుడు గా అఫ్సర్(ఫ్రూట్స్) ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ అప్సర్ (ఫ్రూట్స్)మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ముస్లిం మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని మా హక్కులను కాలరాస్తున్నారని అందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ సాధిక్ అలీ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. మరిపెడకు వేదిక ప్రతినిధిగా తనని నియమించిన సయ్యద్ సాదిక్ అలీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యక్షులుగా పఠాన్ మక్బుల్ ఖాన్, కార్యదర్శిగా మహమ్మద్ భాషిత్ ఖాన్, సహాయ కార్యదర్శిగా షేక్ యాకుబ్ పాషా, కోశాధికారిగా షేక్ మున్ని, కార్యవర్గ సభ్యులుగా షేక్ అక్బర్, షాబుద్దీన్, శంషుద్దీన్ జాకీర్ హుస్సేన్, మహమ్మద్ అహ్మద్, షేక్ హుస్సేన్, మైనార్టీ కాలనీ అక్బర్, పెంట్ సాబ్, ఖాజా, యాకుబ్ పాషా తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల నూతన కమిటీ ను శాలువాలతో సత్కరించారు.

## సేవా దృక్పథంతో మీ వృత్తికి న్యాయం చేయండి




**వనపర్తి ప్రతినిధి, జూన్ 1 (నినాదం న్యూస్)** మీరందరూ డాక్టర్లుగా సేవా దృక్పథంతో మీ వృత్తికి న్యాయం చేస్తూ పేదవారికి చేయూతనందించాలని స్కాలర్స్ జూనియర్ కళాశాల కళాశాల యాజమాన్య సభ్యులు డాక్టర్లుగా స్థిరపడిన పూర్వ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు బంకెట్ హాల్లో స్కాలర్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి డాక్టర్లుగా స్థిరపడిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కళాశాలలోని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అలనాటి గురువుల బోధన తీరును, వారి ప్రేరణను కొనియాడుతూ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే సందర్భంగా డాక్టర్ల నందరిని శాలువా, మెమొంటోలతో కళాశాల యాజమాన్యం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇంటర్ విద్యలో 35 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన స్కాలర్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించబోయే నీట్, జేఈఈ అకాడమిని డాక్టర్లు ప్రారంభించారు. లక్షలు వెచ్చించి సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్ళకుండా మన వనపర్తి లాంటి ప్రాంతాలలో తక్కువ ఫీజుతో నీట్, జేఈఈ లాంగ్ టర్మ్ కోచింగ్ ను వనపర్తిలో స్కాలర్స్ కళాశాలలో ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. వివిధ కార్పోరేట్ కళాశాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన లెక్చరర్లచే ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు నీట్, జెఈఈ లాంగ్టర్మ్ కోచింగ్ ఇవ్వబడం జరుగుతుందని, అదే కార్పోరేట్ లెక్చరర్లచే రెగ్యులర్ ఇంటర్ బైపిసి నీట్, రెగ్యులర్ ఇంటర్ ఎంపీసీ జేఈఈ ప్రథమ సంవత్సరం నుండే కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని యాజమాన్యం పేర్కొంది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో యాజమాన్య సభ్యులు డాక్టర్ పి.జగదీశ్వర్, డాక్టర్ జి.వరప్రసాద్ రావు, డాక్టర్ ఎల్. సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ బి.నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. డాక్టర్లు వినోద్, రఘువీర్ రెడ్డి, కార్తికేయరాజ్,సత్యనారాయణ, శంకర్, శ్వేత, శ్రీను,క్రాంతి కిరణ్, ఎల్. హరిత, అర్షియా, బి.భావన, హరిత, చైతన్య కృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

## ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ దాడులు తక్షణమే ఆపాలి

**నర్సంపేట, జూన్1(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలపై దాడులు, హత్యాకాండను వెంటనే ఆపివేయాలని సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ నాయకులు కామ విమార నాయకులు కామ్రేరల్లి కృష్ణ అన్నారు.నర్సంపేట పట్టణంలోని సిటిజన క్లబ్ ఆవరణలో బుర్ర ఆనంద్ మొగిలి ప్రతాపరెడ్డి మండల యుగంధర్ ల అధ్యక్షతన( ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ) తెలంగాణ రైతు కూలీ సంఘం అనుబంధం,అఖిల భారత రైతు కూలి సంఘం, రైతు కూలీ సంఘం (ఆర్ సి ఎస్ సంఘాల సదస్సును ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా కృష్ణ హాజరై మాట్లాడుతూ ఖనిజ సంపదలను దోచుకొని వెళ్తుంటే ఆదివాసీలు, గిరిజనులు ఎదురు తిరిగారన్నారు. భారతదేశంలోని అటవీ ఖనిజ సంపదను వజ్రాలను, బంగారుగనులను సైతం బ్రిటిష్ వారు కొల్లగొట్టారన్నారు. బ్రిటిష్ వారి దాస్టికాన్ని కొమురం భీం, బీర్సా ముండా, రాంజీ గోండు, అల్లూరి, ఆజాద్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ తదితరులు ప్రశ్నించి ఎదిరించారన్నారు. వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ, తుపాకి గుళ్ళకు గుండెలోడ్డి, మర తుపాకుల్ని మట్టి కరిపించారన్నారు. పోరుబాటల్లో ప్రజలు ఉవ్వెత్తున దుమీకేలా వారి రక్తాన్ని మరిగించిందని,పోరాడనిదే దాస్య సుంకలాలను ఛేదించలేమన్నారు.ప్రజలంతా ఉద్యమించేలా ప్రేరేపించిందని, దోపిడి, పీడనలను తుద ముట్టించనిదే బానిస సంకెళ్లు తెంచలేమన్నారు. కులం, మతం వికృత రూపం దాల్చిందని,దేశంలోని కులాల మధ్య కుంపట్లను రగిలించాయన్నారు.దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశాన్ని మొత్తం కుళ్ళు గుత్తగా దొంగిలిస్తున్నారన్నారు. స్వదేశీ పేరుతో విదేశీ సంస్థలతో చేతులు కలిపి దేశ సంపదను మొత్తం స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. దేశంలోని ఆదివాసీలు, మధ్యభారతంలోని ఆదివాసీల పైన మారణకాండను మోడీ - షా ప్రభుత్వం కొనసాగిస్తున్నదన్నారు. ఆదివాసీలను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నాయన్నారు. ఆదివాసి, గిరిజన గ్రామాలను తగులబెడుతున్నాయని. వారందరినీ బేస్ క్యాంపులలో బందీలుగా నిర్బంధిస్తున్నాయన్నారు. సాల్వాజుడుం, ఆపరేషన్ కాగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయన్నారు. స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తూన్నాయన్నారు.మే 21వ తేదీన జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావు,మరొక 26 మందినీ పట్టుకొని చిత్రహింసల గురిచేసి క్రూరమైన హత్యాకాండకు చివరకు వారి భౌతిక గాయాలను కూడా శవాలను బంధుమిత్రులకు అప్పచెప్పలేదన్నారు.ఐక్యరాజ్యసమితి జోఖ్యం చేసుకొని మానవ హక్కుల ఉల్లంగనకింద ప్రత్యేక విచారణ చేపట్టి మోడీ-షా లను దోశులుగా విచారించి, శాంతిని నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 1/70 చట్టం, పేసా, అటవీ హక్కుల చట్టం 2006, ఆదివాసుల గూడాలలో ఆదివాసులదే అధికారం అమలుకై రెండు వందల సంవత్సరాల పైగా ఆదివాసులు ఉద్యమిస్తున్నారన్నారు.పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ తదితర రైతులపై నిర్బంధాన్ని మోపి రైతు వ్యతిరేక చట్టాలను ముందుకు తెచ్చాయన్నారు. కార్మికుల ఐక్యతను చీల్చి నీరుగార్చెందుకు వారి శ్రమను దోపిడీ చేసేందుకు 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడు లుగా తెచ్చిందన్నారు. రైతులు, కార్మికులు, ప్రజలు, ఆదివాసీలు జీవించే ప్రజల హక్కులు కాలరాస్తున్నాయన్నారు. దేశంలో విప్లవకార్లు, నక్సలైట్ అన్న పదం లేకుండా చేస్తానని మోడీ- షాలు ప్రతినబూనుతున్నారన్నారు. నవ్రబిటిష్ దొరల పోకడను, నేటి మతఛాందసవాదులైన మోడీ- షాలు అనుసరిస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ, సర్వమత సమ్మేళనం జీవించే హక్కును, ప్రశ్నించే హక్కును అణచివేస్తున్నారన్నారు.

## కాన్సిరాం రాజ్యంలోనే తెలంగాణ పునర్నిర్మాణం సాధ్యం




**ఎల్కతుర్తి జూన్1 (నినాదం న్యూస్):** పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ సంపదలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు సమాన వాటా దక్కలేదని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు అన్నారు. విద్యార్థులు సబ్బండ వర్గాల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో అగ్రవర్ణ పాలకులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయారు. అణగారిన వర్గాలకు భూ పంపిణీ చేయలేదు కనీసం నిరుపేదలకు నివసించడానికి రెండు గదుల ఇల్లు కూడా నిర్మించలేకపోయారు సమస్త రంగాలలో పీడిత వర్గాలకు అన్యాయం చేశారు. అగ్రవర్ణ పాలకులు భౌగోళిక తెలంగాణ ఏర్పడిన కానీ బహుజన ప్రజల తెలంగాణగా మారలేదన్నారు. తెలంగాణలో దశాబ్ద కాలం పైగా బలహీన వర్గాలకు రాజ్యాంగ చైతన్యం కల్పిస్తూ కాన్షీరామ్ రాజకీయ పోరాట స్పూర్తిని బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల హృదయాలలో నింపుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ అధినాయకులు డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో రానున్న రోజుల్లో ఏర్పడబోయే కాన్షిరాం రాజ్యంలోనే తెలంగాణ పునర్నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. సబ్బండ వర్గాలు మేల్కొని మన సకల సమస్యల విముక్తికి మార్గం చూపించే మార్గదాత డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో కలిసి నడుద్దాం మన స్వరాజ్యాన్ని నిర్మించుకుందాం తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల కలలను సాకారం చేసుకుందాం అని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

## బంగారు మైసమ్మ తల్లి జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**కోదాడ(అనంతగిరి),జూన్ 1(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం పాత గోల్ తండా గ్రామంలో నిర్వహిస్తున్న బంగారు మైసమ్మ తల్లి జాతరకు ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... బంగారం మైసమ్మ తల్లి ఆశీస్సులతో మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకునట్లుగా తెలిపారు. జాతరలు తెలంగాణ అస్తిత్వాన్ని కి చిహ్నాలు అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో జాతరలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దేగ కొండయ్య పాత గోల్ తండ గ్రామ శాఖ భూక్య బాబు నాయక్ , కొత్త గోల్ తండా గ్రామ శాఖ వేణు పాల్గొన్నారు

## జాతీయస్థాయి సాంస్కృతిక విభాగం పోటీల్లో పాల్గొన్న తేజ విద్యాలయ విద్యార్థులు



**కోదాడ, జూన్ 1( నినాదం న్యూస్):** దేశ వ్యాప్తంగా పాఠ శాల స్థాయి విద్యా ర్థుల్లో సాంస్కృతిక అంశాల్లో ప్రతిభను ప్రోత్సహించడానికి స్పిక్ మేక్ కార్యక్ర మం ఈ సంవత్సరం ఐ.ఐ.టి హైదరాబాద్ ప్రాంగణంలో మే 26 నుంచి జూన్ 1 వరకు వారంరోజుల పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా 5000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు భారతీయ సాంప్రదాయ సంగీతం , నృత్యం , చిత్రలేఖనం, క్రాఫ్ట్ అంశాల మీద ప్రముఖులతో కార్యశాల నిర్వహించారు.కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు 14 మంది ఈ కార్యక్రమానికి ఎంపికై పాల్గొన్నారు. వీరితోపాటు నలుగురు అధ్యాపకులు నాగలక్ష్మి, మల్లీశ్వరి, శ్రీవిద్య మరియు చందన పాల్గొన్నారు. నిర్వాహకులు విద్యార్థులకు , అధ్యాపకులకు ఉచిత వసతి సదుపాయం, భోజనం ఏర్పాటు చేసారు. ప్రముఖ కూచిపూడి నృత్యకారులు పద్మశ్రీ గ్రహీతలు శ్రీ రాధా రాజా రెడ్డి , వాయులీన సంగీతం లో పద్మ శ్రీ అవార్డుపొందిన లాల్ గుడి కృష్ణ మరియు లాలి గుడి విజయలక్ష్మీ మరియు అనేక మంది వివిధ రంగాల లో నిపుణులు విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.విద్యార్థులకు ఇది ఒక జీవిత కాలం జ్ఞాపకంగా ఉండి పోతుందని ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు జాతీయ స్థాయిలో మహా విద్వాంసులు సాహచర్యం దొరకడం వారి అదృష్టం అని ప్రిన్సిపాల్ రమాదేవి, డైరెక్టర్ సోమిరెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగమణి అభినందించారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ షణ్ముఖపురం లోని షణ్ముఖ పీఠం శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లి నరేష్ కుమర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనగర్ కాలనీ సమావేశం



**అల్వాల్, జూన్ 1 (నినాదం న్యూస్):** శ్రీలక్ష్మీనగర్ కాలనీ ఓల్డ్ అల్వాల్ లో కాలనీ కార్యాలయం లో నెల వారి సమావేశం కాలనీ అధ్యక్షులు బి నాగేశ్వరరావుఆధ్వర్యంలో నిర్వహించారు. వచ్చేది వర్షాకాలం కావున కాలనీ లో డ్రైనేజీ లైన్ ను పూర్తి చేయాలని, డ్రైనేజీ లైన్ క్లియర్ అయిన తరువాత సి సీ రోడ్ వేయాలని తీర్మానచారు కా.లనీ లో ఉన్న అమ్మవారి గుడిని అభివృద్ధి చేసుకోవాలని, బయటి వారు కాలనీ లో వాహనములు తెలియకుండా పార్కింగ్ ఎక్కడ పడితే అక్కడ చేయరాదని, ఇతరులకు ఇబ్బంది కలగకుండా అందరు తెలిపారు ఈ సమావేశములో శ్రీకాంత్ రావు,సుధాకర్ రెడ్డి, సాయిరామ్ గౌడ్, నారాయణ, మధుకర్, అనిల్, రవి, లింగరెడ్డి, భాస్కర్ గౌడ్, శివరాజ్, సీతారామయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు

## పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం



**అల్వాల్, జూన్ 1 (నినాదం న్యూస్):** సమాజంలో పౌరులందరూ తమ హక్కుల గురించి తెలుసుకొని పొందాలని అల్వాల్ మండల్ డిప్యూటీ తాసిల్దార్ పృథ్వి అన్నారు.కౌకూర్ బస్టాండ్ డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్టాచు బాబు జగ్జీవన్ రామ్ స్టాచు దగ్గర అల్వాల్ మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో ఊరి హక్కులుసివిల్ రైట్స్ డే సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మండల డిప్యూటీ తాసిల్దార్ పృథ్వి, ఆర్ ఐ సత్యనారాయణ, జవహర్ నగర్ నగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వేణు మాధవ్, ఎస్సీ ఎస్టీ డీవీఎంసీ మెంబర్ శరణ్ గిరి దుంపల, కౌకూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గొప్ప తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడు

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూన్ 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130-సుభాష్‌నగర్ డివిజన్ ఫాక్స్ సాగర్ కట్ట దిగువన నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ మహాత్మ బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహుజన హితాయ, బహుజన సుఖాయ అనే సిద్ధాంతంతో సామాన్యుల హక్కుల కోసం శ్రమించిన గొప్ప తత్వవేత్త బసవేశ్వరుడని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుడిమెట్ల హేమలత సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో-ఆపరేటివ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, మాజీ గ్రంధాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, దుర్గారావు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు, బలరాం రెడ్డి, శ్రీనివాస్ రాజు, ఇస్మాయిల్, దుబాయ్ శ్రీను, ఆ సంఘం గౌరవాధ్యక్షులు శెట్టి ప్రకాష్, కోలుకుండ బస్వరాజ్, ఎస్. వీరశెట్టి, అధ్యక్షులు నాగరాజు గౌడ, కోశాధికారి అమరనాథ్, కార్యదర్శి రుద్ర కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. బసవ రాజు, సభ్యులు శరణ్, అవుటి రమేష్, సోమ శేఖర్ గౌడ్, ప్రభు లింగం, బస్వరాజు, శంకర్, ఎం.మల్లేశం, కుల భాందవులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోండి



**అల్వాల్, జూన్ 1 (నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ కాలనీవాసులు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ కాలనీలో డ్రైనేజీ,మరియు రోడ్లు, మంచినీటి సరఫరా తో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను గోపాల్ నగర్ కాలనీవాసులు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆయా శాఖల అధికారుల తో మాట్లాడి గోపాల్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గోపాల్ నగర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్, గోపాల్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణకుమార్, కార్యదర్శి నాగేష్, సలహాదారులు రాజు, వరసిద్ధి వినాయక ఆలయ చైర్మన్ ఉమామహేశ్వర్, కార్యదర్శి మధుసూదన్ పాల్గొన్నారు.

## భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్ సోదరులు



**కుత్బుల్లాపూర్, జూన్ 1 (నినాదం న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని నల్లగండ్ల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్యతిథిగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, ఆయన సోదరుడు కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ తో కలిసి హాజరై స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శ్రీ భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాస్ గౌడ్,శివ కుమార్ గౌడ్, వేణు, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులను కల్పిస్తాం

- “ప్రణీత్ ఫ్లోరా”ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం
- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, జూన్ 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లిలోని “ప్రణీత్ ఫ్లోరా” లో బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు చుట్టూ అటవీ ప్రాంతం ఉండడంతో మురుగునీరు, వ్యర్థ పదార్థాలు పేరుకుపోవడంతో బయటకు పోలేని పరిస్థితి ఏర్పడిందని అధికారులతో మాట్లాడి ఎస్టిపి సదుపాయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకువచ్చారు. బహదూర్ పల్లి నుంచి బాచుపల్లి వెళ్లే మార్గంలో రోడ్డంతా మలుపులు తిరిగి ఉండడం, వీధిలైట్లు లేకపోవడంతో వాహనాలు అధిక వేగంతో రావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రణీత్ ఫ్లోరాకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని త్వరలోనే మంజీరా నీటి సరఫరా అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అన్ని సమస్యలను పరిష్కరించుకుంటూ అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తామని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు రవికుమార్ రెడ్డి, వెంకటరమేష్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రవితేజ, మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్,, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంధాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, దుండిగల్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మధు మేకల, ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**చేవెళ్ల జూన్ 01(నినాదం న్యూస్):** వీర హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం అందించడం పూర్వజన్మ సుకృతమని ముడిమాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి పేర్కొన్నారు.చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. చేవెళ్ల మండల ముడిమ్యాల గ్రామనికి చెందిన గోనె ప్రతాప్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ ) ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారంగా రూ.1,51,000 విరాళం శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రూ.51.000 విరాళం బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయ అర్చకులు శేషాద్రి, సత్తయ్య కు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శేషాద్రి, సత్తయ్య గౌడ్ ఆలయ కమిటీ తరపు శాలువాతో సత్కరించారు. గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తంగడపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం నిర్మించడం ఊరికి ప్రజలందరూ ఎంతో అదృష్టంగా భావించాలి. గ్రామాలలో ఉన్నటువంటి భక్తులు ఎవరైనా హనుమాన్ దేవాలయానికి వెళితే ఆ శక్తి ప్రభావం మనపై ఎంతగానో ఉంటుంది. దేశభక్తితో పాటు దైవ చింతన ప్రతి ఒక్కరికి ఉండాలని అన్నారు. ఈ హనుమాన్ దేవాలయానికి వేంకటేశ్వర దేవాలయానికి నా వంతు సహకారాన్ని అందించినందుకు నాకు ఎంతగానో సంతోషంగా ఉందని గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూష సత్తయ్యగౌడ్, రాములు గౌడ్, గుడిమల్కాపూర్ డైరెక్టర్ పెద్ద గొల్ల పాండు, చంద్రయ్యగౌడ్,గోపాల్ రెడ్డి, నవాజ్ రెడ్డి, మల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, యాదయ్య గౌడ్ రవీందర్ గౌడ్, నారాయణరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుధాకర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, నారాయణ, శ్రీశైలం, మాధవరెడ్డి, గొంగుపల్లి రాఘవేందర్, మహేష్ గౌడ్, విష్ణురెడ్డి, శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మాణిక్యం, పరమేష్ రెడ్డి, చంద్రయ్య, రమేష్, రాజు, రామయ్య తదితరులు ఆలయ కమిటీ సభ్యులు. పాల్గొన్నారు.

## వైభవంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి కల్యాణం



**శేరిలింగంపల్లి, ప్రతినిధి (నినాదం న్యూస్):** పరమశివుడు పురుషుడిని సూచిస్తే, పార్వతీ దేవి ప్రకృతిని సూచిస్తుంది. సృష్టికి మూలమైన శక్తి చైతన్యాల కలయికయే శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి, నల్లగండ్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో టీపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ముఖ్య సలహాదారులు మహమ్మద్ అలీ షబీర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఆలయ ధర్మకర్త, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణం విశిష్టత తెలియచేస్తూ ఒగ్గలో, పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు. ఆ ఆది దంపతుల ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహ రెడ్డి, ఎమ్మెల్సీ ఎం ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, బొంతు శ్రీదేవి, పుష్ప నగేష్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు కాల్వ సుజాత, జేరిపేటి జైపాల్, మెట్టు సాయి కుమార్, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ప్రచార కమిటి చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా వేద పాఠశాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**మహేశ్వరం, జూన్ 1 (నినాదం న్యూస్):** సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్ అన్నారు. ఆదివారం మియాపూర్ శేర్లింగంపల్లి డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండా వద్ద సేవాలాల్ మహారాజ్ ఆలయం పూజ అనంతరం బంజర ప్రవచన కర్త ఎస్పి నాయక్ సోమల దాదా, బంజారా అర్చకులు చౌహాన్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బంజారా వేద పాఠశాలల గోడపత్రికను ఆవిష్కరించారు. ఆయనకు భక్తులు పెద్దలు అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ బోధనలు ఆచరణీయం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల్లో జరిగిన ఆర్థిక విధ్వంసం మరియు అనేక కుంబకోణాలతో ప్రజలు ఎదుర్కొన్న పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ప్రజాపాలనలో రైతులకు 2 రెండు లక్షల రుణ మాఫీ చేసి, స్త్రీ లకు ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్తు, 1.75 లక్షా డెబ్బై వేల కోట్ల విదేశి పెట్టుబడులు మరియు దేశ చరిత్రలోనే మొదటిసారిగా కులగణన చేసి చరిత్ర సృష్టించి ప్రజారంజక పాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు.

1976 సం.లో బంజారాలను ఎస్టీలు గా గుర్తించిన అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారికి, 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన శ్రీమతి సోనియా గాంధీ గారికి మరియు మాజి కేంద్ర మంత్రివర్యులు శ్రీ జైపాల్ రెడ్డి గారికి బంజారాలు ఎల్లప్పుడు ఋణపడి ఉంటారు. ఈ కార్యక్రమంలో భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, స్వామి నాయక్, తిరుపతి నాయక్, సీతారాం నాయక్, రెడ్యా నాయక్, శంకర్ నాయక్,హనుమంతు నాయక్, లక్ష్మణ్ నాయక్, మహేష్ యాదవ్, లాక్ పతి నాయక్,గోపి నాయక్, జితేందర్ నాయక్,రాఘవేంద్ర, రవి, శంకర్, మురళి నాయక్, శ్రీను నాయక్, గిరిజన నాయకులు నాగు నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, జూన్ 1 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధి ధ్యేయం గా పనిచేస్తున్నానని డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు.వెంకటేశ్వర నగర్ కాలనీ లో 25 లక్షల రూపాయల వ్యయం తో సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. ఆయన మాట్లాడుతూ డివిజన్లోని ప్రతి కాలనీ మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే హనుమంత్ అన్న సహకారంతో ముందుకెళ్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి,సీనయ్య స్వరాజ్ పాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జావిద్ , మల్లారెడ్డి ,మనోహర్, రవికుమార్ స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి శ్రీశైలం యాదవ్ శ్రీనివాస్ గౌడ్ సర్వేష్ యాదవ్ వెంకటేశం దేవేందర్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా మోదీ ప్రభుత్వం



**మహేశ్వరం జూన్ 1 (నినాదం న్యూస్):** చారకొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో చారకొండ మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము రైతులకు మద్దతు ధర పెంచుతూ రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఖరీఫ్ రబ్బి పంటలకు మద్దతు ధర పెంచుతూ ఈ పంటకు రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ అదేవిధంగా క్రాప్ లోన్ పై రాయితీ ప్రకటించిన సందర్భంగా రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు అదే మాదిరిగా మన తెలంగాణలో అత్యధికంగా సాగు చేస్తున్న పత్తి పంటకు క్వింటాలుకు 589 రూపాయలు పెంచడంతో తెలంగాణ ప్రాంతాలలో ఉన్న సన్న చిన్న కారు రైతులకు సాగు నీరు వసతిలేని రైతులకు లబ్ధి చేకూరే విధంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు తీసుకున్న నిర్ణయం తెలంగాణ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు ఇచ్చి రైతుల ముఖంలో చిరునవ్వు చూడడానికి సహకరించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వేణు శర్మ, హరిబాబు, చంద్రారెడ్డి, రాములు, నరేష్, శ్రీకాంత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- బిజెపి నేత కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జూన్ 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల లైఫ్ స్పాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం కమ్యూనిటీ భవనం వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిజెపి నేత డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రోగులకు వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించడంతోపాటు థైరాయిడ్ పరీక్షలు డయాబెటిస్ పరీక్షలు మూత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు. అనంతరం కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో ఆస్పత్రి మార్కెటింగ్ టీం విజయ్ కుమార్, డాక్టర్ ఆక్సా తరన్నుం, వైద్య సిబ్బంది తాహిరా, లక్ష్మి, సాహితి లు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మర్చందర్, నవాబ్, జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ, కమిటీ అధ్యక్షులు కే భాస్కర్, జనరల్ సెక్రెటరీ హనుమంతు నాయక్, ప్రభాస్ కుమార్, చిన్న మురళి, శ్రీ విశ్వకర్మ అధ్యక్షులు సింహాద్రి, జోగారావు, రమేష్ బాబు, నసీం, కోటేశ్వరరావు, టెంపుల్ శ్రీనివాస్, శిల్పి భాస్కర్, రాములు, దళిరాజు, రాంబాబు, సుబ్బారావు, శ్రీనివాస్, శ్రీలత, శ్రీకాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కాలనీవాసులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సమన్వయంతో అభివృద్ధి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూన్ 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ ఆదర్శ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి విషయంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు సమన్వయంతో ఉంటేనే సాధ్యమవుతుందన్నారు.మిగతా కాలనీలకు ఆదర్శవంతంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఎస్.గోపాల్, ప్రధాన కార్యదర్శి సాగర్ రావు, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, సలహాదారులు దయాకర్ రెడ్డి, ఎస్.వి.ఎన్ చారి, ఉపాధ్యక్షులు బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివ శంకర్, సంయుక్త కార్యదర్శి శ్రీపాద్, కార్యనిర్వహక కార్యదర్శి అనంత రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి ఎన్.కె.గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో ఆటో కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమం

- సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**జవహర్‌నగర్, జూన్ 1 (నినాదం న్యూస్):** కార్మికుల హక్కుల కోసం పోరాడేది కామ్రేడ్ లేనని బూర్జువా పార్టీలు నాయకత్వం కోసం కార్మికులను తమ వైపు తిప్పుకొని అధికారంలోకి రాగానే పట్టించుకోకుండా పోవడం ఆనవాయితీగా మారిందని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండిపడ్డారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సాయిబాబా కమాన్ ఆటో యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో ఆదివారం నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ హాజరై మాట్లాడుతూ కార్పొరేట్ కబంధ హస్తాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని లేబర్ కోడ్లను ఎత్తివేస్తూ కార్మికుల నోట్లో కషాయం పోసినట్టు ప్రభుత్వాలు చేస్తున్నాయని సిపిఐ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. అనంతరం సిపిఐ జెండాను ఎగరవేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆటో హమాలీ కార్మికులు ఏఐటీయూసీలో చేరి సంఘం బలోపేతానికి సహకరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మల నరసింహ, కృష్ణమూర్తి, దర్శనం యాదగిరి, స్వరూప, సహదేవ్, బాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర తెలుసుకోని మాట్లాడాలి

- బండి సంజయ్ కుమార్ మాటలు అర్ధ రహితం
- ఇందిరాగాంధీని అటల్ బిహారీ వాజ్‌పేయి దుర్గామాతాగా అభివర్ణించారు
- పది సంవత్సరాలు బిఆర్ఎస్‌తో అంటగాగింది మీరే కదా
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జూన్ 1(నినాదం న్యూస్) :** కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ మాటలు అర్ధరహితంగా ఉన్నాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుద్ధంపై వాస్తవాలు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేశద్రోహి అనడాన్ని ఇందిరాగాంధీని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆనాడు పాకిస్థాన్ అరాచకాలు చూసి బంగ్లాదేశ్ ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత ఉక్కు మహిళ ఇందిరాగాంధీకే దక్కుతుందని ఇప్పటిలాగా అమెరికా జోక్యం చేసుకుని యుద్ధం ఆపాలని చూస్తే ఇందిరాగాంధీ వినలేదని ఇందిరా గాంధీ పోరాటపటిమను మెచ్చుకొని బిజెపి వ్యవస్థాపకులు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి దుర్గా మాతాగా అభివర్ణించారని బండి సంజయ్ కుమార్ కు చరిత్ర తెలువకపోతే తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ తో అంటగాగి పార్లమెంటులో అన్ని బిల్లులకు బిఆర్ఎస్ ఎంపిల మద్దతు తీసుకొని బిఆర్ఎస్ అవినీతిలో భాగస్వాములైన మీరు ఇప్పుడు బిఆర్ఎస్ కు కాంగ్రెస్ కు ముడి పెట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ల్ వర్షాలు పదిహేనురోజులు ముందు వచ్చినప్పటికి రైతుకు ఎటువంటి నష్టం జరుగకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని సకాలంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేసినందుకు ప్రశంసించాల్సింది పోయి విమర్శించ డమేంటని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.పది సంవత్సరాలు బిఆర్ఎస్, బిజెపి కలిసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినప్పటికి చిత్తశుద్ధితో ఆరు గ్యారంటీలను అమలు పరస్తున్నామని అన్నారు. రాజీవ్ యువవికాసం ద్వారా స్వయం ఉపాధి కల్పన కల్పించడాన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయ డాన్ని చూసి తట్టుకోలేక ఉనికి కోసం విమర్శిస్తు న్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,శ్రవణ్ నాయక్, గుండాటిశ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య, మ్యాకలనర్సయ్య,ఎట్టం వేణు, మేరాజ్,మాసుం ఖాన్,అంజయ్య,నదీం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 23 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలిసిన విద్యార్థులు



**జమ్మికుంట, జూన్ 1 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 2001-2002 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకున్నారు. జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 2001 -2002 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పట్టణంలోని వినాయక గార్డెన్ లో అపూర్వ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయుల సేవలు మర్చిపోలేని వారి వల్లనే తామంతా ఈ స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. అనంతరం తోటి విద్యార్థులు ఒకరికొకరు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని సంతోషంగా గడిపారు.

## గల్లీ లీడర్గ వ్యవహరిస్తున్నా బండి సంజయ్

- కేసీఆర్, కుటుంబ సభ్యులపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్న సంజయ్
- జీవీ రామకృష్ణారావు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు



**కరీంనగర్, జూన్ 1(నినాదం న్యూస్) :** కరీంనగర్ తారక్ హోటల్ లో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జివి రామకృష్ణారావు మాట్లాడుతూ, అసలు బండి సంజయ్ సోయి లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కరీంనగర్ ఎంపిగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హోదాలో ఉండి ఢిల్లీలో చక్కదిద్దకుండా కరీంనగర్ గల్లీ లీడర్గా వ్యవహరిస్తున్నారని అస్తమానం కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. కుటుంబ పార్టీ బిఆర్ఎస్ పొత్తు,ప్రసక్తే లేదంటున్న ఆయన ఎన్డీఏలో 23 కూటమిలున్నాయని తెలియదా అని ప్రశ్నించారు. అందులో టిడిపి కుటుంబ పార్టీతో సహా జనసేన, మహారాష్ట్రలో అజల్ పవార్, శివసేన, కర్ణాటకలో జేడీఎస్, జమ్మూకాశ్మీరిల్ షేక్ అబ్దుల్లా, సర్కార్, తమిళనాడు, బీహార్లోనూ కుటుంబ పార్టీలతో పొత్తు పెట్టుకోలేదా అని ప్రశ్నించారు. దేశంలో టీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని పేర్కొన్నారు. పార్టీ స్థాపించినప్పుడు వారసత్వ రాజకీయాలు లేవని, వారంతా పునాది రాళ్లలాగా పనిచేశారని పేర్కొన్నారు. కేవలం పార్టీలో భాగస్వాములు మాత్రమేనని, క్షేత్రస్థాయిలో ప్రజల ఆశీర్వాదంతో ఎదిగి ప్రజా ప్రతినిధులయ్యారన్నారు. ఇతర పార్టీల్లో సైతం అదే కానసాగిందని గుర్తు చేశారు. అవినీతికి పాల్పడ్డారంటున్న బండి సంజయ్ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్క ఎఫ్ఐఆర్ అయినా నమోదైందా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ కక్ష సాధింపు కోసం పెట్టిన చర్యలు కేసులు కావని స్పష్టం చేశారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం దెబ్బతినేలా చేస్తున్న బండి సంజయ్ నంబర్ వన్ క్రిమినల్ అని మాజీ సుడా చైర్మన్ జీవీ రామకృష్ణ రన్నారు అన్నారు . రాష్ట్రం బాగు కోసం బిఆర్ఎస్ పనిచేస్తే రాష్ట్రాన్ని నాశనం కోసం బండి సంజయ్ కుయుక్తులు పన్నుతున్నారన్నారు. బిజెపి అగ్రనేతలు అమిత్ షా పై మూడు కేసులు, మోడీపై వందల కేసులు లేవా అని ప్రశ్నించారు. అనేకమైన సిబిఐ కేసులున్న వారిని జేబులో పెట్టుకున్న నరేంద్ర మోడీ దొంగల ముఠాను మోస్తున్నారని, అందులో బండి ఒక సభ్యుడని పేర్కొన్నారు. రాష్ట్రంలో పడిపోయే నావ లాంటి బిజెపిలో తాము కలవబోమని పేర్కొన్నారు. ఏపిలో మోడీ ప్రభుత్వం ప్రాజెక్టుల కోసం రూ.80 వేల కోట్లు కేటాయించారని, గోదావరి నీళ్లను ప్రకాశం జిల్లాకు తరలించే ప్రయత్నం చేస్తుంటే బండి సంజయ్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మధ్య ప్రదేశ్లో మహిళా లెఫ్టినెంట్ కల్నల్ప బిజెపి ఎమ్మెల్యే మాట్లాడితే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ విషయంలో దైవాలాతీసామని ముఖ్యమంత్రి చెబుతుంటే ఢిల్లీకి వెళ్లి తెలంగాణకు అవసరమైన నిధులివ్వాలన్న సోయి లేకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబంపై అనవసరమైన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌట్, గీటి రాజేందర్,ఒల్లాల శ్రీనివాస్ గౌడ్, తుల భాస్కర్,శతరాజు యాదగిరి, రవి, సంపత్, శేఖర్, చారీ, తదితరులున్నారు.

## గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణీ పై చర్య తీసుకోవాలి

- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్



**కరీంనగర్, జూన్ 1(నినాదం న్యూస్) :** విద్యార్థులే మరుగుదొడ్లను కడగాలని ఆదేశాలు ఇచ్చిన ఎస్సీ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణిపై చర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులు తమ మరుగుదొడ్లను శుభ్రపరిస్తే తప్పేంటని ఐఏఎస్ అధికారి అలుగు వర్షిణీ తిరిగి ప్రశ్నిస్తున్నారని,వారి పిల్లలు కూడా బడిలో కడుగుతున్నారా అని కుతాడి శివరాజ్ ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ విషయంపై స్పందించి అధికారినిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, పేద పిల్లలు మరుగు దొడ్లను కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎట్లా చెప్పిస్తారని నిలదీశారు. ప్రతి నెలకు 40 వేలు శానిటేషన్ ఖర్చులు చెల్లిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెప్తుంటే. ఎస్సీ గురుకులాల విద్యార్థులు తమ మరుగుదొడ్లను శుభ్ర పరచుకోవాలని సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిణి సూచించడం దారుణమని చదువుకునే పిల్లలను అవమాన పరిచేలా మాట్లాడటాన్ని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ తప్పుపడుతూ తీవ్రంగా ఖండించారు. ఎస్సీ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణీ. దళిత విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని. రాష్ట్ర ప్రభుత్వం అలుగు వర్షిని అధికారిని వెంటనే విధుల నుండి తొలగించి విద్యార్థులకు ఆత్మగౌరవాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కుతాడి శివరాజ్ కోరారు.

## బాలుర డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలి

- గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్



**కరీంనగర్, జూన్ 1(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలను తెరవకముందే ఆయా గురుకులాల్లో ఉన్న సమ స్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు. జూన్ 12న విద్యార్థులు తిరిగి పాఠశాలకు వస్తున్నందున తరగతి గదుల్లో ఫ్యాన్స్, ట్యూబ్ లైట్లు, మంచాలు సరిగా ఉన్నావో లేవో చూసి వాటిని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. వాష్ రూముల్లో నల్లాలు ఏర్పాటు చేయాలి, దారిమెం టుల చుట్టూ పెరిగిన చెత్తాచెదారం గడ్డిని తొలగించాలన్నారు. ఎస్సీ గురుకు లాల సెక్రటరీ అలుగు వర్షిని ప్రిన్సిపా ల్స్ తో జూమ్ మీటింగ్ ల్లో ఎన్ని విష యాలు చెప్పినా కిందిస్థాయిలో ఫలితాలు ఉంటలేవన్నారు. ఎందుకంటే ఆయా గురుకులాల ప్రిన్స్ పాల్స్ ని అడిగితే తగినంత నిధులు లేకనే పనులను చేపిం చడం లేదని వారు చెబుతున్నారు. కనుక చిన్నచిన్న రిపేర్లకు నెల నెల పాఠశా లకు / కళాశాలకు, కావలసిన మెయింటెనెన్స్ నిధులను నెల నెల తప్పకుండా విడుదల చేసేలా ప్రభుత్వము, సీఎం రేవంత్ రెడ్డి, ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో బాలురకు ఒక్క డిగ్రీ కాలేజీ లేకపోవడం చాలా బాధాకరమన్నారు. కనుక సీఎం రేవంత్ రెడ్డి ఈ విద్యా సంవత్సరం నుంచే కనీసం మూడు బాలుర డిగ్రీ కాలేజీ లు ఏర్పాటు చేయాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ, గురుకులాల తల్లిదండ్రుల తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్

**జమ్మికుంట, జూన్ 1 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోనీ పలు వార్డులో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తూ,గుండెపోటుతో మృతి చెందిన పూలాల కుమార్ వ్యక్తి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ప్రణవ్. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ప్రణవ్ ధైర్యంగా ఉండాలని,అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. చిన్న వయసులోనే గుండెపోటుతో కుమార్ మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అని కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## తనుగులలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**జమ్మికుంట, జూన్ 1 (నినాదం న్యూస్) :** 2007-2008 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో సుమారు 17 సంవత్సరాలు తర్వాత ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆదివారం కలుసుకొని,ఆలింగలనం చేసుకొని ఆత్మీయత పంచుకొని, అందంగా గడిపారు. ఇన్ని రోజులు ఎక్కడో ఉన్నారో తెలియదు ,ఊరుకోకరు ఉద్యోగరీత్యా, కుటుంబ బాంధవ్యాల రిత్యా, బాధ్యతతో సతమతమయ్యే మిత్రులంతా 17 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరి బాధలు ఒకరు కష్టసుఖాలు తెలుసుకున్నారు.లి లిస్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో డ్యాన్సులతో అదరగొట్టేశారులి జన్మనిచ్చినది తల్లిదండ్రులైతే.. తప్పుడు మార్గంలో నడవకుండా బెత్తముతో దండించి తలపై మొట్టికాయలు వేసి విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో మంచి మార్గంలో నడవడానికి మార్గం చూపెట్టి, జీవితానికి అర్థం చెప్పిన అప్పటి గురువుల (ఉపాధ్యాయుల) అడ్రస్ తెలుసుకొని స్కూలుకు రప్పించుకొని శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆడిన ఆటలు ,పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తుచేసుకొని ఆనందంగా గరిపారు. చదివిన స్కూల్ రూమ్స్ పాఠశాల ఆవరణ కలియచూసుకొని మురిసిపోయారు. లిఈ కార్యక్రమంలో "ఉపాధ్యాయులు , సురోజు వెంకటేశ్వర్లు, మంగళపల్లి సంపత్, కొండపాక తిరుపతి, సంకీస రమాదేవి పూర్వ విద్యార్థులు లిజూపాక ప్రభాకర్, వాసాల రాజకుమార్ , రుద్రవరం రాకేష్ , గోనే రాజు, గుంటి రవి, సిరిసేటి శ్రీకాంత్ జ్యోతి ,ప్రియాంక ,ప్రేమిజ, మౌనిక, అపర్ణ ,లత ,సుమలత, ప్రేమలత, స్వప్న ,అనూష, అమల,సజన,మమత, స్వప్న, రాములు, మధుకర్ ,అనిల్, ప్రశాంత్, సతీష్,, రాజు,రాజశేఖర్, గోనె సతీష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఆర్థిక చేయూత

- కపిల్ విద్య వారధి పేరుతో విద్యార్థులకు ఆర్థిక చేయూత
- సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు అప్పిడి రాజారెడ్డి

**కరీంనగర్, జూన్ 1(నినాదం న్యూస్) :** పదవ తరగతి లో ఉత్తీర్ణు లైన నిరుపేద , తల్లిదండ్రులు లేని విద్యార్థుల పై చదువుల కోసం ఆర్థిక సహాయం చేయడానికి సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ నిర్ణయం తీసుకుందని , అందులో భాగంగా కపిల్ విద్య వారధి పేరుతో విద్యార్థులకు ఆర్థిక చేయూతని వ్వడానికి అవకాశం కల్పిస్తున్నట్లు ట్రస్టు ఉపాధ్యక్షులు అప్పిడి రాజిరెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు, తల్లి , తండ్రి లేని విద్యార్థులు , 470 పై మార్కులు సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవ కాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఇందుకోసం సంస్థ ఈనెల 8 న నిర్వహించనున్న అర్హత పరీక్ష లో అత్యధిక మార్కు లు సాధించిన పదిమంది విద్యార్థినీ, విద్యార్థులను చేయడం జరుగుతుందని , ఎంపికైన వారు ఏ కోర్సు చేసిన, జీవితంలో వారికి నచ్చిన ఏ వృత్తిలోనైనా స్థిరపడే వరకు సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేయడంజరుగుతుందని తెలిపారు. సంక్షేమ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ ను కరీంనగర్లో 1990 లో స్థాపించబడిందని, ట్రస్టు ఆధ్వర్యంలో సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్, కపిల్ బాల కుటీర్, సంక్షేమ స్కాలర్ స్కీం లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులు విద్యను కొనసాగించే ఆశయాన్ని గౌరవించి వారికి అవసరమైన మద్దతు అందించడం కోసం తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ట్రస్ట్ సువర్ణ అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు కపిల్ విద్య వారధి వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో జూన్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని , జూన్ 8న కరీంనగర్లో అర్హత పరీక్ష ఉంటుందని తెలిపారు.

## ప్రపంచ సైక్లింగ్ దినోత్సవ అవగాహన ర్యాలీ

- రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జూన్1(నినాదం న్యూస్) :** సైక్లింగ్ చేయడం వలన ఆరోగ్యంగా ఉంటామని, రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుం దని కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్, రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని జిల్లా సైకిల్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు, చేసినటువంటి ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ఎంతో మందికి ఉచితంగా సైక్లింగ్లో శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ పొందిన టువంటి క్రీడాకారులు వివిధ స్థాయిలలో నిర్వహింప బడే కొన్ని పోటీలకు సైతం ఎంపికై బహుమతులు గెలుచుకున్నారని చెప్పారు. నేటి కాలంలో కాలుష్య పొరలో కొట్టుమిట్టా డుతున్న మనం ఉపశమనం పొందడానికై , వనరుల సంరక్షణకై సైకిల్ చేయాల్సినటువంటి బాధ్యత ఎంతగానో ఉందని గుర్తు చేస్తూ ప్రారంభం నాటి నుండి అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అనేక సంఖ్యలో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని చెప్పారు.జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పరిష్కరించుకొని స్థానిక తెలంగాణ చౌక్ నుండి, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల వరకు సైక్లింగ్ అవగాహన ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. సైక్లింగ్ బి హెల్తీ అని అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు చెప్పారు ఔత్సాహికులు, క్రీడాభిమానులు ఉదయం 6 గంటల వరకు గీత భవన్ చౌరస్తా వద్దకు వారి సైకిళ్లతో రావాలని కోరారు. వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని వారు పిలుపునిచ్చారు మరిన్ని వివరాలకు 9398230614, 9949700037 నందు సంప్రదించగలరని తెలిపారు.

## అరకొర జీతాలు అడ్డగోలు చాకిరి

- దయనీయ స్థితిలో హోంగార్డుల జీవితాలు
- హోంగార్డుల బదిలీలతో కుటుంబాల్లో ఆందోళన



**జమ్మికుంట, జూన్ 1 (నినాదం న్యూస్) :** పోలీస్ శాఖకు అనుబంధంగా ఉన్న హోంగార్డు వ్యవస్థ లో ఇప్పుడు ఆందోళన వ్యక్తం అవుతుంది. అరకొర జీతాలతో బతుకు బండి నడిపిస్తున్న హోంగార్డులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారీగా బదిలీలను చేపట్టింది. 30 వేల రూపాయల జీతంతో బతుకు వెళ్లదీయడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో వారిని బదిలీ పేరుతో జిల్లాలను దాటించి వేరే జిల్లాలకు పంపడంతో హోంగార్డుల కుటుంబాల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. కరీంనగర్ సీపీగా గౌస్ అల్లం ఐపీఎస్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పోలీసు శాఖలో వినూత్న మార్పులను తీసుకువస్తూ ఒకే చోట ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న హోంగార్డులను బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇలా బదిలీలు చేయడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ ఉద్యోగికి బదిలీ అనేది సహజమే. కానీ పోలీసు శాఖకు అనుబంధంగా పనిచేస్తున్న హోంగార్డులు చిరు ఉద్యోగులు. పోలీసులతోపాటు సమానంగా విధులు నిర్వహిస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు. కానీ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బదిలీల్లో భాగంగా కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డులను బదిలీ చేయడంతో వారి కుటుంబాలను ఆందోళన నెలకొంది. వయసు మీద పడిన తల్లిదండ్రులు అనారోగ్యంతో మంచానపడ్డ కుటుంబ సభ్యులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న హోంగార్డులు ఉన్నారు. వృద్ధ తల్లిదండ్రులను ఒంటరిగా వదిలి ఉండలేక కొంతమంది ఉండగా చిన్న చిన్న పిల్లలతో జిల్లాలు దాటి పోవాలంటే వచ్చే జీతం సరిపోదని పైగా కుటుంబ పోషణ భారమవుతుందని కొంతమంది హోంగార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా గోడు వినేది ఎవరు మమ్మల్ని ఆదుకునేది ఎవరు అని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగంలో బదిలీలు తప్పవని కానీ చిన్న స్థాయి ఉద్యోగులమైన మమ్మల్ని పక్క జిల్లాలకు బదిలీ చేస్తే బతుకు కష్టంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ మానవతా దృక్పథంతో ఆలోచించి కుటుంబ సభ్యులకు ఇబ్బందికరంగా ఉన్న అనారోగ్యంతో బాధపడుతున్న హోంగార్డు లను బదిలీ చేయకుండా తన ఉదారతను చాటుకున్నారు. కానీ ఇదే అదునుగా భావించిన కొంతమంది హోంగార్డులు బదిలీ నుండి తప్పించుకోవడానికి కట్టుకథలు చెప్పి ఉన్న స్థానంలోనే విధులు నిర్వహించుకోవడానికి అనుమతి తెచ్చుకున్నారు. బదిలీ అయిన హోంగార్డులు సైతం మమ్మల్ని వేరే జిల్లాకు కాకుండా మా స్వగ్రామానికి చుట్టుపక్కల ఉన్న పోలీస్ స్టేషన్లో లేదా కనీసం జిల్లా హెడ్ క్వార్టర్ లో పోస్టింగ్ ఇచ్చిన సంతోషంగా పనిచేస్తామని అంటున్నారు. ఈ విషయంపై .పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి ఇతర జిల్లాలకు కాకుండా జిల్లాలోనే సర్దుబాటు చేయాలని వారు అధికారులను వేడుకుంటున్నారు.


## రైలు ప్రమాదంలో డిప్యూటీ స్టేషన్ మాస్టర్ మృతి




**జమ్మికుంట, జూన్ 1 (నినాదం న్యూస్) :** జమ్మికుంట రైల్వే స్టేషన్ లో డిప్యూటీ స్టేషన్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న మహేష్ రైలు ప్రమాదంలో మృతి చెందారు. స్థానికులు కుటుంబ సభ్యులు వివరాలు ప్రకారం, మహేష్ ఆదివారం ఉదయం వ్యక్తిగత పనుల మీద మంచిర్యాలకు వెళ్లి తిరిగి సాయంత్రం ఒక సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైల్ ఎక్కి తిరిగి జమ్మికుంటకు వస్తున్న గ్రామంలో ఆయన నిద్రమత్తులోకి పోయాడని జమ్మికుంట రైల్వే స్టేషన్ దాటిన తర్వాత మేలుకువ రావడంతో ఉప్పల్ రైల్వే స్టేషన్ లో ఆ ఎక్స్ప్రెస్ ట్రైన్ కాస్త స్లో కాగానే దిగడానికి ప్రయత్నం చేస్తూ కాలుజారి ట్రాక్ మధ్యలో పడిపోయి చనిపోయినట్లు తెలిపారు. మృతుడు మహేష్ జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీలో నివాసం ఉంటున్నాడు మృతుడికి భార్య ఒక కుమార్తె ఉన్నట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాలి.

## ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల..

- తీరనున్న సొంతింటి కల ఆనందంలో లబ్ధిదారులు..
- జమ్మికుంటలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేసిన ప్రణవ్
- పదేళ్ల నిరీక్షణ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పట్టాలు





**జమ్మికుంట, జూన్ 1 (నినాదం న్యూస్) :** పదేళ్ల నిరీక్షణ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పేదలకు పంచుతుంటే వారి నుండి అనూహ్య స్పందన వస్తుందని,పేదవారి సొంతింటి కల గతంలో కాంగ్రెస్ పార్టీతో సాధ్యమైందని మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేరుస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున జమ్మికుంట పట్టణ పరిధిలోని 24,19,1,2 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల పట్టా పంపిణీ కార్యక్రమం ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.లబ్ధిదారులకు పట్టాలు ఇస్తున్న క్రమంలో వారు కొంత భావోద్వేగానికి లోనయ్యారు.పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు మాత్రమే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని,మళ్ళీ పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని,చేసేదే చెప్తుందని సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకునే నాయకులు నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.విడతల వారిగా అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పథకాలు అందజేస్తామని,రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్,సన్న బియ్యం,ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటి సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై రగడ..

## గ్రీన్ టీనా? బ్లాక్ కాఫీనా?

### బరువు తగ్గడంలో ఏది మేలు?



గ్రీన్ టీలో ఉండే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజ నాలకు ప్రధాన కారణం, ఇందులో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ముఖ్యంగా కాటెచిన్స్. వీటిలో ఎపిగలో కాటెచిన్ గాలేట్ అత్యంత శక్తివంతమైనది.

**శక్తి, ఏకాగ్రత:**
గ్రీన్ టీలో కెఫిన్ ఉన్నప్పటికీ, దీని మోతాదు బ్లాక్ కాఫీ కంటే తక్కువగా ఉంటుంది. అయితే, ఇందులో ఉండే ఎల్-థియానైన్ అనే అమినో యాసిడ్ మెదడులో ఆల్ఫా తరంగాలను పెంచుతుంది. ఇది విశ్రాంతిని ఇస్తూనే, ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది, "నిలకడైన శక్తి"ని అందిస్తుంది.

**గుండె ఆరోగ్యం:**
గ్రీన్ టీ రక్తపోటును నియంత్రించడంలో, కొలె స్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

**బ్లాక్ కాఫీ:** తక్షణ శక్తికి, మెరుగైన పనితీరుకు బ్లాక్ కాఫీ ప్రపంచవ్యాప్తంగా ఉదయం పూట ఎక్కువ మంది ఎంచుకునే పానీయం. దీనికి కారణం, ఇందులో ఉండే అధిక స్థాయి కెఫిన్ మరియు దాని తక్షణ ప్రభావాలు.

**బరువు తగ్గడం:**
బ్లాక్ కాఫీలోని కెఫిన్ జీవక్రియను గణనీయంగా పెంచుతుంది. ఇది కొవ్వును కరిగించే ప్రక్రియను ప్రేరే పిస్తుంది. వ్యాయామానికి ముందు కాఫీ తీసుకోవడం వల్ల పనితీరు మెరుగుపడి, ఎక్కువ కేలరీలు ఖర్చవు తాయి. ఇందులో ఉండే క్లోరోజెనిక్ యాసిడ్ కొవ్వును నిల్వ చేసే ప్రక్రియను తగ్గిస్తుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.

**శక్తి, చురుకుదనం:**
కెఫిన్ నేరుగా కేంద్ర నాడీ వ్యవస్థను ప్రేరేపించి, తక్షణ శక్తిని, అప్రమత్తతను అందిస్తుంది. ఇది శారీరక, మాన సిక పనితీరును గణనీయంగా మెరుగుపరుస్తుంది.

**గుండె ఆరోగ్యం:**
మితమైన కాఫీ వినియోగం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది కొన్ని రకాల గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించ వచ్చు. అయితే, అధిక కెఫిన్ సున్నితత్వం ఉన్నవారికి గుండె దడ వంటి సమస్యలు రావొచ్చు.

**తుది నిర్ణయం: ఏది ఎంచుకోవాలి?**
గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ రెండింటికీ వాటివైన ప్రత్యేక ప్రయోజనాలు ఉన్నాయి. మీ వ్యక్తిగత లక్ష్యాలు, ఆరోగ్య స్థితిని బట్టి వీటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.

# ఈ కుకింగ్ ఆయిల్స్‌తో బరువుకు చెక్




ఆలివ్ ఆయిల్ లో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దీన్ని వంటల్లో ఉపయోగించడం వల్ల శరీర జీవక్రియ వేగంగా జరుగుతుంది. దీంతో శరీరం ఎక్కువ కేలరీలను ఖర్చు చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటంతో శరీరానికి రక్షణ కలుగుతుంది. బరువు తగ్గాలనుకునే వారు రోజువారీ వంటల్లో తక్కువ పరిమాణంలో ఈ నూనెను వాడటం ఉత్తమం. కుసుమ నూనెలో లీనోలిక్ యాసిడ్ అనే పదార్థం ఉంటుంది. ఇది బాడీ ఫ్యాట్ కరిగించడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించడంతోపాటు బ్లడ్ షుగర్ ను బ్యాలెన్స్ లో ఉంచుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఉపయోగపడుతుంది. కొబ్బరి నూనెలో మధ్యస్థ శ్రేణి ట్రైగ్లిసరైడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో త్వరగా జీర్ణమై శక్తిగా మారిపోతాయి. దీని వల్ల మానవ శరీర జీవక్రియ వేగవంతం అవుతుంది. రోజూ వంటలో కొద్దిగా కొబ్బరి నూనె వాడటం వలన కొవ్వు నిల్వలు తక్కువవుతాయి. అవకాడో నూనెలో మంచి కొవ్వులైన మోనో అన్సాచ్యురేటెడ్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఈ నూనెను వంటల్లో వాడితే గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. అంతేకాక ఇది జీవక్రియను పెంచుతుంది. శరీర బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్ ఇ కూడా ఉండటంతో చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నువ్వుల నూనెలో పాలీ అన్సాచ్యురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి ఇన్ సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ నూనెను వాడటం వల్ల శరీర బరువు తగ్గడమే కాకుండా ఒత్తిడి తగ్గుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉండటం వలన కొలెస్ట్రాల్ స్థాయిలు సర్దుబాటు అవుతాయి. బాదం, వాల్నట్, ఫ్లాక్స్ సీడ్, చియా సీడ్ వంటి గింజలు, విత్తనాల నుంచి తయారైన నూనెల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తాయి. అలాగే జీవక్రియను పటిష్టంగా ఉంచుతాయి. వీటిని చిన్న మోతాదుల్లో వంటలో వాడటం వల్ల బరువు తగ్గడంలో సహాయపడుతుంది. జీవక్రియను మెరుగుపరచే, ఇన్ఫ్లమేషన్ తగ్గించే, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే ఈ నూనెలను వంటల్లో చేర్చడం వల్ల మీరు ఆరోగ్యంగా బరువు తగ్గవచ్చు.




# మన మెదడు చురుకుగా పనిచేయాలంటే..

మన మెదడు చక్కగా పనిచేయాలంటే కొన్ని ముఖ్యమైన రోజువారీ అలవాట్లను పాటించడం చాలా అవసరం. ముఖ్యంగా జ్ఞాపకశక్తి బలపడాలంటే శరీరానికి విశ్రాంతి, సరైన ఆహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతత కీలకమవుతాయి. ఒక మంచి విషయం మనం మర్చిపోతే.. నిద్ర సరిగ్గా లేకపోవడం ఒక కారణం కావచ్చు. మన మెదడు రాత్రి నిద్రలో విశ్రాంతి తీసుకునే సమయంలోనే మనం రోజంతా అనుభవించిన విషయాలను జ్ఞాపకాలుగా భద్రపరుస్తుంది. 7 నుంచి 8 గంటల నాణ్యమైన నిద్ర జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో చాలా ముఖ్యమైనది. ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ బి, విటమిన్ ఇ లాంటి పోషకాలు మెదడుకు ఆహారంగా పనిచేస్తాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా కొవ్వు చేపలు (సాల్మన్, మాకెరల్), బ్లూబెర్రీస్, బాదం, వాల్నట్స్ వంటి గింజలు, తృణధాన్యాలు మెదడుకు పోషణనిస్తాయి. ప్రతి రోజు కనీసం



30 నిమిషాలు వేగంగా నడక లేదా హృదయ స్పందనను పెంచే వ్యాయామం చేయడం వల్ల మెదడుకు రక్తప్రవాహం

మెరుగవుతుంది. ఇది ఏకాగ్రతను పెంచడంతో పాటు మానసిక స్పష్టతను కూడా అందిస్తుంది. దాంతో పనులపై మన దృష్టి మరింత కేంద్రీకరించబడుతుంది. మనస్సులో ఒత్తిడి ఎక్కువగా ఉండటం వల్ల జ్ఞాపకాలు గుర్తుంచుకునే సామర్థ్యం తగ్గిపోతుంది. ఆ కారణంగా సంగీతం వినడం, ప్రకృతిలో కొంత సమయం గడపడం లేదా హాబీలను పెంచుకోవడం వంటి పనులు మన మెదడుకు శాంతినిస్తాయి. ఈ అలవాట్లు మన మానసిక ఉల్లాసాన్ని కాపాడతాయి. దీర్ఘ శ్వాస, ధ్యానం, ప్రాణాయామం వంటి మైండ్‌ఫుల్‌నెస్ పద్ధతులు మనస్సుపై ఒత్తిడిని తగ్గించడంతోపాటు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఇవి ఏకాగ్రతను పెంచే శక్తివంతమైన సాధనాలు. ఇతరులతో కలిసి ఉండటం, మాట్లాడటం, ఆలోచనలు పంచుకోవడం వంటివి మెదడుకు మంచి వ్యాయామం లాంటివే. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలివిడిగా ఉండటం, చురుకైన సంభాషణల్లో పాల్గొనడం ద్వారా ఆలోచనా సామర్థ్యం పెరుగుతుంది. ఇది జ్ఞాపకశక్తి తగ్గడాన్ని దూరం చేస్తుంది. జ్ఞాపకశక్తి బలంగా ఉండాలంటే రోజూ పాటించగలిగే చిన్న అలవాట్లే సరిపోతాయి. నిద్ర, ఆహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతత.. ఇవన్నీ కలిసినప్పుడు మన మెదడు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా చురుకుగా కూడా ఉంటుంది.




## బ్యాంకు లాకర్లకు

# ఎంత చార్జీ కట్టాలో తెలుసా



మనం ఎంత ఖర్చు పెట్టి ఇల్లు కట్టుకున్నా సరే, కొన్ని వస్తువులను బ్యాంకు లాకర్లలో ఉంచడానికి ఇష్టప డతాం. ముఖ్యంగా బంగారు ఆభరణాలు, విలువైన పత్రాలు, పిల్లల వీలు నామాలు తదితర వాటిని బ్యాంకు లాకర్లలో దాచుకుంటాం. అవి ఇంటిలో ఉంటే దొంగలు పడి దోచుకుంటారనే భయం ఉంటుంది. దీంతో బ్యాంకు లాకర్లు సురక్షితమైన ప్రదేశం అని చెప్పవచ్చు. లాకర్లను వివిధ బ్యాంకులు అద్దెకు ఇస్తాయి. వీటిలో మనం విలువైన వస్తువులు దాచుకోవచ్చు. వీటి తాళాలను బ్యాంకు, మనమే తీయగలం. మన దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల బ్యాంకుల్లోనూ లాకర్ల సదుపాయం ఉంది. లాకర్ పరిమాణంతో పాటు బ్యాంకు ఉన్నప్రదేశం బట్టి వాటి అద్దె ఆధారపడి ఉంటుంది. గ్రామం, నగరం, మెట్రో సిటీ తదితర వాటి ఆధారంగా చార్జీలు వసూలు చేస్తారు. పట్టణాలతో పోల్చితే గ్రామీణ బ్యాంకు శాఖల్లో తక్కువ అద్దె ఉంటుంది. లాకర్లపై వివిధ బ్యాంకులు వసూలు చేస్తున్న వార్షిక అద్దె వివరాలు ఇలా ఉన్నాయి. వీటికి జీఎస్ టీ అదనంగా చెల్లించాలి.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)**
ఎస్బీఐలో చిన్న లాకర్ కు అర్బన్ ఏరియాలో రూ.1500, గ్రామీణ ప్రాంతంలో రూ.వెయ్యి, మీడియం లాకర్ కు అర్బన్ ఏరియాలో రూ.3 వేలు, గ్రామీణ ప్రాంతంలో రూ.2 వేలు, పెద్ద లాకర్ కు అర్బన్ లో రూ.6 వేలు, గ్రామాల్లో రూ.5 వేలు, అతి పెద్ద లాకర్ కు అర్బన్ లో రూ.9 వేలు, గ్రామాల్లో రూ. 7 వేలు చెల్లించాలి.

**హెచ్ డీఎఫ్ సీ బ్యాంకు**
హెచ్ డీఎఫ్ సీ బ్యాంకులో ఆరు రకాల సైజుల్లో లాకర్లు అందుబాటులో ఉన్నాయి. అతి చిన్న లాకర్ కు రూ.1100 (అర్బన్), రూ.550 (గ్రామం), చిన్న లాకర్ కు రూ.1650 (అర్బన్), రూ.850 (గ్రామం), మీడియం లాకర్ కు రూ.3 వేలు (అర్బన్), రూ.1250 (గ్రామం), ఎక్స్ ట్రా మీడియం లాకర్ కు రూ.3300 (అర్బన్), రూ.1500 (గ్రామం), పెద్ద లాకర్ కు రూ.7 వేలు (అర్బన్), రూ.3300 (గ్రామం), అతి పెద్ద లాకర్ కు రూ.15 వేలు (అర్బన్), రూ.9 వేలు(గ్రామం) చొప్పున చార్జీలు వసూలు చేస్తారు.

**ఐసీఐసీఐ బ్యాంకు**
నాలుగు రకాల సైజుల్లో ఈ బ్యాంకు లాకర్లు అందుబాటులో ఉన్నాయి. అర్బన్, గ్రామాల వారీగా వాటి చార్జీలు వసూలు చేస్తారు. చిన్నలాకర్ కు రూ.3 వేలు, రూ.1200, మీడియం లాకర్ కు రూ.6 వేలు, రూ.2500, పెద్ద లాకర్ కు రూ.పదివేలు, రూ.4 వేలు, అతిపెద్ద లాకర్ కు రూ.16 వేలు, రూ.10 వేలు చొప్పున ఏడాదికి వసూలు చేస్తారు.

**యాక్సిస్ బ్యాంకు**
యాక్సిస్ బ్యాంకులో చిన్న లాకర్ రూ.3105, రూ.1500, మీడియం లాకర్ రూ.6900, రూ.2200, పెద్ద లాకర్ రూ.11,800, రూ.5 వేలు, అతి పెద్ద లాకర్ రూ.14,256, రూ.10 వేల అద్దె ఉంటుంది.

**పంజాబ్ నేషనల్ బ్యాంకు**
పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్ బీ)లో చిన్న లాకర్ కు రూ.1250 (సెమీ, అర్బన్), రూ.2 వేలు (అర్బన్, మెట్రో), మీడియం లాకర్లకు రూ.2500, రూ.3500, పెద్ద లాకర్ కు రూ.3 వేలు, రూ.5500, చాలా పెద్ద లాకర్ కు రూ.6 వేలు, రూ.8 వేలు, అతి పెద్ద లాకర్ కు రూ. పదివేలు చొప్పులు చార్జీలు వసూలు చేస్తారు.

# అసలు బాండ్ అంటే ఏంటి?..

## ఇందులో పెట్టుబడి పెడితే లాభమా.. నష్టమా?

బాండ్ అనేది ఒక రకమైన రుణ సాధనం. దీనిని ప్రధానంగా ప్రభుత్వాలు కార్పొరేషన్లు డబ్బును అప్పుగా తీసుకోవడానికి జారీ చేస్తాయి. దీనిని భవిష్యత్తులో పూర్తిగా తిరిగి చెల్లిస్తారు జారీ చేసే సంస్థ ప్రతి సంవత్సరం దీనిపై వడ్డీని (కూపన్ రేటు) చెల్లిస్తుంది. కంపెనీ దృక్కోణం నుండి, బాండ్ ఈల్డ్ వారి అప్పు తీసుకునే ఖర్చును సూచిస్తుంది. ఒక పెట్టుబడిదారుని దృక్కోణం నుండి, బాండ్ ఈల్డ్ సంభావ్య రాబడిని జారీ చేసే సంస్థకు సంబంధించిన నష్టాలను సూచిస్తుంది.

**బాండ్ ఈల్డ్ ఎలా పనిచేస్తుంది?**
బాండ్ ఈల్డ్ అనేది బాండ్ యొక్క ప్రస్తుత మార్కెట్ ధర, దాని కూపన్ దాని మెచ్యూరిటీ వ్యవధిపై ఆధారపడి ఉంటుంది.

**ప్రస్తుత ఈల్డ్:** ఇది బాండ్ ప్రస్తుత మార్కెట్ విలువతో విభజించబడిన వార్షిక వడ్డీ చెల్లింపును నిర్ణయించడం ద్వారా లభిస్తుంది. ఇది బాండ్ ప్రస్తుత విలువ ఆధారంగా మీరు పొందే ఆదాయం రేటును అంచనా వేస్తుంది.

**మెచ్యూరిటీపై ఈల్డ్:**
ఇది మరింత సమగ్రమైన కొలత. ఇది బాండ్ ద్వారా చెల్లించిన వడ్డీ ఏదైనా మూలధన లాభం లేదా నష్టాలను పరిగణనలోకి తీసుకుని, పెట్టుబడిదారుడు ఆశించదగిన మొత్తం రాబడిని నిర్ణయిస్తుంది. వడ్డీ రేట్లు పెరుగుతున్నప్పుడు, మీరు అధిక ఈల్డ్‌తో కొత్త బాండ్‌లను కొనుగోలు చేయవచ్చు. కాలక్రమేణా, వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నప్పుడు పోర్ట్‌ఫోలియో ఎక్కువ ఆదాయాన్ని ఆర్జిస్తుంది.

**బాండ్‌లను ఎవరు, ఎందుకు జారీ చేస్తారు?**
బాండ్‌లను ప్రధానంగా ప్రభుత్వాలు కార్పొరేషన్లు నిధులు సేకరించడానికి జారీ చేస్తాయి. సేకరించిన మొత్తాన్ని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు, వీటిలో ఆస్తులు పరికరాలు కొనుగోలు చేయడం, కొత్త ప్రాజెక్టులు ప్రారంభించడం, పరిశోధన అభివృద్ధి మొదలైనవి ఉన్నాయి. బాండ్ జారీ చేసేవారు సాధారణంగా నిబంధనలు, వడ్డీ చెల్లింపులు బాండ్ అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిన సమయాన్ని నిర్దేశిస్తారు. భారతదేశంలో, ప్రభుత్వం కార్పొరేషన్లు రెండూ బాండ్‌లను జారీ చేస్తాయి. ప్రభుత్వ




బాండ్‌లు అధిక సురక్షితమైన ఈల్డ్‌ను కలిగి ఉంటాయి, అయితే కార్పొరేట్ బాండ్‌లు అదనపు నష్టంతో పాటు అధిక ఈల్డ్‌ను కలిగి ఉంటాయి.

**బాండ్ల ప్రయోజనాలు:**
ఇవి క్రమం తప్పకుండా వడ్డీ చెల్లింపులను అందిస్తాయి.
ప్రభుత్వ బాండ్‌లు ముఖ్యంగా సురక్షితమైనవిగా పరిగణించబడతాయి.
ఇవి మీ పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో వైవిధ్యాన్ని తీసుకొస్తాయి.

**బాండ్ల నష్టాలు:**
వడ్డీ రేట్ల పెరుగుదల బాండ్ల ధరలను తగ్గించవచ్చు.
ద్రవ్యోల్బణం పెరిగితే బాండ్ల నుండి వచ్చే నిజమైన రాబడి తగ్గుతుంది.
కంపెనీ లేదా ప్రభుత్వం డిఫాల్ట్ కావచ్చు (అయితే ప్రభుత్వ బాండ్‌లలో ఈ ప్రమాదం తక్కువ).
షేర్ మార్కెట్‌పై బాండ్‌ల ప్రభావం
బాండ్ ఈల్డ్ షేర్ మార్కెట్ మధ్య బలమైన సంబంధం ఉంది.

**వడ్డీ రేట్ల సున్నితత్వం:**
భారతదేశంలో, ఆర్‌బిఐ వడ్డీ రేట్లను పెంచినప్పుడు, తర్వాత జారీ చేయబడిన బాండ్‌లపై ఈల్డ్ పెరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల ప్రస్తుత తక్కువ ఈల్డ్ ఉన్న బాండ్‌లు తక్కువ ఆకర్షణీయంగా మారతాయి, వాటి ధరలు పడిపోతాయి.

**అధిక బాండ్ ఈల్డ్ ప్రభావం:**
బాండ్ ఈల్డ్ ఎక్కువగా ఉన్నప్పుడు, ముఖ్యంగా స్థిరమైన రాబడిని కోరుకునే పెట్టుబడిదారులకు బాండ్‌లు ఈక్విటీల కంటే మరింత ఆకర్షణీయంగా మారతాయి. దీనివల్ల కొంత డబ్బు ఈక్విటీల నుండి బాండ్‌లలోకి మారవచ్చు, స్టాక్ డిమాండ్ ధరలు తగ్గవచ్చు.

**రుణాల ఖర్చు:**
అధిక బాండ్ ఈల్డ్ కంపెనీలకు రుణాలు తీసుకునే ఖర్చు పెరిగే అవకాశం ఉందని కూడా సూచిస్తుం, ఇది వారి లాభదాయకతను ప్రభావితం చేస్తుంది స్టాక్ ధరలు పడిపోవచ్చు.

**పెట్టుబడిదారుల సెంటిమెంట్:**
బాండ్‌లపై ఈల్డ్ కూడా పెట్టుబడిదారుల సెంటిమెంట్‌కు ఒక సూచిక. పెరుగుతున్న ఈల్డ్ సాధారణంగా పెట్టుబడిదారులు తమ ఆర్థిక వ్యవస్థలో ఎక్కువ ద్రవ్యోల్బణం లేదా మరింత అనిశ్చితిని ఆశిస్తున్నారని అర్థం, దీనివల్ల వారు సురక్షితంగా భావించే బాండ్‌ల వైపు మారవచ్చు.

**భారతదేశంలో బాండ్‌లలో ఎలా పెట్టుబడి పెట్టాలి?**
భారతదేశంలో బాండ్‌లలో పెట్టుబడి పెట్టడానికి, మీకు డీమ్యాట్ ఖాతా బ్రోకరేజ్ సంస్థతో ట్రేడింగ్ ఖాతా అవసరం. ఈ ఖాతాలు ఉన్న తర్వాత, మీరు మీ ఇష్టానుసారం బాండ్‌లను కొనుగోలు చేయవచ్చు విక్రయించవచ్చు. స్టాక్‌ల వలె కాకుండా, బాండ్‌లను సాధారణంగా ఎక్స్ఛేంజ్‌లో బహిరంగంగా వర్తకం చేయరుబీ వాటిని బ్రోకర్ ద్వారా కొనుగోలు చేయాలి.

# అర్జెంటుగా పర్సనల్ లోన్ కావాలా..

## మీ నెల జీతం ఎంతుండాలి?



పర్సనల్ లోన్ పొందడానికి అవసరమైన కనీస జీతం బ్యాంకు నుండి బ్యాంకుకు మారుతుంది. చాలా బ్యాంకులు నెలకు రూ. 25,000 నుండి రూ. 30,000 జీతం ఉన్నవారికి రుణాలు అందిస్తాయి. అయితే, మీ జీతం నెలకు రూ. 10,000 కంటే తక్కువగా ఉన్నప్పటికీ కూడా కొన్ని ఆర్థిక సంస్థలు లేదా బ్యాంకులు రుణాలు అందించే అవకాశం ఉంది. మీ నెలవారీ జీతం ఎంత ఎక్కువగా ఉంటే, మీకు రుణం లభించే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయి. తక్కువ జీతాలు ఉన్న వ్యక్తులు సాధారణంగా తక్కువ మొత్తంలో వ్యక్తిగత రుణాలు తీసుకోవచ్చు. బ్యాంకులు జీతాలను తమ ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి ఒక భద్రతా వలయంగా పరిగణిస్తాయి.

**లోన్ ఇవ్వడానికి బ్యాంకుల పరిశీలనలు**
బ్యాంకులు వ్యక్తిగత రుణం ఇచ్చేటప్పుడు వడ్డీ రేటును నిర్ణయించేటప్పుడు దరఖాస్తుదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తాయి. వీటిలో వయస్సు, ఆదాయం, క్రెడిట్ స్కోరు ఉద్యోగ ప్రొఫైల్ వంటి అంశాలు ఉంటాయి. స్థిరమైన ఆదాయం ఉన్న జీతం పొందే ఉద్యోగులకు బ్యాంకులు నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలు మొదటి ప్రాధాన్యతను ఇస్తాయి, ఎందుకంటే వారికి ఆదాయ భద్రత ఉంటుంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగంలో, బహుళజాతి సంస్థలు లేదా ఇతర అగ్రశ్రేణి సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు వ్యక్తిగత రుణాలు పొందడం సాధారణంగా సులభం.

**వ్యక్తిగత రుణానికి అర్హత ప్రమాణాలు**
పర్సనల్ లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి కొన్ని అర్హత ప్రమాణాలు ఉన్నాయి. అవి: మీరు కనీసం 21 సంవత్సరాలు నిండి ఉండాలి. రుణం తిరిగి చెల్లించే వ్యవధి ముగిసే సమయానికి మీ వయస్సు కనీసం 58-60 సంవత్సరాల లోపు ఉండాలి. మీ క్రెడిట్ స్కోరు 700 పైన ఉండాలి. మీరు జీతం పొందే లేదా స్వయం ఉపాధి పొందే వ్యక్తి అయి ఉండాలి మరియు కొంత పని అనుభవం కలిగి ఉండాలి. మీరు తప్పనిసరిగా భారతీయ పౌరుడై ఉండాలి. ఈ ప్రమాణాలు రుణం తీసుకున్న వ్యక్తి రుణాన్ని తిరిగి చెల్లించే ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉన్నారని నిర్ధారిస్తాయి. ఈ అర్హతలను నెరవేర్చిన దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో తక్షణ రుణాన్ని సులభంగా పొందవచ్చు.

# ఇది సామాన్యుల పెన్షన్ పథకం.. ప్రతి నెలా రూ.5 వేలు మీవే..!

వీధి వ్యాపారులు, భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలు, వ్యవసాయ కార్మికులు, బీడీ కార్మికులు, నేత కార్మికులు, మత్స్యకారులు, రిక్షా తొక్కేవారు..వీరందరూ అసంఘటిత రంగ కార్మికుల కిందకు వస్తారు. వీరందరికి అటల్ పెన్షన్ యోజన పథకం వర్తిస్తుంది. దీనిలో చేరిన వారు చెల్లించే చందా, వారి వయసు ఆధారంగా నెలకు రూ.వెయ్యి నుంచి రూ.ఐదు వేల వరకూ పింఛన్ పొందవచ్చు. వయసు పెరిగిన తర్వాత శాశ్వత ఆదాయం లేనివారి కోసం ప్రత్యేకంగా దీన్ని రూపొందించారు. అయితే ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్), ఈఎస్ఐసీ, జాతీయ పెన్షన్ పథకం (ఎన్ పీఎస్) పరిధిలో ఉన్నవారు అర్హులు కాదు. ఆదాయపు పన్ను చెల్లించే వారికి సైతం అవకాశం లేదు . ఇతర ప్రభుత్వ పింఛన్ పథకాల నుంచి ప్రయోజనాలు పొందకూడదు. ఈ పథకంలో చేరిన వారికి 60 ఏళ్లు పూర్తయిన తర్వాత ప్రతి నెలా పింఛన్ వస్తుంది. ఆ మొత్తం మీ వయసు, మీరు కట్టే చందా బట్టి లెక్కిస్తారు. అయితే నెలకు రూ.2 వేలు పింఛన్ పొందే కేటగిరిలో ఉన్నవారు దాన్ని రూ.ఐదు వేలు పెంచుకునేందుకు అవకాశం ఉంది. దాని కోసం ఏపీవై ఖాతాను తెరిచిన బ్యాంకు శాఖ, ఆర్థిక సంస్థను సంప్రదించాలి. పింఛన్ పెంపునకు దరఖాస్తు పూర్తి చేయాలి. మీ వయసు, మీరు ఎంచుకున్న పింఛన్ ప్రకారం ప్రతినెలా ఎంత చందా కట్టాలో చెబుతారు. ఆ మొత్తం ప్రతి నెలా ఆటోమేటిక్ గా మీ బ్యాంకు ఖాతా నుంచి చెల్లించే ఎంపిక కూడా ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకూ 7.65 కోట్ల మందికి పైగా ప్రజలు అటర్ పెన్షన్ యోజన లో చేరారు. వీరి ద్వారా మొత్తం డిపాజిట్లు రూ.45,974.67 కోట్లకు పెరిగాయి. వీటిలో మహిళల భాగస్వామ్యం సుమారు 48 శాతం ఉండడం అభినందనీయం. దీని ద్వారా వారందరికీ ముసలితనంలో ఆర్థిక భరోసా లభిస్తుంది.

## కరెంటు షాక్‌తో గేదె మృతి



**సుల్తానాబాద్, జూన్ 01(నినాదం న్యూస్):** కరెంటు షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాల గ్రామశివారు అభయాంజనేయ ఇండస్ట్రీస్ ముం దు జరిగింది. ఆదివారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన పొన్నాల కొండయ్య రైతు తన గేదెనురోజువారీ మాదిరి గా నే మేపేందుకు డి86 కెనాల్ మార్గంలోతోలుకు పో గా రైస్ మిల్లు వద్దమేస్తుండగా ప్రమాదవశాత్తు క రెంటుతీగతగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందిం ది. గేదే విలువ సుమారు లక్ష పైగా ఉంటుందని బోరునా ఏడ్చుకుంటూ తెలిపాడు.గత సంవత్స రం రెండు ఆవులు కూడా కరెంట్ షాక్ తో మర ణించాయని కొండయ్య అన్నారు. ఆర్థికంగా నష్టపో యిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### -తిప్పారపు దయాకర్



**సుల్తానాబాద్, జూన్ 01(నినాదం న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్క రు కొనసాగించాలి అని మాజీ ఏఎంసి చైర్మన్, గౌ రవ అధ్యక్షుడు తిప్పారపు దయాకర్ పిలుపుని చ్చారు. ఆదివారం సుల్తానాబాద్ మున్సిపల్ కేం ద్రంలోని అంబేద్కర్నగర్ లోఅంబేద్కర్ సేవ యువ జన సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీనిఎన్ను కున్నారు.గౌరవ అధ్యక్షులుగా తిప్పారపు దయా కర్, అధ్యక్షులు ఆసంపల్లి కనకయ్య ఉపాధ్యక్షు లు క్యాదాసి శంకరయ్య, కలువల లక్ష్మణ్ న్యాతరి రాజేందర్, రుద్రారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి గా భుష్పాక సుమన్, కార్యవర్గ సభ్యులు కలవల నరసయ్య బట్టు సాయి రుద్రారపు హరీష్ కళ్ళప ల్లి ఆకాష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భం గా గౌరవ అధ్యక్షులు తిప్పారపు దయాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయా లను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని. అం బేద్కర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు అలాగే కమిటీకి నియమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో పల్లె శ్రీనివాస్ న్యాతరీ మహేందర్, చిలు క రాజేశం, క్యాదశి పోచయ్య తో పాటు అంబేద్క ర్ నగర్యువకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నా రు.

## గుంజపడుగులో ఉచిత వైద్య శిబిరనికి విశేష స్పందన



**మంథని జూన్ 1 (నినాదం న్యూస్):** మంథని మండలం గుంజపడుగు గ్రామం లో చంద్రుపట్ల అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో , రేనే హాస్పిటల్ మంథని వారి సహకారం తో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ శిబిరం లో బీపీ, షుగర్, ఈ సి జి వంటి పరీక్ష లు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. గ్రామ ప్రజలకి ఈ సౌకర్యం కలిపించినందుకు పలువురు హాస్పిటల్ యాజమాన్యంకు,ట్రస్ట్ చైర్మన్ లకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ వీరబోయిన రాజేందర్యా,డిద రాజు,రేపక శంకర్,రెనీ హాస్పిటల్ డాక్టర్ వి లక్ష్మీనారాయణ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మేనమామలా పెండ్లి చేసిండ్లు మేం చల్లగా ఉన్నం



**మంథని జూన్ 1( నినాదం న్యూస్):** తల్లిదండ్రులు లేకపోయినా మేనమామలా ముందుండి పెండ్లి చేసి మేము పిల్లా పాపలతో చల్లగా ఉన్నామంటూ ముత్తారం మండలం మైదబండ గ్రామానికి చెందిన పందుల కోమలత దేవేందర్ అన్నారు. ముత్తారం మండలం మైదబండ గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను కోమలత దంపతులు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మంథని ఎమ్మెల్యేగా 2018లో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా మంథనిలో పేదింటి ఆడబిడ్డలకు సంప్రదాయ పద్దతిలో జరిపించిన సామూహిక వివాహాల్లో కోమలత దేవేందర్‌తో వివాహం జరిగింది. అయితే ముత్తారం మండలం మైదబండ గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను కలిసిన ఆమె ఆనాడు తన మేనమామ స్థానంలో నిలిచి పెండ్లి జరిపించాడని, తన కుటుంబం ఈనాడు ఎంతో సంతోషంగా ఉందని, పుట్ట మధూకర్ చల్లని దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని ఆమెఈ సందర్బంగా కోరుకున్నారు.

## సొంతింటి కల సాకారం

### -ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 1(నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. ఆదివారం దండేపల్లి మండలం 588, లక్షెట్టీపేట్ మండలం 477, లక్షెట్టీపేట్ మున్సిపాలిటీకి చెందిన 237, హాజీపూర్ మండలం 281 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లును ఇస్తామని పేర్కొన్నారు.పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపికైన ధర్మారావుపేట్ , ర్యాలీ, కొత్తూరు గ్రామాల ఇందిరమ్మ ఇళ్ల లాబ్దిదారులు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారిని శాలువాతో సన్మానించారు..ఈ కార్యక్రమంలో సంబంధింత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేడు ప్రజావాణి రద్దు

**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 1 (నినాదం న్యూస్ ):** నస్పూర్ లోని జిల్లా సమీకృత కార్యాలయ భవన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రద్దు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు, అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# టీబీజేపీ నూతన అధ్యక్షుడు ఎవరు?

### -ఇవాళ కీలక వర్క్‌షాప్.. బండి సంజయ్ ఏమన్నారంటే..



హైదరాబాద్ : తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడి నియామకం కమలం పార్టీ చాలెంజ్‌గా మారింది. సరిగ్గా ఇలాంటి సమయంలోనే ఇవాళ హైదరాబాద్ వేదికగా జరగబోతోన్న తెలంగాణ బీజేపీ వర్క్‌షాప్ ఆసక్తి రేపుతోంది.కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన నాంపల్లిలోని బీజేపీ ఆఫీస్‌లో కీలక వర్క్‌షాప్ నిర్వహించబోతోంది. ఈ సమావేశానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌లు అభయ్‌పాటిల్, చంద్రశేఖర్ తివారీ హాజరుకానున్నారు. కేంద్రమంత్రులు, తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు.. రాష్ట్ర పార్టీ నేతలు, జిల్లా అధ్యక్షులు పాల్గొంటారు. ఈ సందర్భంగా.. తెలంగాణలోని తాజా రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. మోదీ 3.0 ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను జనంలో తీసుకువెళ్లడం, అంతర్జాతీయ యోగా డే, ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వాహణపై ఫోకస్ చేస్తారు. పార్టీ భవిష్యత్ కార్యచరణ ప్రణాళికపై దృష్టి సారించనున్నారు. ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి దిశానిర్దేశం చేస్తారు. పార్టీ వేదికల్లో నేతలు మాట్లాడాల్సిన తీరుపై నేషనల్ లీడర్స్ సూచనలు చేసే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంపైనా రూట్ మ్యాప్ ప్రకటించనున్నట్లు బీజేపీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఈ సమావేశానికి నేతలంతా ఖచ్చితం గా హాజరు కావాలని బీజేపీ తెలంగాణ నాయకత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంటోంది.మరోవైపు.. హైదరాబాద్ ఆఫీసులో కీలక సమావేశం వేళ.. బీజేపీ తెలంగాణ నూతన అధ్యక్షుడి ఎంపిక వ్యవహారం మరోసారి తెరపైకి వస్తోంది. తెలంగాణ బీజేపీ న్యూ చీఫ్ ఎవరనే అంశం ఆసక్తిగా మారుతోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవిపై కన్నేసిన నేతలు.. అధిష్టానం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఇవాళ జరిగే కమలం పార్టీ వర్క్‌షాప్‌లో చర్చల తర్వాత టీ.బీజేపీ చీఫ్ ఎవరనేదానిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని కొందరు నేతలు చెప్తున్నారు. అతి త్వరలోనే టీ.బీజేపీ నూతన అధ్యక్షుడ్ని ప్రకటించే చాన్స్ ఉందంటుందంటున్నారు.ఈ అంశంపై కేంద్రమంత్రి బండి సంజయ్ రియాక్ట్ అయ్యారు. బీజేపీ తెలంగాణ నూతన అధ్యక్షుడి నియామకంపై అధినాయకత్వం నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. అయితే.. ఎవరో చెబితే హైకమాండ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులను నియమించదని గుర్తు చేశారు. దీనికి సంబంధించి బీజేపీకి స్పష్టమైన విధానం ఉందని బండి సంజయ్ చెప్పారు. మొత్తంగా.. తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు ఎంపిక వ్యవహారం చాలెంజ్‌గా మారింది. అధిష్టానం వైపు పలువురు కీలక నేతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో.. ఇవాళ జరిగే టీ.బీజేపీ కీలక వర్క్‌షాప్‌లో క్లారిటీ వస్తుందా?.. లేదా?.. అన్నది చూడాలి..

## అనురాగాలు ఆప్యాయతకు ప్రతిరూపమే పాఠశాల స్నేహ బంధం



**సుల్తానాబాద్, జూన్ 01(నినాదం న్యూస్):** అనురాగాలు ఆప్యాయతకు ప్రతిరూపమే పాఠ శాల స్నేహ బంధమనిపెగడపల్లి జిల్లా పరిషత్ పా ఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం పె ద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడప ల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో 2009-10 విద్యా సంవత్సరం విద్యను అభ్యసించిన పూర్వపు వి ద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వ హించారు. ఆలనాటి స్నేహ స్మృతులను స్మరించు కుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. విద్యార్థుల తో సైతం ఉపాధ్యాయులు వారి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. రక్త సంబంధాల కంటే చిన్న నాడు విద్యను అభ్యసించిన పాఠశాల స్నేహబం ధం ఎంతో ఆప్యాయత అనురాగాలతో కూడి ఉం టుందని విద్యార్థులు పేర్కొన్నారు. పలు సాంస్కృ తిక కార్యక్రమాలు, చిన్ననాడు తోటి స్నేహితులతో గడిపిన మధురానుభూతులను మళ్లీ తిరిగి గుర్తు చేసుకున్నారు.పూర్వ విద్యార్థులుతమ ఉపాధ్యా యులు సరైన బోధన చేసి వారి జీవితానికి ఉన్న త బాటలను నిర్మించాలని ఉపాధ్యాయులను శాలువులతో ఘనంగా సన్మానించి పాదాభివం దనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు దర్శనాల రామచందర్, ఏసుదాస్, స మ్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కృష్ణ, షర్మిల, భారతి, పద్మ, మంజుల తో పాటు పూర్వ వి ద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసమే కమ్యూనిస్టు ఉద్యమాలు



మంచిర్యాల ప్రతినిధి, జూన్ 1(నినాదం న్యూస్): పేదల కోసమే కమ్యూనిస్టులు పోరాటాలు చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ పేర్కొన్నారు. ఆదివారం కృష్ణా కాలనీ యూనియన్ ఆఫీస్ లో జిల్లా కార్యవర్గ సభ్యులు నగేశ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. జూన్ 8న సీసీసీలో సిపిఐ మండల మహాసభ, జూన్ 21, 22వ తేదీలలో మంచిర్యాలలో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ తప్ప మరెవరు న్యాయం చేయలేదని కమ్యూనిస్టు పార్టీ పుట్టి 100 సంవత్సరాల చరిత్రలో పేద ప్రజలకు అండగా నిలబడి కార్మిక వర్గానికి అండగా నిలబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేకల దాసు, నాయకులు లింగం రవి తదితరులు పాల్గొన్నారు...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్, జూన్ 1(నినాదం న్యూస్):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ ప్రభాకర్ రావు స్వదేశానికి తిరిగి వస్తున్నారు.జూన్ 5వ తేదీన ఈ కేసు వ్యవహారంలో విచారణకు హాజరవుతానని దర్యాప్తు బృందానికి ప్రభాకర్ రావు సమాచారం ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తిగా సహకరిస్తానంటూ ఇప్పటికే సుప్రీంకోర్టుకు ప్రభాకర్ రావు అండర్ టేకింగ్ లెటర్ రాసిచ్చినట్లు సమాచారం. సుప్రీంకోర్టు ఆదేశాలతో14 నెలల పాటు అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావు భారత్‌కు తిరిగి రాబోతున్నారు.ల్లసంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు కీలక నిందితుడుగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే అతడిని విచారిస్తే ఈ కేసు ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని దర్యాప్తు బృందం భావిస్తుంది. ఆ క్రమంలో ప్రభాకర్ రావును విచారించేందుకు దర్యాప్తు బృందం సిద్ధమవుతోంది. చివరికి సుప్రీంకోర్టు ఆదేశాలతో స్వదేశానికి తిరిగి వస్తున్నారు ప్రభాకర్ రావు.ప్రభాకర్ రావు గతంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌విధులు నిర్వహించారు. ప్రభాకర్ రావుపై లుకౌట్, నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యింది. ఆయన పాస్‌పోర్ట్ రద్దు చేశారు. వీసా గడువు ముగిసింది. వీటన్నింటికి మించి రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యింది. దీంతో భారత్ రావడం తప్పనిసరి అయ్యింది.

## వీరయ్య మృతి బాధాకరం

### -టీడీపీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని



**కోదాడ (అనంతగిరి),జూన్1(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త నల్లాడి వీరయ్య మృతి బాధాకరమని తెలుగుదేశం పార్టీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు అన్నారు. ఆదివారం గ్రామంలో వీరయ్య మృతదేహానికి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలోటిడిపి మండల అధ్యక్షులు చాపల శ్రీనివాసరావు , పార్టీ ఉపాధ్యక్షులు ఏటుకూరి సురేష్ , నెల్లూరు బాబురావు, కిలారి తిరుమలరావు, బండారు నాగేశ్వరరావు, బండారు జగన్ రావు నెల్లూరు విజయ సాయి, నెల్లూరు సతీష్ ఉన్నారు.


## క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుంది



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 1(నినాదం న్యూస్):** క్రీడలతో క్రమశిక్షణ పొందుతుందని బీజేపీ పట్టణ అధ్యక్షులు అమిరిశెట్టి రాజు కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో ఎగ్గిన సాయి మరియు ఈడిదినేని హరీష్ గార్లు నిర్వహిస్తున్నటువంటి ఎన్టీఆర్ నగర్ ప్రీమియర్ లీగ్ ఎన్పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా హాజరై టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద గారి స్ఫూర్తితో యువకులు సన్మార్గంలో నడవాలని నేటి ఆధునిక యుగంలో అనేక మంది యువత మద్యం, గంజాయి మరియు డ్రగ్స్ కు మరియు ఆన్లైన్ బెట్టింగ్లకు బానిసై తమ జీవితాలతో పాటు తమ తల్లిదండ్రులు కన్న కలలను కూడా నాశనం చేస్తున్నారని అలాకాకుండా యువత చెడు వ్యసనాలకు బానిస అవకుండా క్రీడలు మరియు చదువు పట్ల దృష్టి సారించి ఉన్నతమైనటువంటి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించడం జరిగింది.

## 1,500లకు పైగా ఆత్మబలిదానాల పునాదులపై నవ్య తెలంగాణ

### (02 జూన్ "తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం" సందర్భంగా)




దక్షిణం భారతంలో మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దులుగా 1,12,077 చ కి మీ విస్తీర్ణంతో దాదాపు 3.5 కోట్ల జనాభా కలిగిన తెలంగాణ రాష్ట్రం దశ్బాల పోరాట ఫలితంగా 02 జూన్ 2014న నాటి ఆంధ్రప్రదేశ్ విభజన ఫలితంగా ఏర్పడింది. హైదరాబాదు రాజధానిగా పలు 33 జిల్లాలతో 66.54 శాతం అక్షరాస్యతతో తెలంగాణ రాష్ట్రం సాంస్కృతిక వారసత్వం, చేనేత పరిశ్రమ, వ్యావసాయ ఆధారిత ఆర్థిక గమనం, ఆకర్షణీయ చారిత్రక కట్టడాలు, విలక్షణ సాఫ్ట్‌వేర్ కేంద్రంగా హైదరాబాదు నగరంతో విరాజిల్లుతున్నది. అనేక ప్రత్యేకతలతో విలక్షణ రీతిలో అభివృద్ధి పథంలో నడుస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రేస్ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తున్నది.

**29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం:** స్వాతంత్ర్యానికి ముందు నిజామ్ పాలనలో ఉన్న హైదరాబాదు రాష్ట్రం, 1948లో పోలీస్ ఆక్షన్ చొరవతో భారతదేశంలో విలీనం కావడం, 01 నవంబర్ 1956న భాష ప్రాతిపదికన ఆంధ్ర ప్రాంతంతో తెలంగాణను కలపడంతో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ఆంధ్ర ప్రాంత ముఖ్యమంత్రులు/మంత్రులు పెద్దమనుషల ఒప్పందాన్ని గాలికి వదిలేసి, తీవ్ర వివక్ష చూపుతూ తెలంగాణకు నీళ్లు, నిధులు, నియామకాల్లో అన్యాయం జరుగుతున్నదని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు 1969లో తెలంగాణ పరిరక్షణ సమితి పేరుతో చెన్నారెడ్డి, కొండా లక్ష్మన్ బాపూజీ లాంటి మహానుభావుల నేతృత్వంలో ప్రజా ఉద్యానాలు ప్రారంభం అయ్యాయి. 2021లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా 17 మే 2001న కరీంనగర్‌లో సింహగర్జనతో మొదలైన ఉద్యమం ప్రొఫెసర్ కోదండరామ్ నాయకత్వంలో జాయింట్ ఆక్షన్ కమిటీ (జెఏసి), కెసిఆర్ నాయకత్వాన తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్‌ఎస్)లు ఏర్పడడంతో శాంతియుత పోరాటాలు ఊపందుకోవడంతో విభజన వాదన మంటలు ఎగిసి పడ్డాయి. సుదీర్ఘ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాల్లో కెసిఆర్ దీక్ష, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె లాంటి ఉద్యమాలతో తెలంగాణ అట్టుడికి పోయింది. 1969 నుండి 2014 వరకు దశాబ్దాలుగా వివిధ దశల్లో కొనసాగిన తెలంగాణ ఉద్యమం దాదాపు 1500లకు పైగా ప్రాణాలను బలిగొంది. ప్రత్యేక తెలంగాణ కోసం 2010లో శ్రీ కృష్ణ కమిటీ ఏర్పడడం. 30 జూలై 2013న ప్రత్యేక తెలంగాణ కోరకు కాంగ్రేస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేయడం, 03 అక్టోబర్ 2013న కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలుపడం, 18 ఫిబ్రవరి 2014న లోకసభలో బిల్లు ఆమోదం పొందడం, 20 ఫిబ్రవరి 2014లో రాజ్యసభ ఆమోదం పొందడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ విభజన బిల్లు లేదా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014ను 01 మార్చి 2014న రాష్ట్రపతి ఆమోదం లభించడం, 02 జూన్ 2014న 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించడం జరిగిపోయింది. అదే సమయంలో ఆంధ్ర ప్రదేశ్ విభజనకు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రజలు/పాలకులు పోరాటాలు జరగడంతో చివరకు కాంగ్రేస్, భాజపాలు అంగీకరించడంతో 02 జూన్ 2014న భారత దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం అవతరించింది.


**తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతలు:** భారత రాష్ట్రాల్లో 8వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ, తలసరి వార్షిక ఆదాయం 3.08 లక్షలు, 12.8 శాతం సగటు వార్షిక అభివృద్ధి రేటు, ఐటీ పరిశ్రమ ఊపు, పారిశ్రామిక ప్రగతి, వ్యవసాయం/పండ్ల ఉత్పత్తుల్లో ముందంజ, అపారమైన ఖనిజ సంపద, ప్రత్యేక సాంస్కృతిక (పేరిణ, కూచిపూడి, లంబాడీ, గుస్సాడీ నాట్యాలు) వారసత్వం, హస్తకళల కేంద్రం, వైవిధ్యభరిత పండుగలు (బతుకమ్మ, దసరా, సంక్రాంతి, బోనాలు, ఉగాది లాంటివి), పలురకాల రుచికరమైన. ఆహార పదార్థాలు (హైదరాబాదు బిర్యాని, గ్రామీణ వంటలు) లాంటి పలు ప్రత్యేకతలు తెలంగాణ సొంతం. తెలంగాణ రాష్ట్ర జంతువుగా జింక, రాష్ట్ర పక్షిగా పాలపిట్ట, రాష్ట్ర వృక్షంగా జమ్మి చెట్టు, రాష్ట్ర పువ్వుగా తంగేడు పువ్వును నిర్ణయించింది తొలి నూతన ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్ షాహి టోంబ్స్, వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, మక్కా మసీదు, పైఘా టోంబ్స్, చౌమల్లా ప్యాలేస్, పురానా హవేలి, బాసర సరస్వతి దేవాలయం లాంటి ప్రఖ్యాత చారిత్రాత్మక కట్టడాలు లేదా దర్శనీయ స్థలాలు ఉన్నాయి. తెలంగాణలో కన్వా, ఏటూర్నాగారం, పోచారం, ప్రాణహిత, కిన్నెరసాని, శివరాం, మంజీర వన్యప్రాణి అభయారణ్యాలు ఉన్నాయి. కసుగీయ్, మృగవాణి, మహావీర హరిణ వనస్తలి, కాసుబ్రాహ్మానందా రెడ్డి జాతీయ పార్కులకు తెలంగాణ నెలవుగా నిలుస్తున్నది. 02 జూన్ 2025న తెలంగాణ రాష్ట్రం 11వ అవతరణ వేడుకలను భవ్యంగా నిర్వహించుకుంటున్న వేళ రాష్ట్ర రాజధాని నుంచి గ్రామీణ పాఠశాల వరకు అన్ని ప్రదేశాలు/కార్యాలయాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, పౌర సమాజ ఉత్సవాలు, విద్యాలయాల్లో చర్చలు/సదస్సులు, బాణాసంచా వెలుగులు, అమరవీరులకు నివాళులు లాంటి ఉత్సవాలు నిర్వహిస్తారు. 02 జూన్ వేదికగా తెలంగాణ రాష్ట్ర సమగ్ర సుస్థిరాభివృద్ధికి బాటలు వేయడానికి ప్రణాళికలు చేయడం, అమలుకు పూనుకోవడం జరుగుతోంది.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## యువకుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్

కరీంనగర్, జూన్ 1(నినాదం న్యూస్) : గ్రామంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించిన యువకుడికి కౌన్సిలింగ్ నిర్వహించి అతని ప్రాణాలను కానిస్టేబుల్ రక్షించిన సంఘటన ఆదివారం నాడు జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపల్లి మండలం బావుపే టకు చెందిన నేరెళ్ల సన్నీ అలియాస్ దయా సాగర్ కుటుంబ సభ్యులతో గొడవ పడ్డాడు. అనంతరం తన ఉన్మాద చర్యలకు పాల్పడి ఇంట్లోని వస్తువు లను చిల్లర వందర చేయడంతో పాటు కుటుంబ సభ్యులపై దాడికి దిగాడు. అనంతరం తన కుటుంబ సభ్యుల చర్యలను నిరసిస్తూ గ్రామం లోని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుం టానని బెదిరించాడు. కాని స్టేబుల్ విజయరావు డయల్ 100 ద్వారా సమాచారం అందుకుని అక్కడ కు చేరుకున్నా డు. వాటర్ ట్యాంక్ ఎక్కిన సన్నితో మాట్లాడుతూ, కౌన్సిలింగ్ నిర్వహించారు. సన్నీ షరతులకు అనుగుణంగా కుటుంబ సభ్యులను ఒప్పించి వాటర్ ట్యాంక్ దింపి అతని ప్రాణాలను రక్షించడంతోపాటు కుటుంబ సభ్యుల మధ్య ఏర్పడిన గొడవలను సద్దు మణిగించేందుకు వారితో కొన్ని ఒప్పందాలు చేయించి పరిస్థితిని అదుపులోకి తీసుకువ చ్చారు. వాటర్ ట్యాంక్ ఎక్కి బెదిరింపులకు పాల్పడిన యువకుడికి కౌన్సి లింగ్ నిర్వహించి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ విజయ రావు ను కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్, సిఐ ఏ నిరంజన్ రెడ్డి, కొత్తపల్లి ఎస్ఐ ఎస్ సాంబమూర్తిలు అభినందించారు.







## వైభవంగా ప్రారంభమైన శ్రీ మహాశక్తి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

- పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్
- సనాతన ధర్మం ఒక సమగ్రమైన జీవన విధానం శాశ్వతమైన ధర్మం
- హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి



కరీంనగర్, జూన్ 1(నినాదం న్యూస్) : కరీంనగర్ పట్టణంలోని మహిమా న్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా జరిగాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వార్షికోత్సవ వేడుకల్లో, పూజ కార్యక్రమాల్లోపాల్గొన్నారు. శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ భారతి స్వామి ఆధ్వర్యంలోఉదయం 4 .30గంటలకు శ్రీలక్ష్మి గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు పంచామృతాభిషేకం, ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్య హవచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతో భద్ర మండలం, లక్ష్మి గణపతి హెూమము, రుద్ర సహిత చండీ హెూమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలకు హాజరైన సమస్త భక్తులను ఉద్దేశించి జగద్గురువులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి మాట్లాడారు. సనాతన ధర్మం ఒక సమగ్రమైన జీవన విధానమని, దీనిలో సత్యం , ధర్మం , సేవ, త్యాగం, ప్రేమ వంటి సద్గుణాలు ఉన్నాయని, ఈ ధర్మాన్ని ఆచరించడం ద్వారా , మనం మంచి జీవితాన్ని గడపగలుగు తామని, సమాజానికి ఉపయోగపడతామని శ్రీశ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి అన్నారు. సనాతన ధర్మమే శాశ్వతమైన ధర్మమన్నారు. సనాతన ధర్మాన్ని ఆచరించడం అంటే మనం ప్రతిరోజు సద్గుణాలను మన జీవితంలోకి తీసుకు రావడం లాంటిదన్నారు. మనం సత్యం మాట్లాడాలి, ధర్మం పాటించాలి, సమాజానికి సేవ చేయాలి, త్యాగం చేయాలి, ప్రేమతో ఉండాలన్నారు. సనాతన ధర్మం గొప్పతనం ఏమిటంటే అది ఒక శాశ్వతమైన సత్యాన్ని ప్రతిబింబించే ధర్మమన్నారు. సనాతన ధర్మం అన్ని మతాలు, సాంప్రదాయాల కంటే గొప్పదని పేర్కొన్నారు. సనాతన ధర్మం కేవలం నమ్మకం కాదు ఒక జీవన విధానం అని తెలిపారు. నేటితరం తల్లిదండ్రులను గౌరవించాలని, దేవాలయాలను సందర్శించాలని, సన్మార్గంలో నడవాలని, ధర్మాన్ని రక్షించాలన్నారు.




NINADAM CINEMA

# వంద కోట్లు ఇచ్చినా ఆయనతో నటించను



2022లో వచ్చిన 'ది లెజెండ్' మూవీ సక్సెస్ సొంతం చేసుకుంది. అరుల్ శరవణన్ హీరోగా, నిర్మాతగా బాధ్యతలు తీసుకోగా.. ఊర్వశీ రౌతేలా, గీతికా తివారీ హీరోయిన్లుగా నటించారు. అయితే ముందుగా ఈ సినిమాలో నటించాలని మేకర్స్ లేడీ సూపర్ స్టార్ నయనతారను కలిసినట్లు సమాచా రం. కాగా ఎలాంటి డిలే లేకుండా డైరెక్ట్‌గా నో చెప్పేసిందట బ్యూటీ. 'వంద కోట్లు ఇచ్చినా ఆయనతో యాక్ట్ చేయను' అని స్టేట్మెంట్ ఇవ్వడంతో అప్పట్లో వైరల్ అయింది. ఇప్పుడు రెమ్యునరేషన్ విషయంలో హీరోయిన్ దీపికా పదుకొణే, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మధ్య వార్ నడుస్తుండటంతో.. నయన్ స్టేట్మెంట్ తెరమీదకు వచ్చింది. కాగా ఈ విషయంపై స్పందిస్తున్న అభిమానులు.. కానీ నెటిజన్లు మాత్రం ట్రోల్ చేస్తున్నారు. అడల్ట్ సినిమాల్లో నటించిన రోజులు మరిచిపోయి నట్లుందని.. ఒకప్పుడు చిన్న హీరోలా సినిమాల్లోనే చేసిందని, సైడ్ క్యారెక్టర్స్ చేసిన విషయం గుర్తుంచుకో వాలని కామెంట్స్ చేస్తున్నారు. వంద కోట్లు ఇచ్చినా ఆ సినిమాలో యాక్ట్ చేయనని చెప్పింది కానీ అంత పెద్ద మొత్తంలో ఇస్తే కచ్చితంగా నటిం చేదని.. అయినా వంద కోట్లు ఇచ్చాక ఆమె ఎందుకని ప్రశ్నిస్తున్నారు.




## పచ్చని ప్రకృతి నడుమ చిరునవ్వులు చిందిస్తోన్న బ్యూటిఫుల్ నటి..



సీతారామంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ బ్యూటీ.. హాయ్ నాన్న సినిమాతో మరింత క్రేజ్ సొంతం చేసుకుంది. టాలీవుడ్ హీరో నేచురల్ స్టార్ నాని అండ్ మృణాల్ ఠాకూర్ జోడిగా తెరకెక్కిన ఈ బ్లాక్ బస్టర్ చిత్రం ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకుంది. కళ్లలో నీళ్లు తెప్పించిందనడంలో అతిశయోక్తిలేదు. మృణాల్ ఠాకూర్ హైలెట్‌గా నిలిచిన ఈ సినిమా మంచి విజయాన్ని సాధించింది. ఈ సినిమాను నాని అండ్ మృణాల్ ఠాకూర్ ఇద్దరూ కలిసి ప్రమోట్ చేసిన విషయం తెలిసిందే. ఈ మూవీ తండ్రి, కూతురుల మధ్య బంధం.. ప్రేమ గురించి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంతో జనాలకు బాగా నచ్చింది. ఈ సినిమా తర్వాత మృణాల్‌కు టాలీవుడ్‌లో వరుస అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం కూడా పలు సినిమాలతో ఫుల్ బిజీగా గడిపేస్తుంది. ఈ ముద్దుగుమ్మ నటించిన ఏ సినిమా అయిన బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాల్సిందేనని సోషల్ మీడియాలో అభిమానులు తెగ హంగామా చేస్తుంటారు. అలాగే ఈ హీరోయిన్ తరచూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్‌తో టచ్‌లోనే ఉంటుంది. తరచూ ఏదో ఒక పోస్ట్‌తో నెటిజన్లను కవ్విస్తుంటుంది. తాజాగా మృణాల్ నెట్టింట ఓ పోస్ట పెట్టింది. పచ్చని ప్రకృతి నడుమ చిరునవ్వులు చిందిస్తోన్న బ్యూటిఫుల్ పిక్స్ పంచుకుంది. ఈ ఫొటోలు వీక్షించిన ఫ్యాన్స్ అద్భుతమైన కామెంట్లతో ముంచెత్తుతున్నారు. హృదయానికి హత్తుకునే పిక్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి







## పెళ్లి కూతురి గెటప్‌లో శ్రీలీల..



'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన యంగ్ బ్యూటీ శ్రీ లీల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన ఫస్ట్ మూవీతోనే ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది ఈ భామ. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ రౌడీ హీరో విజయ్ దేవరకొండ సరసన శివ కార్తికేయన్ నటిస్తున్న 'పరాశక్తి' మూవీతో పాటు బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ సరసన ఓ హారర్ కామెడీ థ్రిల్లర్ సినిమాలో నటిస్తోంది. అలాగే నిత్యం సోషల్ మీడియా లోనూ నిత్యం యాక్టీవ్‌గా ఉంటూ తన హాట్ హాట్ ఫొటోలతో కుర్రకారుకు హీట్ పుట్టిస్తోంది. అయితే, ఆమె తన ఇన్‌స్టాలో ఓ ఫోటో పెట్టి అభిమానులను అవాక్కయ్యేలా చేసింది. శ్రీ లీలకు ఆమె కుటుంబ సభ్యులు పసుపు, గంధం పెడుతున్న ఫొటోను తన స్టోరీగా పెట్టి.. కమింగ్ సూన్ అంటూ ఆమె క్యాప్షన్ ఇచ్చింది. దీంతో శ్రీ లీల ఏదైనా గుడ్ న్యూస్ చెప్పబోతుందా అని అందరూ అనుకున్నారు. కట్ చేస్తే.. శ్రీలీల ఇంట ఆమె ప్రీ-బర్త్‌డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. తన తల్లి కోరిక మేరకు ఈ ప్రీ-బర్త్ డే వేడుకను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. పెళ్లి కూతుర్ని చేసిన విధంగా శ్రీలీలను కూడా పసుపు స్నానాలతో అలంకరించి, ఆమెను బుట్టలో తీసుకుని వెళ్లారు. దీనికి సంబంధించిన పిక్స్ ఆమె తన ఇన్‌స్టా అకౌంట్‌లో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలు చూసి అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఆమె పెళ్లికి సంబంధించి ఏదైనా వార్త చెబుతుందని అనుకున్నవారికి ఈ బ్యూటీ మామూలు ట్విస్టు ఇవ్వలేదుగా అని అభిమానులు కామెంట్ చేస్తున్నారు.




s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741